Reg. No. M 4479.

విడిపత్రిక 2 అణాలు.

ముఖలావణ్యము పెంపొందించు

కలరుకుంకము

నారీమణులకు కుంకుమ మంగళప్రదమైనది. కళకళలాడు ముఖారవిందమునకు సౌభాగ్యవతులు తప్పక నిత్యము కలరు కుంకమునే వాడవలయును. శ్రేష్ఠమైన గ్యారంటీ సరుకునకు ఈ దిగువ ఎడ్రెసుకు వ్రాయుడు.

ఒ. అరుణాచలం సెట్టి,

2/135, ఆదియప్పనాయకవీధి, మదరాసు.

ఆంధ్రపత్రిక

316147

Founder: K. NAGESWARA ROW. WEEKLY EDITION

37. vol. | Andhra Patrika Madras, Sunday, 29-10-44. తారణ సం॥ కార్తిక శు॥ త్రయో॥ | No. 8

తుమ్మనపల్లి కెమికల్ డైమండ్ వర్క్సు.

వ్యాకరి మడుంరోడు తిరుచినాపల్లి

కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి

ఆంధ్రా క్వాలిటి వజ్రములు

ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి

అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును.

నమ్మకమైన సీల్ లాట్లు

M. శ్రీరాములు సెట్టి M. కృష్ణమూర్తి సెట్టి

ప్రొప్రయిటర్స్

M. ఆదినారాయణ సెట్టి M. రంగరాజులు నాయుడు

'మాస్కో సంభాషణలు చాలా సంతృప్తికరంగా సాగినవి'- చర్చిల్

స్వరాజ్య సాధనకు దౌర్జన్యరహిత మార్గం

నిర్మాణకార్యక్రమం గురించి గాంధిజీ ప్రకటన

కార్మికకర్షకులయెడ కాంగ్రెస్‌వాదుల విద్యుక్తధర్మం

బొంబాయి, అక్టోబరు 27: "నిర్మాణకార్యక్రమ పరమప్రాప్యం సంపూర్ణ స్వాతంత్ర్యమే. కార్మికులతోనూ, కర్షకులతోను కాంగ్రెసువాదులు సన్నిహిత సంబంధం కలిగించుకొని వారికి విద్యుక్తధర్మం నెరవేర్చాలి. భూమి అమరకం కౌలు శాసనాలు పరిశీలించి అపారమైన రైతుఋణభారం తొలగించేందుకు పరిశోధనలు గావించాలి.

సాధారణంగా విద్యార్థులు రాజకీయ గందరగోళానికి దూరంగానే వుండాలి, గాని సమష్టి శాసనోల్లంఘనం సందర్భంలో ఈసూత్రానికి భిన్నంగా వుండవచ్చు. ప్రస్తుతం సమష్టిశాసనోల్లంఘనం ప్రసక్తిరాదు. 12 ఏండ్లు దాటిన ప్రతి బాలునిలోను జాతీయభావం ఉత్పన్నమయ్యేట్లు కాంగ్రెసువాదులు తోడ్పడాలి." అని మహాత్ముడు బొంబాయిలో రేపు నిర్మాణాత్మక కార్యక్రమ అభ్యుదయ మార్గాన్వేషణకై సమావేశమగుచున్న కాంగ్రెసువాదులకు గావించిన ముఖ్యమైన సూచనలు.

సూచనల వివరాలు

మహాత్ముడు గావించిన సూచనల పాఠమిది:—

సంపూర్ణ స్వరాజ్య సాధనకు నిర్మాణ కార్యక్రమం సత్యమైన అహింసాయుత మార్గం. నిర్మాణకార్యక్రమ పరమప్రాప్యం సంపూర్ణ స్వాతంత్ర్యమే. 40 కోట్ల ప్రజాసూడా జాతినిర్మాణానికి క్రిదినం పిపైదా కా నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమై సర్వాత్మనా కృషిచేస్తున్నారనుకోండి. అప్పుడు అది సంపూర్ణ స్వాతంత్ర్య సాధనకు సర్వవిధాలా-విదేశ పరిపాలనకు స్వస్తి చెప్పటంతో సహా-సమ్యమైన ప్రతిపాదనగాదని యెవరైనా అనగలరా? విమర్శకులే మాటకు నవ్వవచ్చు. 40 కోట్ల మందీ యీ కార్యక్రమం జయప్రదమవటానికి కృషిచేస్తారా అని వారి వూహ. నిజంగా వారి హేళనలో గూడా పూర్తిగా అర్థంవుంది. దానికి నా సమాధానం యిది. అది అవశ్యము ప్రయత్నించతగినది. మంచి పుస్కలుతన కలలాంటి వర్కరు దృఢసంకల్పంతో పూనుకున్నటయితే ఈ కార్యక్రమం యే యితర కార్యక్రమంకన్న యితర కార్యక్రమాలు చాలా వాటికన్న గూడ దిగ్విజయంగ నడవటానికి దీనికి ఆక్షేపణవుండదు అది అహింసమీద ఆధారపడాలంటే అది విడా నాకు వేరు ప్రత్యామ్నాయంలేదు

శాసనోల్లంఘనం-నిర్మాణ కార్యక్రమం

వ్యష్టి శాసనోల్లంఘనంగాని, సమష్టి శాసనోల్లంఘనంగాని నిర్మాణ కార్యక్రమానికి మంచిదోహదం. అది సాయుధిపవానికి పరిపూర్ణమైన ప్రత్యామ్నాయం శాసనోల్లంఘనానికి నిర్మాణ కార్యక్రమం లోగూడా మంచి తర్ఫీదువుండాలి ఆయుధాలు అవసరమైనప్పుడు అప్పుడప్పుడు ఎల్లా వుపయోగించవలసి వుంటుందో శాసనోల్లంఘనాస్త్రం గూడా అల్లాగే అప్పుడప్పుడు మాత్రం ఒకరోజు చిత్తీస్తూ వుంటాం. అందువల్ల ఎప్పుడూ శాసనోల్లంఘనానికే ఎదురు చూడకూడదు. ఎవరైనా నిర్మాణ కార్యక్రమానికి అధ్యక్షత వహించి విఫలంచెయ్యజూచినపుడు మాత్రమే ఈ శాసనోల్లంఘనాస్త్రం ప్రయోగించటానికి సిద్ధంగా వుండాలి.

ఇందుకు ఒకటిరెండు ఉదాహరణలు చూపిస్తాను. మతసామరస్య సాధనకుచేసే కృషిని ఎవ్వరూ భంగపరచలేరు. కాని రాజకీయ ఒడంబడికలను భగ్నం చెయ్యవచ్చు. అదికరకు స్నేహం లేనందువలనే రాజకీయ ఒడంబడికలు అవసరం. ఖాదీ ఉత్పత్తి, వాడకంగూడా అంత బాగా వాడకం మొదలు పెట్టారంటే దాన్ని గూడా యెవరూ చెడగొట్టలేరు. ఖద్దరు వడకటం, వాడకోవడం ప్రజలపై బలవంతంగా రుద్దలేం. స్వాతంత్ర్యోద్యమానికి ఇదొక ముఖ్యమైన ఉపాంగమని వారు తెలివిగా తెలుసుకొని స్వీకరించాలి గ్రామమే కేంద్రంగా పెట్టుకొని వ్యవహరించాలంటే అంతే. అదట కార్యక్రమాల్లో సిద్ధహస్తులైన వారికైనా అడ్డుకుంటు కల్గించేవారు కల్గించవచ్చు. అయితే ప్రపంచమంతటాగూడా అట్టిగారు త్యాగమనే అగ్నిపరీక్షకు సిద్ధమవవలసి వుంటుంది.

త్యాగంలేందే స్వరాజ్యం లేదు

త్యాగములేందే స్వరాజ్యము లేదు. దౌర్జన్యపథంలో సత్యమే బాగా దెబ్బతినేది. కాని అహింసాపథంలో సత్యమెన్నడూ అజేయంగానే వుంటుంది. ఈ ధర్మరహస్యం అర్థం చేసుకున్నట్లయితే నిర్మాణకార్యక్రమంలో మంచిపస కనిపిస్తుంది. రాజకీయాలన్నా వేదికలపై గాంధీగోవన్యాపాలన్నా ఎంత ముందుకు పురకాలని వుంటుందో నిర్మాణకార్యక్రమమంటే గూడా అంతాఆప్యాయత ఏర్పడుతుంది.

నేను తయారుచేసిన కరపత్రంలో నిర్మాణక్రమమేదో వివరాలిచ్చాను. డా॥ రాజేంద్రప్రసాదుగారిది దానిపై వ్యాఖ్యానంగా ఉపకరిస్తుంది అది ఉదాహరణపూర్వకమేగాని సమగ్రం కాదు సాకపస్థితులనుబట్టి ఈ కార్యక్రమంలో లేని ఎన్నో ఇతరహంశాల చేర్చవచ్చు. ఇగ అ. భా. కార్యక్రమంలో వుదహరించలేనివి. స్థానికావసరము లేవో గుర్తించి వాటిని గూడా పనిచెయ్యగలిగిన భారం ప్రజాసేవకులది.

రైతు భాగ్యం

ఈ కార్యక్రమము ప్రచురించిన తరువాత నాకు గలిగిన అనభవాన్నిబట్టి కొన్ని విషయాలు ప్రత్యేకించి మీకు చెబుతున్నాను. భూమిగలవాడుగాని, భూమిలేనివాడుగాని కృషీవలుడైన నేదయ్యగానది ప్రథమస్థానం. భూదేవికి రైతు ప్రియపుత్రుడు ఈ భూమి భూభాగం దుదిగాని, జమీందారుదిగాని కాదు. అది నిజంగా రైతుభాగ్యం, రైతుసొమ్ము, రైతుకు చెందవలసింది. అహింసామార్గం నమ్మకపోయినా భూభాగంమీద బలవంతంగా భూమి లాంటి తమివెయ్యలేదు తనమీద పిప్పి చెయ్యడం భూభాగంమీదకు దుర్గుణమయ్యేట్లు మెలకరగా రైతు మెలగాలి. రైతులందరు కలసి సహకారంతో వర్తించాలి. ఇందుకు ప్రత్యేక సంఘాలు ఏర్పరచుకోవాలి. పుస్కలోట్ల సభ్యులుగా సంస్కరించాలి. లేనిపోట్ల రైతుసంఘాలు నెలకొల్పాలి. వాళ్లకు చాలాభాగం అక్షరజ్ఞానంలేని వాళ్లు. వయోజనులకు, బడికిపోయే వయస్సువచ్చిన పిల్లలకుకూడా విద్యావరపాలి. ఇది స్త్రీలకు, పురుషులకుగూడా భూమిలేని వ్యవసాయ కూలీలకు నాలుగు వెళ్లూ నోట్లోకిపోయేట్టు జత్తేలివ్వాలి తగిన ఆహారం, వుండటానికి ఇలు, కట్టడానికి బట్ట, చక్కగా ఆరోగ్యవంతులుగావుండే అవసరాలకు సరిపోవాలి. భూమి అమరకం, కౌలుశాసనాల తరచిచూడాలి. రైతులపాలబుణభారం మాన్పే పరిశోధనకు అపారమైన విషయాలు అన్నాయి మనకు పసుపంపర, సౌభాగ్యం చాలా ముఖ్యమైనవి. ఉత్పత్తిసమస్యన్నిటిలో దీన్నిగూడా ఒక కంట కనిపెట్టి మంచి చివే లైన ప్రజాసేవకులు బాగా ఈ సమస్యల పరిష్కారానికి బాగా పని చెయ్యాలి

కార్యకర్తలదగ్గరికి కార్మికాభ్యుదయం వైపోతుంది. కార్మికులంటే పరిశ్రమ

4 వ పేజీ చూడుడు

అన్ని రకాలవీ 60,000 నౌకలు!

అమెరికానౌకాబలం: రూజ్వెల్ట్ ప్రసంగం

ఫిలడెల్ఫియా, అక్టోబరు 27: "ప్రపంచంలోని వివిధ రాజ్యాల నౌకాబలాలన్నిటినీ కలిపినప్పటికీ అమెరికన్ నౌకాబలానికే పైచెయ్యి" అని ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ ఇక్కడ ప్రసంగించాడు. ఇతడు ఇంకా ఇలాకూడా తెలియజేశాడు.

"వివిధ రాజ్యాల నౌకాబలాలు అంటే, ఫిలిపీన్ యుద్ధంలో నాశనమైన జపాన్ నౌకాబలాన్ని కూడా కలుపుకొని చెబుతున్నట. అటు యూరప్‌లో, ఇటు పసిఫిక్‌లో ఒకేమారి మిత్రసేనలు బ్రహ్మాండంగా విజృంభించడం ఆశ్చర్యకరమైన విషయమే. ప్రస్తుతం మన సైన్యంలో 80 లక్షల మంది వున్నారు. దాదాపు సగం మందికి పైగా సముద్రాతరాలలో పోరాడుతున్నారు. 1940 లో మనకు 369 యుద్ధ ఓడలు, 189,000 మంది సైన్యం వుండేవి. ఇప్పుడు అన్ని రకాలవీ కలసి 1500 కుపైగా యుద్ధ ఓడలు 50,000 ఇతర నౌకలూ వున్నవి నౌకాశాలలో 35 లక్షల మంది పురుషులూ, 1 లక్ష మంది స్త్రీలు పనిచేస్తున్నారు. జర్మనీపై ముట్టడితో యూరప్ యుద్ధంలో అంతిమదశ ఏర్పడింది కాని, జపాన్‌పై జరిగే యుద్ధంలో విజయసాధనకు ఇంకా యెంతో కృషిచేయవలసివున్నది.

పోలిష్ సమస్యమాత్రం పరిష్కారంకాలేదు

శత్రుఆశల గురించి కామన్సులో బ్రిటిష్ ప్రధాని ప్రకటన

"యుద్ధపరిస్థితి ప్రస్తుతం చాలా విషమంగానూ, గడ్డుగానూఉంది. అన్ని రంగాల యుద్ధం ఇంకా తీవ్రతరం కావచ్చు. మనం ఈ యుద్ధం ఆఖరు ఘట్టంలో ఉన్నామని నమ్ముచున్నాను.

"శత్రువుకు రెండు ఆశలున్నాయి యుద్ధాన్ని పొడిగించి మన సంకల్పం నడలింపగలమని వారి మొదటి ఆశ. ఏ మూడు రాజ్యాల కలయికవల్ల తమకు ముప్పు ఏర్పడిందో ఆ రాజ్యాల్లో చీలిక తేర్పడగలదను ఆశ రెండవది."

అంటూ బ్రిటిష్ ప్రధాని కామన్సుసభలో ఇటీవల స్టాలిన్‌తో జరిపిన సంభాషణలగురించి ప్రసంగించుచూ చెప్పిరి. పోలిష్ సమస్య పరిష్కారం కాలేదనీ, బాల్కన్స్ విషయమై అంగీకారం కుదిరిందని తెలియజేసినారు. మొత్తంమీద సంభాషణలు సంతృప్తికరంగానే సాగాయి, అన్నారు.

శత్రునౌకాబలపునర్నిర్మాణం?

ఫిలిప్పీన్స్‌వద్ద పునర్విజృంభణ యత్నం

లండన్, అక్టోబరు 27: ఫిలిప్పీన్ దీవుల సమీపంలో మిత్రనౌకలపై తిరిగి విజృంభించాలనే ఉద్దేశంతో జపాన్ నౌకాబలాన్ని పునర్నిర్మించుకోవడమైనదని టోకియో రేడియో ఈ రోజు ప్రకటిస్తున్నది.

"మిత్రనౌకలపు ఈ సంఘటనలో అతి ప్రధానమైన, సంపూర్ణమైన విజయం లభ్యమైంది. ఈ విజయం యుద్ధాంతాన్ని మరికొంత దరిదాపులోకి చేర్చగలిగింది." అని వైస్ అడ్మిరల్ కింగ్ సే పత్రికా ప్రతినిధులసభలో తెలియజేశారు.

శత్రునౌకల పలాయనం

అమెరికన్ నౌకలు, విమానాలు వెంటబడి తరుముతుండగా, జపాన్ నౌకాబలం వెనుకముందులేకుండా పలాయనం సాగిస్తున్నదని న్యూయార్కు రేడియో ప్రకటన. దెబ్బతిని ముక్కిపోకుండా. మిగిలివున్న శత్రునౌకలకోసం అమెరికన్ విమానాలు వెతుకుతున్నవి.

మరమ్మతు అసంభవం!

ఈ నౌకాయుద్ధంలో దెబ్బతిన్న జపాన్ నౌకాలను నిర్మాణశాలలో ఒకపట్ల మరమ్మతుచేయడానికి వ్యవధి దొరకడం అసంభవమని పెరల్‌హార్బర్‌నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఈ యుద్ధంలో పాల్గొన్న శత్రునౌకలలో ఒక్క పెద్దనౌకైనా దెబ్బతినకుండా తప్పించుకోలేదు అమెరికనులు తమ బ్రహ్మాండమైన విమానబలాన్ని ప్రయోగించినట్లయితే, జపాన్ నౌకాబలం నామరూపాలు లేకుండా పోక తప్పదు జపాన్ విమానవాహకనౌకలన్నీ నాశనమైనట్లు తెలుస్తున్నది.

4 పేజీ చూడుడు

లండన్, అక్టోబరు 27: చర్చిలుప్రధాని నేడు కామన్సుసభలో తాను టీవలమాస్కోకువెళ్లి జరిపిన సంభాషణల విషయమై ఒక ప్రకటనచేస్తూ అక్కడ సమావేశమైన మిత్రరాజ్యాల ప్రధానాధికారులు శత్రువును ఓడియడుకు తమ బలమంతా కేంద్రీకరించే ఉద్దేశ్యంతో కొన్ని సిగ్గయాలకు వచ్చినట్లు చెప్పిరి.

మాస్కోలో సాధించిన ఫలితాల విషయంలో తనకు సంపూర్ణమైన సంతృప్తి కలిగిందయా, అయితే మూడు ప్రభుత్వాల నాయకులు తిరిగి కలిసి సంప్రదించేవరకు ఆనిర్ణయాలు నికరమని అనుకోలానికి వీలులేదయా, యీ నాయకుల సమావేశం సంవత్సరాంతంలోగానే మళ్లీజరుగునని తాను ఆశించుచున్నటుకు తెలిపిరి.

పోలెండు సమస్య విషయమై ప్రత్యేకముగా ప్రస్తావిస్తూ పోలెండు భూభాగములో యం. మికోలాజిక్ గారు పోలిషు ప్రభుత్వమును మళ్ళీ స్థాపించుటకు అవకాశం కలగజేయాలనియే మిత్రరాజ్యాలన్నీ మనః పూర్వకంగా ఆశిస్తున్నవనిరి.

యుద్ధపరిస్థితి గడ్డుగానున్నది

చర్చిలుగారు యింకా యిలా చెప్పిరి. యుద్ధపరిస్థితి ప్రస్తుతం చాలా విషమముగాను గడ్డుగాను ఉన్నది అన్ని రంగాలే యుద్ధం యింకా తీవ్రతరం కావచ్చును. ఇపుడు మనము యీ యుద్ధయొక్క ఆఖరు ఘట్టమున నున్నామని నమ్ము

(4-వ పేజీ చూడుడు)

శత్రుసేన చతుర్ముఖ ముట్టడి

హాలెండులో మిత్రసేనల విజయాలు

టిల్బర్గ్, హెర్టొజెన్‌బాష్ పట్టణాల పతనం

లండన్, అక్టోబరు 27: హాలెండులో బ్రిటిష్‌సేనల తూర్పుపార్శ్వంపై జర్మన్ బలాలు చతుర్ముఖ దండయాత్రను ప్రారంభించినవని జనరల్ డిస్పీకార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. హెర్టొజెన్ బాష్ పట్టణం ఇప్పుడు పూర్తిగా బ్రిటిష్ సేనల హస్తగతమైంది

టిల్బర్గ్ పతనం

బ్రిటిషుసేనలు టిల్బర్గులో ప్రవేశించినవని ఢిల్లీకు మిత్రసైన్య కార్యాలయ ప్రకటన ఒకటి తెలుపుకున్నది. ఈపట్టణం బ్రిటిషుసేనల చేజిక్కిందని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి ఒకడు ప్రకటిస్తున్నాడు.

డచ్చి దీవి అయిన దక్షిణ బెవిలెండ్‌పై బ్రిటిషుసేనలు సముద్రమార్గాన దండయాత్రప్రారంభించనవని షెల్ట్ రంగంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. జర్మనులు మొదట కొంత ఆశ్చర్యాన్ని కనబరచినప్పటికీ తర్వాత తీవ్ర ప్రతిఘటనకే ఉపక్రమించారు. మొదటి 4 గం॥ లో మిత్రసేన 1 మైలు పురోగమించినది.

జనరల్ డిస్పీ సేనలపై జర్మన్ సేనా నికోల్డ్‌మార్షల్ మోడెల్ సేనలు ఎడమైర్ల నడిగల రంగంలో చతుర్ముఖ విజృంభణ సాగిస్తనవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. సరిహద్దు పట్టణమైన వెల్లోకు పశ్చిమంగా ఈ శత్రుముట్టడి ప్రారంభమైంది. ఇప్పటి వరకు జర్మన్ సేనలు బ్రిటిషుశ్రేణులలో జొరబడలేదు.

జనరల్ డెంప్సీ సేనల విజృంభణ ఫలితంగా మాస్ నది జనకభాగంలో 60,000 మంది జర్మన్ సైనికులకు ఏర్పడిన ప్రమాదాన్ని గమనించే మార్షల్ మోడెల్ యీ ఎదురుముట్టడి ప్రారంభించి వుంటాడు.

బాక్స్‌టెల్‌కు, టిల్బర్గుకు మధ్యవున్న ఆయిస్టర్‌విక్‌ను మిత్రసేనలు పట్టుకున్నవి. రూసెండాల్ ప్రదేశాలవద్ద జర్మనులు ఇప్పటికీ తీవ్ర ప్రతిఘటనసే సాగిస్తున్నారు. లియోపాల్డ్ కాల్వ ప్రాంతంలో మిత్రదళాలు న్యూవ్‌లెట్ పోసరాలు చేసినవి. ఇది షెల్ట్ రంగంలో బ్రెస్కెన్సు సైనికి దక్షిణ 9 మైళ్లలో వున్నది.

ఆర్నెహెమ్‌కు ఉత్తరంగా మిత్రసేన తీవ్ర ప్రతిఘటనను యెదుర్కొంటు స్వల్ప విజయాలను సాధించినది. మోల్లీ లోయలో అడపాదడపా శత్రు ప్రతిఘటన సాగుతున్నది.

"లొంగడంప్రత్యక్షనరకమే"

డాక్టర్ గోబెల్స్ రేడియో ప్రసంగం

లండన్, అక్టోబరు 27: "స్వీయ స్వాతంత్ర్య జీవితాన్ని రక్షించుకోవడంలో తవసంకల్పం అప్రతిహతమైనదని జర్మనీ ప్రపంచానికి ఋజువుచేయబోతున్నది" అని నాజీ ప్రచారకశాఖామంత్రి డాక్టర్ గోబెల్స్ శుక్రవారంనాడు రేడియోలో ప్రసంగిస్తు తెలియజేశాడు. డాక్టర్ గోబెల్స్ ఇలాకూడా ప్రసంగించాడు

"గత నూరు మాసాలలో యుద్ధగమన వైఖరి పూర్తిగా మారిపోయింది. జాతీయ స్వాతంత్ర్యాన్ని పురస్కరించుకుని జీవించే హక్కును ఇచ్చే శాంతి లభ్యమయే వరకు జర్మను ప్రజలు పోరాటం సాగిస్తునే వుంటారు. తమ జీవిత ప్రాతిపదిక నిస్తాణకు సైతం జర్మన్ ప్రజలు సిద్ధంగా వుండడం అవసరం.

మన యుద్ధాశయాలు ఏమిటో అందరికీ స్పష్టపడుతునే వున్నవి. మనదేశాన్ని భ్రష్టంగా రక్షించుకోవడం, అమూల్య ఉపద్రవం ఏర్పడిన యూరప్ ఖండాన్ని రక్షించడమూ ఇవే మన ఆశయాలు. శత్రు విమానబలం విచ్ఛిత్తికి మనం నిర్విరామకృషి చేస్తున్నాము ఆధునికమైన ఫైటర్ బాంబర్ విమానాలు తయారవుతున్నవి జర్మను కార్మికులు వివిధయుద్ధరంగాలలో ఉపయోగపడే అపూర్వమైన, సరికొత్త ఆయుధాలను సృష్టిస్తున్నారు. ఈ ఆయుధాల ఉత్పత్తిపైనే మనం కొండంత ఆశపెట్టుకుని పోరాడుతున్నాము, మన కౌలతో పరుగులిడుతున్నాము. ప్రస్తుత పరిస్థితిని బట్టిచూస్తే, మనకు విజయం ప్రాప్తించే సూచనలు అనేకం కనిపిస్తున్నవి మనశత్రువుల దయాధర్మ భిక్షానికి దోసిలొడ్డి, మనసేనలు అస్త్రశస్త్రాలు చేసినవో, మన ప్రజలను ఘోరనరకంలోకి దోసినవాళ్లు మరుతాము యుద్ధం జరుపడమగా మునిగినేవరకూ పోరాడితీరవలసిందేనని జర్మనీ స్థిరంగా సంకల్పించుకున్నది. పీడిత ప్రపంచానికి ప్రయోజనాన్ని సాధించే ఏ ఏకలక్ష్యంతోనూ మన శత్రువులు ఈ యుద్ధాన్ని సాగించడంలేదు. శత్రుసేనలు జర్మనీలో ప్రవేశించకుండా సాధన సంపదతోనైనా ఆకట్టడానికి చూడాయి. ఈ నిశ్చయసంకల్పానికి ఎవరు అడ్డుపడినా ఇక వారుదుర్గతి వుండనేవున్నది.

పశ్చిమరంగంలో తొలిపరాజయాలు సంభవించినప్పుడు వున్న భయం జర్మనులను వదిలిపోయింది. పశ్చిమరంగంలో 1940 మరం జయించిన భూభాగాలలో చాలా వాటిని కోల్పోయాము ఇదీ మనకు తీవ్రచారాన్ని, ఘోరప్రమాదాన్ని కలిగించిన సూచనజు.

నేం ఇపుడు రెలెడులో, కొలోనులో పర్యటనం చేసివచ్చాను. రైన్లాండ్

4 వ పేజీ చూడుడు

విక్టరీ

వెల్డింగ్

ఎలెక్ట్రోడ్సు

నెం. విశ/1142 ధరల జాబితాకు వ్రాసుకొనుడు.

అది మీకు పూర్తి వివరాలు తెల్పును

మీకు కావలసినవాటన్నింటికి ఆర్డర్లను పంపుకొనుడు.

సోల్ ఏజెంట్లు:

మార్షల్ సన్సు అండ్ కో, (ఇండియా) లిమిటెడ్.

మెకానికల్ అండ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు,

మద్రాసు & బొంబాయి.

కథలు భిక్షాటకులేనా ?

రామలింగం తరవాత రెండో రామలింగం

శ్రీ చెల్లపిల్ల వెంకటశాస్త్రి శతావధాని

"యీయన మాటలు అన్నీ యీలాగే వుంటాయి. యీయన పట్టుకతోనే ద్వ్యర్థగతి.

(1) కుర్లుముండా గుడ్డుతుక్కుంటానా, బంధముండా రాయియ్యావే.

(2) కమ్మకుమ్మెచ్చి పట్టుకుంది.

(3) మాదిగవల్లి శివరాపెక్క దున్నాడు వాయనా!

యీవాక్యాలన్నీ యీయనవే. సమస్య—

'ఈసనకము కృష్ణమూర్తియే యెన్నంగన్.'

అని శిష్టు కృష్ణమూర్తిగారికి తగిలివచ్చేటట్టు వొక సమస్య యిచ్చేటప్పటికి కృష్ణమూర్తిగారు కోపంవచ్చి—

"కః॥ దాశరథీశబ్దమ్మును, దాశరథిపరమ్ముఁ జేయుద్వ్యయుద్ధికి దు, ర్ధీశక్తివిడాలమునకు, నీసనకము కృష్ణమూర్తియే యెన్నంగన్"

అని పూర్తి చేశారట! అసలు నల్లతి కుక్కను జూచి యీ సమస్య యిచ్చాడట! తరవాత, ఈసనకము (బాణము) కృష్ణమూర్తి = శ్రీ మహావిష్ణువు (త్రిపుర విజయంలో నన్నమాట). ఆయన జీవితమంతా యీలాటి ప్రసంగాలతోటే వుంటుంది. రామలింగం తరవాత యీయన రెండో రామలింగ మని యీయన చరిత్రను బట్టి చెప్పుకుంటారు—

విస్సన్న చెప్పింది వేదం అనే లోకోక్తి యే మహావిద్వాంసుణ్ణి పురస్కరించికొని పుట్టింకో అట్టి యింద్రగంటి విశ్వపతి శాస్త్రిగారినికూడా లక్ష్య పెట్టని యుక్తి కాస్త యీ లక్ష్మణకవి—

నూనూ! నీ తీర్తే శ్వపతి (కుక్కవు) కాస్త దీర్తే విపతి (ప్రజాపతీనాం పతిః) అన్నాడట యేదో సందర్భంలో;

యీలా ప్రస్తావుంటే పెద్దలు పూనే వుంటుంది. ప్రధానంగా లక్ష్మణకవిగారు వారాంగ్లిగ్యాలు వస్తేనాడు పనంచేత

నీళ్లుపులలోకి వస్తాడనేవారినాట పాటివెక్కదని కాదనిమ్యేవే. ఆపద్యాలుకూడా స్త్రీలుపెలు గ్రంథులవంటివిగాని యీయనవి వంటపాపకు కావు. కాని అవి పోసుపోసునీచస్థితిలోకి వచ్చాయి.

క. "నాంగబలిపల్లెనమ్ముల
నాంగట జీవించుమనుచు లరుసరుతె"

అని మేమనడాలి కాక్కారణం మరోజుల నాటికి వాట్లగౌరవం తెగ్గిపోవడమే. కృష్ణమూర్తిగారిజీవితకాలంలో ఆయన కున్నంత గౌరవం యేకవికి లేకపోవడంచేత ఆయన పెద్దగా ఘనవసతి సంపాదించి పిల్లజమీందారుగా ప్రకాశించాడు. జీవితకాలంలో ఆయన గొప్పవాడు జీవితానంతరం యీయన (లక్ష్మణకవి) గొప్పవాడు. క్రియలో మాట-యీవుద్గ్రంథములలోనూ యెవరిప్రసక్తి వచ్చినా రెండోవారిప్రసక్తి రావడం తప్పదు. ఆయన మహావిద్వత్కవి అయినా ఆయనను నిల్చే కవిత్వం యేదీ కనపడక పోవడంచేత "పిల్లకవి కవిరాయం విద్వాన్" అన్నట్టు వ్యవహరించవలసివుంటుంది. లక్ష్మణకవి విద్వత్కవి కాకపోయినా రచన విద్వత్కవిసమ్మతమే కనక నేటి కేవల కవుల పంక్తిలో చేర్చకూడదు. యిలాగ

శిష్టోటనం "పట్టుకోట్టుగుని పెళ్లికూడుకి వా రంటారు, పట్టుకోట్టుగుని మే మంటాం, యీతగాయిదా తీరితేగాని పెళ్లి స్థిరపడేటట్టులేదు."

అనే వైఖరిలో వుంటుంది - యీమాట వినీవినడంతోడనే—

పట్టుచీర కూడా తెప్పించియిచ్చి పెండ్లి సంపంచారంట. అప్పటిపిఠాపురంజమీందారు గునీలాద్రిరాయణింగారు-మాయుత్తాతగారు వేంకటనీలాద్రిరాయనృపతి, చేత సత్కృతి పొందువిఖ్యాతియగడవి"

అని వ్రాశాడు. మామత్తాగారికన్న కొంచెం లక్ష్మణకవిగారు చిన్నలయితే కావచ్చును. వీరిద్దరూ కలుసుకొన్నట్టు కొందలు చెప్పగా విన్నాను. అంతే కాదు.

క్లో. "కవభాగ్యాన్యుచభాగ్యః
కుసగాంధ్రీతి మేతి కవభాగ్యః,
కవకుసభాగ్యరాజ్ఞుసుం,
కోఽసుంచంద్రావనే! నమస్కారః."

అనే శ్లోకంలో కొంచెవివాదపడ్డట్టున్నా వినాను. లక్ష్మణకవిగారు గౌరవభంగం లేకుండా రాజులవల్లను సంపన్నగృహస్థుల వల్లనూ జీవయాత్ర గడుపుకొన్న మనస్వి-మానుత్తాత జమీందారు స్వయంగా తన వద్దకు వచ్చి—

కోరుకోవలసినది

అని ప్రార్థించినా కోరుకోని యశస్వి. కవిపదవ్రాలన్నీ మంత్రిపదవికి వాడు పెట్టులోనే వుంటాయి. ఫిమ్మట జేసి మన్నాడు?

'అర్థస్య పురుషో దాసః'

అనలేదా? మనువే మన్నాడు?

'వశ్యశ్చార్థో హ్యసదాచారః,'

కొంతే పెద్ద విశ్వర్యాన్ని అనభవించేవారైనా,

"కాశం పతతి స్వేగృహే"

తెలుగులోవుండే నిస్పృహులకు (నిస్పృహస్య తృణం జగత్) దాసోహంఅ పడాని కాక్కారణం అందరికీ గోచరమే-

వసంతోత్సవం

విశాఖపట్నం ఏబన్నీలో ఒక్క ఉత్సవం వసంతోత్సవమును చైత్రపర్వ మంటారు. ఫిబ్రవరి నెల 17 మొదలు వైశాఖపౌర్ణమాసకు ప్రతి గ్రామములోనిపురుషులును ఆయుధపాణులై యడవికి వేటాడుటకు బోదురు. వారు పశు జంతువులనైనా చంపి తీసుకురానిదే యింటికి వచ్చిన వారి స్త్రీలు వారిమీద చేడకీళ్లు చల్లుదురు. జంతువును చంపినట్లయిన దానిని జోలీ కట్టి వాద్యము వాయించుకొంటూ స్త్రీలపాటలతో ఊరేగించి యింటికి తీసుకు వచ్చెదరు. పురుషులు వేటకొరకై యడవికి పోయి యుండగా స్త్రీలు పుష్పములచే నలంకరించుకొని పాటలు పాడుకొనుచు కవివిహారము సలుపుదురు. ఆకాలమం దన్ని పనులు కట్టివేసెదరు. గవర్నమెంటుపనులకు సహితము కూలివాండ్రు దొరకరు. వేటాడి తెచ్చిన జంతువుచుట్టూ స్త్రీపురుషులు కూర్చుని మద్యపాన మొనరించి శృంగార చేష్టలతో కాలము గడుపుదురు.

—గొ. రామదాసు

* * *

పిట్టా పిట్టాపోరు

ఇంగ్లీషువారు మొదట వర్తకులుగా వచ్చి కొంతకాలమునకు అవురంగజేబువద్దకు క్రిస్మసుముగ సుంకము లీయమని పట్టుపట్టిరి. కాని యాయనకన్న పరిగా తెరమనప్పటికి పాదాక్రాంతులైరి. 18వ శతాబ్దమధ్యమునకు మొగలుసామ్రాజ్యము విచ్ఛిన్నమై యనేక సుబేదారులపాలై పోయినది. ఈ సుబేదారులకును, అప్పటి ఉద్యోగస్థితివంటు చున్న మహారాష్ట్రులకును పోరు నిరంతరమయ్యెను. గుడకు పొదిపట్టు యుద్ధములో నొకరిగొంతుక మరొకరు తుత్తరించుకొనిరి. యుద్ధార్థమునకు, మహారాష్ట్రులు పనంగట్టలేక మరల మొగలులు కోలుకొనలేదు. ఈయుద్ధఫలితముగా ఆంగ్లేయులు దేశమునందు నొకరితో సామ్రాజ్యస్థాపనకుట్టుటకుపలియిరి.

—కోలవెన్ను రామకోటీశ్వరరావు

* * *

బార్బర్స్ బ్రిడ్జి

మద్రాసు మైలాపూరునకు దొరవంతెనకు హామిల్టన్ బ్రిడ్జి (Hamilton's Bridge) యని ప్రాంతకాలపుపేరు కలిగి యుండెను. కాలము గడచికొంది యనవారి క్రుతోచ్చారణలో నిది "అంబటన్ బ్రిడ్జి" అయి, ఆయపద్రంశము పాలుపడ్డ తరవాడు తిరుగ నింగిలీషువారు కెక్కి పదమ్మా గ్రులను నాపిసల ఘట్టి మని నరిత్రాంకితమైన వారి పేర శాశ్వతజ్ఞాపకార్థముగ (Barbers Bridge) "బార్బర్సు బ్రిడ్జి"గ భాసించుచున్నది.

—వ. వెంకటరంగయ్య

శతకాలలోని చారిత్రికప్రాముఖ్యం

శ్రీ కొత్త భావయ్య చౌదరి

చరిత్రకారు లిచేవల ప్రబంధాదులలో గూడ చారిత్రకవిషయములు అచ్చటచ్చటనున్నట్లు కనిపెట్టి వాని నుపయోగించుచున్నారుగాని, సాధారణముగా శతకములు స్వల్పగ్రంథములక్రింద లెక్కపెట్టి వానిని బరికించు నభ్యాసములోనుండరు. ఇట్టివన నేను బూతులతిడికయని సాధారణముగా జెప్పుకొనబడు కవిచౌడప్ప శతకము చూచుట తటస్థించినది. "పదిబూతులు, పదినీతులు, పదిశృంగారములు గల్గు పద్యముల సభన్, బదివినవాడే యధికు డని" యని యాకవి భావము. అందునను ఈగ్రంథ మిప్పు డంతగా ప్రచారములో లేదు. ఒకవేళ నిషేధింపబడినదేమో! ఇందులోగూడ చారిత్రకవిషయము లుండుటకు నేను ముదమందితిని. ఈశతకమునుబట్టి కవి శాలివాహనశకం 1550 (క్రీ. శ. 1628 సం॥) ప్రాంతీయుండనుట్ల కుమార అనంతరాజు పరిపాలనలో నున్నట్లు యీ క్రిందిపద్యములలో తెలుపుచుండుట గమనింపదగినది. కుమారరాజు పరాక్రమమునుగురించి వ్రాసినదానిని పరికించుడు.

మట్ల కుమారయవంతుని
పట్లను విరయంబు లేని ప్రభువుల మహి నే
పట్లను చెడిపోరురు చే
కట్లనుబడి కుందవరపు కవిచౌడప్పా.

నీరారినపగతుల మట్లను
మారానంతుండు విక్రమార్కునికీర్తిన
మారుకొనిన బోనియ్యడు
గారణమున కుందవరపు కవిచౌడప్పా.

శేరా రాజులు భూమిని
వారల నవఁడెరుగు సకలవైభవముల నీ
వే రాజవు, నీతికి విను
మారాజును నేను కవిని మట్లయవంతా.

అన్నిట మంచివారు విను
లాన్నులు హీన్యభాషువంధనులో
పన్నుతనీతిపారనులు
జాణలు నై పుణు లెవ్వ రంటిరా

పన్నుగ మట్లనంత నర
పాలునిగూర్చి మహోనుభావుడై
వన్నెకు నెక్కినట్టి గుణ
వంతులు ఘంటనచౌడ గాదురా.

ఇట్టి పద్యములచే నాతఁడు మట్ల కుమార అనంతరాజురాజ్యములోనివాడే నని యు, మరి కొన్ని పద్యములవల్ల కుందవర గ్రామ కాపురస్థుడనియు చెప్పుచున్నది. ఈతని బూతులపద్యముల మధ్యనే చారిత్రకములు కొన్ని స్ఫురించుచుండును. ఈక్రింది పందులకు దృష్టాంతములు.

"బట్టలు పస తురకలకును"

అని యొకచోట.

"కాపులకెల్ల కొంగులు పస
తిరుపతి కేకాంగులు పస"

అనియు నిట్లు ప్రజలవేషములనుగురించి యు, "పట్టపుదేవులయినా
గట్టిగ మనయారిలంజ-కాంతల కయినన్
లట్టిన బిడ్డలు పుట్టరు
కట్టడ యిది"

అని యప్పటి సంతానహీనతను చెప్పుచున్నాడు.

"బంగే పస పాహెబులకు"

అని మరియొకచోట వారి దురాచారము వెలువడుచున్నాడు.

ఇట్లెన్నియో కలవు.

ఇతడు శ్రీనాథుని పెద్దను భూషించుచు వ్రాసిన పద్యములుగూడ నందుగలవు. కుమార అనంతరాజుశాసనము (తిరువంగళరాజుకొడుకు) శా. శ. 1550 సం॥ నాటి దొకటి తిరుపతిలో గలదు. అందుచే నాతఁడాశాసనముకాగితపడినట్ట దృష్టపడుచున్నది. కవికవాబ్మయమున నిట్టి వెన్నో గలవో. కావున చరిత్రకారులు, ఉద్గ్రంథములతో బాటు, ఉపేక్షించక శతకవాఙ్మయమును గూడ బరిశీలించి చారిత్రక విషయములను సేకరించుట యావశ్యకమనని.

లక్ష తెలుగు సామెతలు

నేనుకొన్న పనిని సాధించినాను 1,00,000-వ సామెతను మొన్న విజయదశమినాడు కొగితేరుపై కెక్కించి నా గృహసరస్వతి కర్పించినాను. హిందూపురములో సేవామందిరమున నేను నామకరణము చేసిన ఆంధ్ర "విజయమందిరము"లో సప్తాహభాషాయజ్ఞమును జరుపుట కేర్పాట్లు జరుగుచున్నవి. ఎప్పుడు అనేది ముందు ప్రకటిస్తాను.

ఒకటిన్నర సంవత్సరము ఏకదీక్షగా రాత్రింబగళ్లు నిద్రాహారములను గాని దేహారోగ్యమును గాని గణింపక పనిచేసినాను. ఈదీక్ష కాంధ్రదేశ మన్నిదిక్కులనుంచి, అన్నిమూలలనుంచి సహకారము లభించినది. ఆంధ్రులు తలచుకొంటే పరస్పరసహకారమునకు లోప ముండదని ఈచిన్న పనిలో స్థిరపడినది.

లక్షదుంబ్యు ఎందుకనే ప్రశ్న ఆవశ్యకబయలు దేరినది. లక్షకాదు, లక్షలున్నవని అప్పుడు సమాధానము చెప్పినాను. ఈభాషలో అయిన సామెతలనే లక్షమితిగా ఆంధ్రజనస్వతికి సమర్పిస్తాను. ఇప్పటివాటిలో కొన్నిటిని తీసివేయవలసివస్తుంటేనూ అందు కోసము మరొక ఆవృత్తి ప్రచురణము యవలసివచ్చినది. ఇందుకు మరొకసారి ఆంధ్రభాషాభిమానుల సహకారము నపేక్షిస్తున్నాను. ఎంతకీర్తిగా గంపుతే అంత వేగముగా దక్షాంధ్రప్రయత్నములు పూర్తి అవుతే మని మనవి చేస్తున్నాను.

శ్రీ చిలుకూరి నారాయణరావు

'శ్రీ గణపతిస్' జ్వరహరి

చలిజ్వరము పట్టు విడుపుగల జ్వరములకు గ్యారంటీగా కరుగును. పెల 1 బా॥ సీసా 1-కి 1 0-0 వి. పి. చార్జీ గు. 0-10 0.

ఈ క్రింది చోట్ల దొరకును:

1. పెంటెం పెంకటరాయుడుగారు, చీరాల.
2. పూల్ల గోపాలంగారు, పీఠాపురం.
3. వకీలు లక్షపతిరావుగారు, గుంటూరు.
4. గుడివాడ మాదుసూదనరావుగారు, తెనాలి.
5. డా॥ పి. వి. రెడ్డిగారు, రేపల్లె.
6. డా॥ గుంటిమెర మచుబ్రహ్మచారిగారు, తాగర్లపూడి.
7. చదాని మెడికల్ స్టోరు, రాజమండ్రి.
8. బుచ్చయ్యపేట్ బన్నుల్సు అండ్ బ్రదర్సు, చీరాల.

డాక్టరు వుంట్ల పాపయ్య,
చీరాల, గుంటూరుజిల్లా, బ్రాంచి: చీరాల.

రానున్నదినములకు...

వివేకవంతుడైన రైతు ప్రశాంతమైన భావివృష్టితో పండినపంటను భద్రముగా ప్రోగుచేయును. తన కృషికి తగ్గఫలితముగా లభించిన ఈపంట రానున్న కొద్దు నెలలలోను, ఒకప్పుడు కరవు, వరదలు ఇత్యాది సంఘటనలు సంభవించినవానిని రక్షించును. తాను ఏమాత్రము నిర్లక్ష్యముతో అజాగరూకుడుగా నుండిన తనకు, తన కుటుంబమునకు దుర్భిక్షము సంభవించునని అతనికి తెలుసును.

సుఖదినములలో జీవితపు ఛేమా చేయించుకొను వ్యక్తికూడా ఆట్టి ముందాలోచనతోనే ప్రవర్తించును. ప్రమాదము సంభవించుచుంచనలు కనుబడినప్పుడు నష్టము సంభవమునకు ప్రధానమైన రక్షణ నొసంగుటకు కాలముండెడన్న విషయమును ఆతడు ఎరుగును.

జనరల్ అస్యూరెన్స్ కంపెనీలో తక్కువ ధరలలో జీవితఛేమా, ఇతర విధములైన ఛేమాలు చేయించుకొని సంపూర్ణమైన కాపుదల, పరిపూర్ణ రక్షణ పొందుడు. ఈ కంపెనీవారి నూతన కార్యనిర్వాహకవర్గమునకు ఆధారము డైరెక్టర్లబోర్డులో శ్రీ బి.ఎన్. జలాన్ గారు (అధ్యక్షులు) శ్రీ సుశాంత్ పల్ నగర్ పల్ కంపెనీవారి ముఖ్యోద్యోగస్తులు, భారతదేశములోని ప్రఖ్యాత వర్తకులు, వ్యాపారస్తులుగలరు. అఖండమైన శక్తి బలము, నిపుణమైన నిర్వహకవిధానము ఇవియే ఈకంపెనీలో లభించు పాలసీలకు గ్యారంటీగానున్నవి.

ది జనరల్ అస్యూరెన్సు సొసైటి లిమిటెడ్
హెడ్ ఆఫీసు, అమృతసర్
ఆరోగ్యకరమైనది ఆదరణీయమైనది

మద్రాసు ఆఫీసు: 304 - 306. తంబుచెట్టివీధి. బెజవాడ బ్రాంచి ఆఫీసు: 111. గాంధీనగర్. మరియు బర్మా, సింగపూరు, ఉత్తర ఆఫ్రికాలోనూ.

కార్నిక్స్ ఏగ్ మిక్చర్

KARNIK'S AGUE MIXTURE
KARNIK BROS. SIRAGOK, BOMBAY.

మలేరియా, యిన్ఫ్లూయంజా యితర జ్వరములకు దివ్యమైన చికిత్స.

ఇండో-బాం.

సమస్తమైన బాధలకు, నొప్పులకు వెంటనే గుణమిచ్చును.

కార్నిక్ బాలామృత్

పిల్లకు మంచి టానిక్. కొద్దిరోజుల్లో ఆరోగ్యం పెంపొందించును.

ఖరీదు రు 1/- డిజన్ రు 8/-

KARNIK BROS, BOMBAY 4.

కథలు - గాథలు

పూర్వకాలపు తెలుగు నాటకం

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

క్రీస్తుశకం పన్నెండవ శతాబ్దిలోనుండిన పాల్కురికి సోమనాథుడు రచించిన పండితారాధ్యచరిత్రలో ఫలశ్రుతి ప్రకరణములో శివరాత్రివాడు శ్రీశైలంలో జరిగే తిరునాళ్లను వర్ణిస్తూ, "ప్రముఖ పురాతన పటువిచిత్రములు, క్రమ పెండ బహునాటకము లాడువారు,... భాగవతాదికథలు జీరమలుంగు, వారంగ జాబుల్ల నాడించువారు,... గంధర్వ, యక్ష, విద్యాధరులై పాడెడు నాడెడువారు విపులనవబ్రహ్మన్న వేదములు బాల్చి యధికోత్సవము నలుకొడ నట్లూనువారు" అని ప్రశంసించి వారి వేషధారణ పద్ధతులు, వారు వేసికొనే రంగులు, గరించే దుస్తులు, అభినయములు మొదలైన విశేషాలన్నీ వివరించాడు.

ఈ వేషధారులు తెరలోపలినుంచి బయటికి రారాదు, ఆడరు, పాడరు, అభినయించరు, నవతేశాస్త్రమును ప్రదర్శించడము కన్నులపట్టినట్లు వర్ణించాడు. కీరు, జైనకథలకు గాథలకు సంబంధించిన అనేక వేషములు వేసి "ఎంతేరు నవబహువిధచరిత్రముల ఖండితగతి నాటకము లాడి" నట్లున్నదని సోమనాథుడు వర్ణించాడు. (చూడు పండితారాధ్యచరిత్ర పండవభాగం పుటలు 437 443).

ఈవర్ణనలనుబట్టి చూస్తే సోమనాథుని కాలం నాటికే మనగడ్డిపూరాకిభాగవతులు వేసే పగటివేషములలాంటివి, కూచిపూడిభాగవతులవే నాటకాలలాంటివీ వున్నట్లూ అప్పటి నాటకాలలో జరిగే నృత్యము, గీతము, వాద్యము, అభినయము, ఇప్పటి లానే యుండే నట్లూ కనబడుతూవున్నది.

సోమనాథుని పండితారాధ్యచరిత్రకు టీకను వ్రాసిన శ్రీ చిలుకూరి నారాయణభట్టుగారు సోమనాథుడు క్రీస్తుశకము 1300 లో వున్నట్లు వ్రాశారు గాని కర్నాటకకవిచరిత్రము రచించిన శ్రీయుత ఆర్. నరసింహాచార్యులు గారు సోమనాథుడు క్రీ. శ. 1195 ప్రాంతంలోవున్నట్లు ఇంకా రెండు వ్రాశారు. దీనికి ఉపబలంగా క్రీ. శ. 1220 లో నున్న పోలురాజనే కన్నడకవి తన ఉద్భటకవిచరిత్రలో "పరుదుంచెద్వృషభి ప్రవాహమహీరామనం సోమనం" అని పృథాధికశతకక్రంథకర్తయగు పాల్కురికి సోమనాథుని స్తుతించియున్నందువల్ల సోమనాథు డంతకు పూర్వుడుగా గూర్చబడి గూర్చియున్నదని వ్రాసినారు. (చూడు కర్నాటకకవిచరిత్ర 1వ సంపుటం పుట 292.)

అందువల్ల ఇప్పుడు మన కూచిపూడి భాగవతులు ప్రదర్శించే నాటకపద్ధతులు, నవతేశాస్త్ర అభినయాలు క్రీస్తుశకము 1195 నాటికే మన తెలుగు దేశంలో బాగా వ్యాప్తిలో నుండినట్లు చెప్పడానికి వీలవుతున్నది.

క్రీ.శ.1368-1375 మధ్యనుండిన శ్రీనాథ కవిసార్వభౌముడికాలంనాటికి యక్షగానాలను మనం ప్రజ [illegible] నాటకాలు బాగా [illegible] నుండేవనీ గుర్తు [illegible] వ్రాశారు గాని క్రీడాభిరామములోని వర్ణనలే [illegible].

(6-వ పేజీ చూడుడు)

ఉమ్రావులు

తమ ఫ్యాషనీ బలమూ కాపాడుకొనుటయూ, మారు సౌందర్యాన్ని నిలబెట్టుకొనుటయూ తగినవి 'పరమూ' టీ, కాఫీలు మరీ కూడా మనుషులకు తెలుపుట అతి ఉత్తేజకరములు, ఆరోగ్యకరములు కాగల చిరకుటుంబ తయారగు కాఫీలో 'పరమూ' టీ కాఫీకి అత్యుత్తమ మైనవి.

ఖరీదు ఎక్కువ కాదు.

ఇండియా తయారీ చేయువాటిలో చాలామంచిది

నరసూస్

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
సేలం. దక్షిణఇండియా

MNK-23.TG

దగ్గు జలుబుల దాడికి రక్షణరంగము
"టు సో పి ల్"

బిడ్డతల్లులారా! నెం. 10
జలుబువల్ల మీ బిడ్డల ఆరోగ్యము, బలము చెడనీయకుడు. ఆరోగ్యమను నిచ్చన నమ్మకముగా యెక్కుటకు
టుసోపిల్ వాడుడు
ఓపిల్సు ఆదర్శమైన దగ్గు నివారిణి.

THE ORIENTAL PHARMACEUTICAL INDUSTRIES, LTD.
FACTORY:- MAHIM, CITY OFFICE:- 45/47, APOLLO ST, FORT, BOMBAY.
MANAGING AGENTS:- VASANTLAL KANTILAL & CO. LTD.
కెమిస్టు లందరివద్దగాని, దిగువనుండిగాని దొరకును.
మద్రాసు యేజంట్లు: విజయ కార్పొరేషన్, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
మైసూరు, కూర్గు ఏజంట్లు: బెంగుళూరు మెడికల్ హాల్, అవెన్యూరోడ్, బెంగుళూరుసిటీ.



NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్ రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,
225, హారిసన్ రోడ్, కలకత్తా.
సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాల్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.
మద్రాసుబ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8, గోడవున్ వీధి. జి. టి., మదరాసు.

225, Harrison Rd, Calcutta.
Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.

29-10-44 ఫ్యాక్టరీ: తిరుచినాపల్లి Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు
(మంచి కాంతి గలవి)

రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు
(నాణ్యమునకు పేరొందినవి)

షరాపు వర్తకులవద్ద ప్రతిచోటను దొరకును.
రాళ్లవేసినసరుకు అర్డరుమీద చేసి ఇవ్వబడును.

ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,
షరాపువర్తకులు, లిగ్‌లబాడు, తిరుచినాపల్లి.

జాగ్రత్త!

దగ్గు, శైత్యములను నేడు అశ్రద్ధచేసిన రేపు అని చాలా బాధపెట్టును; తరుచుగా అనిస్యుమోనియా, ప్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు సూచనలు. దగ్గు, శైత్యములకుండ ముందుగానే జాగ్రత్తగా నుండుడు. అవి వచ్చినపుడు అశ్రద్ధచేయవద్దు. మంచిమందును తీసుకొనుడు.

కాసబిన్

దగ్గు, శైత్యములకు శ్రేష్ఠమైన మందు.

శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది.

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY.

మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయిగాండర్ & కో,
41, బందరుపీధి, మద్రాసు.

లక్ష్మి బ్రాండు
(రజిస్టర్డు)

ఖమా అయిలా
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును

అమర్ చంద్ బాబాచంద్, P. T. Madras

ఆనందగజపతి బాల్యంలో

మహామహోపాధ్యాయులు, శాస్త్ర రత్నాకరులు శ్రీ తాతా సుబ్బరాయ శాస్త్రిగారు శిశిలమయిన యన్నమయకోశమును నీడనాడినను విజ్ఞానమయకోశమున దివ్యసుధాతితో నెలయుచున్నారన్న తనివి నాకుఁ గలదు. ఇహమున అంధ్రదేశమునకు వారి నియోగములవలని కొఱంత గొప్పది. వారి ప్రతిభాధారా సునిశితే! ఎంత లోఁతే యిన, చిక్కయిన శాస్త్రవిషయమును, శాస్త్ర విషయమునే కాదు వ్యవహారవిషయమే యయినను, విషయసాకల్యము నొక్కతూరి యామూలాగ్రముగా నాకలవడునకుఁ జెచ్చ కొని యల్లంతేలో నిశ్చలమయిన సిద్ధాంతమును నిర్ణయించి తెలపఁగలనేర్పు వారి కుండెడిది! అంతటినేర్పు నే నితరపండితుల కడఁ జూచి యెఱుఁగను. వారితోడి యిష్ట గోష్ఠులలో నేను విన్న వేడుకవిషయ మిది!

ఆనందగజపతి

ఆనందగజపతిమహారాజునకు లింగం లక్ష్మిజీరావుపంతులుగారు మహాప్రతిభాశాలి విద్యానురువట! ఆయనకుఁ గొన్ని వందల రూప్యముల వేతనమేర్పరచి యానంద గజపతికిఁ జదువు చెప్పించుచుండిరి. ఆనంద గజపతి పసిబాలుఁడు. ఆటల మరగి చదువు నుజ్జగించుచుండెను. కొన్నినెల లాయానందుని వేడుక నీ యుపాధ్యాయుఁడు సాగనిచ్చెను. క్రమముగాఁ జదువు నైపుసాగించెను. శిష్యుఁడు చదువు లక్ష్యము చేయఁడయ్యెను. గురువు నయమునఁ గొంత జతనము పల్పెను, ఫలింపలేదు. భయమున జెప్ప సాధ్యముగాదు. ఏమితోనివాఁడువోలె నొకనాఁ డాబాలశిష్యుని బుజ్జగించుచు దగ్గఱ నుంచుకొని లక్ష్మిజీరావుపంతులు కొటకొటఁ గన్నుల నీరు కార్పసాగెనట! ఆనందగజపతి దుఃఖాక్రాంతుడై 'యేల యిట్లు దుఃఖించెదరు? మీయింట నేమి యిబ్బంది కలిగినది? మీ కేమేని కొఱఁతే వాటిల్లినదా? దుఃఖం చెవరేల? మీయిక్కట్టు నాచేత నగునేని తొలఁగింపఁజూచెదను. సెలవిండు' అని వేఁడెనట! లక్ష్మిజీరావుపంతులుగారు 'భవిష్యన్మహారాజా! మీతండ్రి గారిదయవలన నా కిప్పటి కేమియు కొఱఁత లేదు. మీకు చదువు చెప్పుచుంటినని నాకు మీతండ్రిగారు చాలినంత వేతన మిచ్చుచున్నారు. కాన వస్తువాహనాదుల కిప్పటి కేకొఁత యేయును లేదు. ఇంట సంచలును సుఖులే! ఒక్కటే గొప్పచిక్కు' అనిరట! శిష్యుఁడు 'అదిక్కేదో నేను దీర్పఁగల్గుదు నేని తీర్చెదను. సెలవిండు' అనెనట! లక్ష్మిజీరావుపంతులుగా రిట్లనిరి. 'రాచనున్నా! మీకు చాల సామర్థ్యముతో నేను చదువు చెప్పుచుంటినని మహారాజులుంగారు, మీ తండ్రిగారు పరితోషించుచున్నారు. నాకు వలసిన వస్తువాహనాదుల నను గ్రహించుచున్నారు. మీ రేమీ సదువుకొనకుంటిరి, ఎన్నాళ్లిట్లు సాగును. కొన్నాళ్లతర్వాత నయినను మీకు చదువు సరిగా సాగకుండుట మహారాజులుంగారు గుర్తింపఁగల్గుదురు. మీరు చదివినను జదువకున్నను నేఁడు మీరు కుమారమహారాజులుంగా రగుట, మహారాజులుంగారియనంతదము మహారాజులుంగారే యగుట యనివార్యము. మీ రట్లుపెట్టి పుట్టితిరి! కాన మీ కేకొఁఱతేయు నుండదుగాని నాకుమాత్రమే బ్రతుకు లేరువు తొలఁగును. అందుకని దుఃఖించుచున్నా'ననెనట! అది విని యానందగజపతి 'నేను కారణముగా మీకు కొఱఁతకలుగుటా! ఇఁక నాతీరు తెలికింతురుగాక!' యని యాక్షణమాదిగా నెడతెగక విద్య నభ్యసింపసాగెనట! లక్ష్మిజీరావుపంతులుగా రానందగజపతిని దనకుఁ దగిన శిష్యునిగా దిద్దుకొనిరి. లక్ష్మిజీరావుపంతులుగారు సంస్కృతమునందుఁగూడ మహావిద్వాంసులు. ఆయనకథమరొకప్పుడు-

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

అర్ధమత్స్యమయూరాసనాలు

ఈ ఆసనము మత్స్యేంద్రుఁ డను యోగీంద్రునిచే కనిపెట్టబడినది. కాబట్టి దీనికి మత్స్యేంద్రాసన మని పేరు. కాని, ఇందులో మత్స్యేంద్రాసనములో సగమునుమాత్రమే వేయబడుచుంది. కాబట్టి దీనికి అర్ధమత్స్యేంద్రాసన మని పేరు వచ్చింది.

విద్యార్థి కాళ్లను కలిపి, బారచాచి కూర్చోవాలి. తరువాత కుడికాలును మోకాటి వద్ద వంచి, మడమచే గుదానికి, అంకోశానికి మధ్య నున్న మెత్తనిభాగాన్ని (పెరినియం) నొక్కించి, మిగిలిన పాదము ఎడమ కాలితొడకు ఆనుకునేలా సవరించాలి. అలాగే ఎడమకాలునుకూడా మోకాలివద్ద వంచి, ఎడమపాదము కుడితొడమీద ముందుభాగముమీద ఆనుకునేలా సవరించాలి. నిలువుగా ఉన్న ఎడమ మోకాలుమీద కుడి భుజము యొక్క వెనుక భాగాన్ని మోపాలి. చేతివ్రేళ్లతో కుడి మోకాలుకు దగ్గరలో నున్న ఎడమకాలి పాటనవ్రేలిని పట్టుకొనాలి. ఎడమ చేతిని నడుముకు వెనుకగా రానిచ్చి కుడికాలి తొడను పట్టుకొనుటకు ప్రయత్నించాలి. ఈ సంస్థితిలో సర్వికల్ వెన్నుపూసలు తప్ప, అన్ని వెన్నుపూసలు ఎడమకు వంచబడాలి. ఇప్పుడు మెడను ఎడమభుజానికి సమానంగా ఉండేలాను పూర్తిగా ఎడమవైపునకు వంచాలి. విద్యార్థిగడ్డము నిటారుగానే ఉండాలి; ఎదురొమ్మును వంచకూడదు. ఇలాగే కుడివైపు వెన్నుముకూడా వంచ ప్రయత్నించాలి. ఇలా వ్యతిరేకమైన విరుపులు (అపోజిట్ ట్విస్టును) వివిధ వెన్నుపూసలను కదల్చి ఆరోగ్యవంతముగా ఉంచును.

ప్రొఫెసర్ డి. రాజగోపాల్

ప్రారంభకుడు ఊచ్ఛ్వాస నిశ్వాసములను అరికట్టుట మంచిది. కండరములశక్తిని కొంత, ఈ ఆసనమును వేయుటలో వినియోగించాలి. ఊపిరిని బిగబట్టుటతో ఈ కండరాల శక్తిని బిగబట్టవచ్చును. సాధన చేసినకొద్దీ కండరాలశక్తిని వినియోగించవలసిన అవసరము ఉండదు. అప్పుడు ఉచ్ఛ్వాస నిశ్వాసములు సాధారణముగా జరగనీయవచ్చును.

నిబంధనలు

ప్రథమములో 10 సెకన్లతో ప్రారంభించి వారమునకు 15 సెకన్ల చొప్పున హెచ్చిస్తూ 2 నిముషాలవరకు ఈఆసనాన్ని అభ్యసించవచ్చును.

పొట్టకండరాలు బలహీనముగా ఉన్నవారు, హృదయదౌర్బల్యము, ఎబ్డామినల్ విసర, కండ్లమొక్క కేశనాళములు బలహీనతకలవారు అనుభవశాలుల సలహాపొందనిదే అభ్యసించరాదు.

ఫలితాలు

జీర్ణావయవాలకు మంచిరక్తము బాగా సరఫరా అగును. తద్వారా అవి ఆరోగ్యవంతమై, బాగా పనిచేయును. విద్యార్థి మోచేతులు నాభిస్థానమునకు ప్రక్కలఉన్న మలాశయమును వత్తిడికలిగించుటచే, మలాశయసలనము సహజంగా లేనివారలకుకూడా మలము బైటికి నెట్టివేయుటకు వినియోగపడును.

శాక్యాంకు, సిగ్మాయిడికు మంచి వత్తిడి కలిగించి మలమును బైటకు త్రోయుటకు ఉపయోగపడును. ముప్పరిదియొక్క వెన్నుపూసనరములకు మంచి రక్తప్రసరణ జరుగును. కండలినీశక్తిని మేల్కొలుపును. పశ్చిమోత్తానాసనముకు సహాయకారిగా ఉండును.

మయూరాసనము

ఈ యాసనములో విద్యార్థి శరీరము పింఛము విప్పిన నెమలిని పోలి ఉంటుంది. కాబట్టి దీనికి మయూరాసన మని పేరు వచ్చింది.

విద్యార్థి ఆసనముమీద మోకాళ్ల తండవేసి, మోచేతుల రెంటిని కలిపి పొట్టక్రింద పెట్టి, అరచేతులను మణికట్లవద్ద వంచి, చిటికెనవ్రేళ్ల రెంటిని ఆనించి ఉంచి భూమిమీద ఆనించాలి.

పొట్టకు ఆధారముగా ఉన్న ముంజేతులను కొంచెము ముందుకు వంచి శరీరాన్నంతా నేలకు సమాంతరరేఖలాగా తిన్నగా మోచేతులమీద నిలిపి, తలను పైకి ఎత్తాలి.

రోజుకు ఒక్కొక్కవైపునకు ఒక్కొక్క విరుపుచొప్పున వేయాలి. ప్రారంభములో ఒక్కొక్క విరుపు 5 సెకనులతో ప్రారంభించి వారము ఐదుసెకన్లు హెచ్చిస్తూ ఒక నిమిషమువరకు చేయవచ్చును.

ఫలితాలు

సర్వాంగాసనము, పశ్చిమోత్తానాసనము హలాసనములలో వెన్నెముక ముందుకు వంచబడును. భుజంగ, శలభ, ధనురాసనము, యత్యాద్యాత్యాసనములలో వెన్నెముక వెనుకకు వంచబడును. అర్ధమత్స్యేంద్రాసనములో వెన్నెముక ప్రక్కలకు వంచబడుతుంది. వెన్నెముక ఈ వివిధమైన విరుపుల ద్వారా మంచి చలనముగలదై ఉత్తమైన ఆరోగ్యాన్ని కలిగియుంటుంది. మలబద్ధము, అజీర్ణము మానిపోవును. కాలేయము, స్లీహం యొక్క ఉబ్బురోగాన్ని పోగొట్టును. సరిగా పనిచేయలేని ముక్కలుచే బాగా పనిచేయించును. జఠరాగ్నిని వృద్ధిపర్చుటచే జీర్ణశక్తి బాగాఉండును. చంద్రనాడికి చలనము కలిగించుటచే రేచక, పూరకములకు అనుగుణ్యముగా నుండును. చంద్రనాడి అమృతసంబంధమైన ద్రవమును ఊరించును. ఆ ద్రవమును అన్నాశయములో కలవకుండునట్లు చేయుటకు ఈ ఆసనము ఉపయోగపడును. వెన్నుపూసలు మంచి ఎలాస్టిక్‌గా ఉంచును. లూంబ్రాకండరాలపైన ఉన్న నీపుకండరాలలో ఉన్న నాతినొప్పులను కనుమర్చును. వెన్నుపూసలలో ఏవైనా స్థానము తప్పి ఉన్నవాటిని సరియైన సంస్థితిలో ఉంచును.

ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికివినియోగపడునో మీకు తెలియునా?

వీర్యనష్టము, అకాలయులోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, నుండెనొప్పి, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తినొందుడు 32 మాత్రల డబ్బీ ఖరీదు రు 1/4-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కుగోడ్డు, బెజవాడ. నీలం & కో, మైకోరోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యన్. శర్మ, రాజమహేంద్రవరము.

THE PEOPLES INS. CO., Ltd.,
Madras Branch:—30. Moore St.,
G. T., Madras.
మద్రాసు బ్రాంచి: 30, మూర్ స్ట్రీట్,
జి. టి., మదరాసు.
మా తాలూకు రోజుకు ఒకఅణా పాలిసీలను అమ్మి మీరు సులభంగా డబ్బు సంపాదింపవచ్చును. ఇంతవరకు 30,000 పాలిసీలకు పైగా అమ్ముడుపోయినవి. బాగా పనిచేయువారికి జీతం, కమీషన్ రెండూ యివ్వబడును. వివరములకు నేడే మేనేజరుపేర వ్రాసి తెలిసికొనుడు.

కాలిజోళ్ల
కంట్రోలు
వుత్తరువు 1944

నిలవలో వున్న సరుకును 1944 అక్టోబరు 31 వ తేదీవరకు మాత్రం గరిష్ఠధరలకు మించిన ధరలకు సరుకు అమ్ముకోవచ్చునని వారిదోళ్ల వ్యాపారస్థులకు అదుజ్ఞ యివ్వబడింది.

స్లిప్పర్సు, బాటా రంపెపీల టోర్లమినహా, కంట్రోలులో లేని ధరలకు రెట్టింపబడిన నిలవ సరుకును మాత్రమే ఇది వర్తిస్తుందని గ్రాహకులు గుర్తుంచుకొనవలెను.

కొత్త వారిదోళ్ల గరిష్ఠధరలకు లోబడిన ముద్రకొట్టబడి వుంటాయి. డబ్బు యివ్వేముందు వాటిని చూచుకోవలెను చూడండి.

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్, హ్యూమన్ రిలేషన్స్, కాబారి ప్రచురణ.

AAA 1379

CONTROL

ఆత్రేయాశ్రమ గ్రంథమాల, అనంతపురము.

డాక్టరు చిలుకూరి నారాయణరావుగారి అమూల్య గ్రంథములు.
సొమ్ము ముందుగాపంపితే పోస్టేజి లేదు.

పరాను షరీపు	.... రు 4	Songs of Tyagaraja with Originals in English, script and prose - poetical translation in English Highly appreciated throughout India and abroad. Rs. 2.	నాటకములు
అశోకుని ధర్మశాసనములు	రు 2		అశ్వత్థామ (సంస్కృతము) అ 8
సంస్కృత తోడోస్తులు	.... రు 1		అంబ (మొంటిశిఖండి) .... అ 8
ఉపనిషత్తులు	.... అ 6		అశ్వత్థామ .... అ 6
ఉమార్ఖయాం: రుబాయదు	అ 8		అచ్చి (కాపు వలపు) .... అ 6
ముసలమ్మ (ఒక వీర కావ్యము)	అ 1		చెంచి (హాస్యము) .... అ 4
			నాటక నాటకము .... అ 4
			నందుడు (మూలభత్తుడు) .... అ 4

దేహమునకున్ను మెదడునకున్ను బలము నిచ్చునది

జండు వారి చంద్రప్రభ మాత్రలు

ఉష్ణకాలములో కలుగు అధికమైన వేడి, ప్రమేహం, ప్రదర వ్యాధులు, మూత్రవ్యాధులు, అన్నియు ఈమాత్రలు సేవించిన తోడనే గుణపడుట నిశ్చయము. ఎటువంటి మూత్రసంబంధమైన వ్యాధియు నయమగును. ధర 1-కి 1-5-0. తపాలు ఖర్చులు వేరు.

సూచన:—మా యొక్క సలహాయిచ్చు వైద్యులు:
డాక్టరు రమణికలాల్ దేశాయి, L. I. M.

ప్రతిదినము ఉదయము 8 ఘంటలు మొదలు 11 ఘంటల వరకును. సాయంత్రము 4 ఘంటలు మొదలు 7 ఘంటలవరకు రోగులకు ఉచితముగ సలహా యివ్వబడును.

ZANDU

మద్రాసు ఏజంట్లు:—దామోదర్ & కంపెని, 113 సైనియప్పనాయక వీధి, పి. టి.



మా రబ్బరు వస్తువులు

రబ్బరు గుడ్డ
వేడినీళ్ల సంచులు
మంచుగడ్డ సంచులు...
గాలి తడగలు
గాలిచుట్టలు, కూపనులు
సర్జికల్ తొడుగులు
వగైరా.



మంచుగడ్డ సంచి. వేడినీళ్ల సంచి.

మా డక్ బాక్
వాటర్ ప్రూఫుల మాదిరి
నాణ్యతనములో సాటిలేనివి.
బెంగాల్ వాటర్ ప్రూఫ్ వర్క్స్ (1940) లి॥
ఫ్యాక్టరీ & హెడ్ ఆఫీసు:—పనిహాటి, 24 పరగణాలు, (బెంగాల్)
కలకత్తా :: నాగపూర్ :: బొంబాయి.

గ్రంథపరిచయం

కథలు - గాథలు

[శ్రీ దిగవల్లి వేంకట శివరావు- ప్రతులకు పి. ఆర్. అండు సన్సు, గవర్నరుపేట, బెజవాడకు వ్రాయాలి. ధర రూపాయి పావలా.]

ఆంధ్ర పత్రిక ఆదివారం సంచికలో చాలాకాలంనుంచీ వస్తున్న కథలు-గాథలు అనేవి ఆంధ్ర ప్రజానీకానికి బహు సుపరిచితాలు. ఈ కథలు-గాథలు అనే శిల్పికకింద భారతీయ ప్రజాజీవనానికీ, భారతదేశచరిత్రకూ సంబంధించిన ఎన్నో విషయాలను సరించి శ్రీ శివరావుగారు వ్రాస్తున్నారు. 'చరిత్రాధారముగాని, గ్రంథప్రమాణము గానిలేని అంశ మిందులో ఒక్కటైనా లేదు' అని శ్రీ శివరావుగారు మరీ నొక్కి చెప్పుచున్నారు. నిజమా, కల్పనా అనేట్టుగా వుండే అనేక సంగతులను తీసి వారు వ్రాస్తున్నారు. అట్టివి అప్పుడప్పుడు 'భారతి' పత్రికలోనూ వ్రాస్తున్నారు. వాటిలోనుంచి కొన్నింటిని ఇప్పుడు ప్రకృతగ్రంథముగా ప్రకటించినారు.

చిలకసముద్రంకలెక్టరు, జిల్లా శిరస్తాదారు, చక్రవర్తికి శిక్ష విధించిన దివానులు, తురకల దశావతారములు, జగద్గురు తత్త్వబోధకస్వామి; సీతారాములశాపం, మన ముసల్మానులు భారతీయులుకారా?, చెన్నపట్నం గవర్నరు దుర్గతి, కాశీ మశీదులో శివలింగం, వాకిటి కావలి తిమ్మన, కందనూరు నవాబు రాజరికం, మంగలి కొండోజీ, నూజీవీటి వ్యవహారం, అనే శీర్షికలు గలబహు రసవంతము లయిన వ్యాసము లీ గ్రంథములో ఉన్నవి.

'రాళ్లు దేవుళ్లయిన రాసులు మింగవా?' అని మన మేమన్నాతా ఆక్షేపించాడు. కాని, రాసుల్నేమిటి, రాజ్యాలనే మింగిన వజ్రం కథ, మహమ్మదుగారి చిన్న భార్య అయిన అయేషా, కూతురయిన ఫాతిమాల కలహాలు షియా-సున్నీలనే కులాలుగా చీల్చిన మహమ్మదీయమతకథ చదివినప్పుడు మనస్సు విద్యాసంచయంవల్ల పరవశము కాక మానదు.

ఈ గ్రంథంలోని విషయాలు అనేక విధములుగా బహు గొప్పవి, ప్రజానీకమునకు తెలియనివిన్నీ.

మన తెలుగు భాష ఉత్తమ విద్యాద్వారం కాకపోటంచేతనూ, ఉత్తమ విద్యాద్వారం అయిన భాషలోని ఆమోఘ సంపదను ఎప్పటికప్పుడు మనం దినమతీ చేసుకోక-అవసరానికి సరిపోయేదానితో తృప్తిపడి రోజులు వెళ్లదీసుకోడం వల్లనూ, ప్రజ ఏనాడూ రు బాషీలను ఆశ్రయించవలసి వస్తున్నది. పరాయి ఉత్తమవిద్యాద్వారభాషలు రాని, ఏ ప్రతిభాశాలిన్నీ ఎప్పుడూ ఇబ్బంది పడుతూనే ఉన్నాడు. ఇట్టి ఇబ్బందుల్ని కూకటి వేళ్లతో పెల్లగిస్తేనే గాని, మనం సంపన్నులము కాలేము.

మరొకటి—

మన చరిత్రను తిరిగి మరొక ఆకర్షవంతమైన పద్ధతిని ప్రజలకు చెప్పవలసిన పరిస్థితులు ఏర్పడినవి. అందుకుగాను, నిజమైన చరిత్ర-పాఠం పుస్తకాల్లోకి ఎక్కినదికాదు-ఆధారాలతో ప్రమాణాలతో సాధించుకున్న చరిత్రను మనం మన జాతికి, పసిబిడ్డ బాలాదికి సుబోధము చేయవలసి యున్నది. అందుకు ఇలాంటి గ్రంథాలు అవసరము.

శ్రీ శివరావుగారు, ఈస్టిండియా కంపెనీనాటి మన చరిత్రకు మనలో ప్రామాణికులుగా ఎన్నతగినవారు.

శ్రీ శివరావుగారి ఈ కథలు - గాథలు-గ్రంథం ప్రతి తెనుగువాడూ జీర్ణం చేసుకోవలసినదిగా కనబడుతోంది. —జ. రు.

* * *

సంఖ్యాజ్యోతిషము: శ్రీ నుపాంద్ర బాడ వీరగణపతిశాస్త్రిగారు. టీచర్ ఫ్రంటి గవర్నమెంటు స్కూలు, యానాం. ధర రూపాయి.

సంఖ్యా జ్యోతిషాన్ని సరించిన గ్రంథాలు మన భాషలో చాలా తక్కువగా ఉన్నాయి. ఈ శాస్త్రం మీద ఆధారపడక పోయినా, ఈ శాస్త్రానికి ప్రాముఖ్యము ఇచ్చేవారూ, అదరాభిమానాలు చూపేవారూ చాలామంది ఉన్నారు. శ్రీ శాస్త్రిగారు బహుసూక్ష్మమైన వివరములతో ప్రతివారికీ తెలిసేలాగున ఈ గ్రంథాన్ని రచించారు. సంఖ్యా శాస్త్ర ప్రియులను ఆకర్షించేది ఈ గ్రంథం.

ఆమె కీళ్లవాతానికి గురియైనది

కృష్ణన్‌తో అమోఘమైన గుణాన్ని పొందింది

కీళ్లవాతానికి చికిత్స అశ్రద్ధచేస్తే, యీ భయంకర వ్యాధికి శరీరం గురికావడం సంభవిస్తుంది. ఈ దిగువ జాబునువ్రాసిన ఆమెకు ఇదే సంభవించింది:—

"కృష్ణన్ సాల్ట్సు ద్వారా నేను పొందిన అమోఘమైన గుణాన్ని మీకు తెలుపకుండా యింకా ఒకరోజుకూడా గడపలేను. నాకు కాళ్లు, చేతులు, ముఖ్యంగా మోకాళ్లలో, కీళ్లవాతంతో దారుణంగా బాధపడ్డాను. నా దురదృష్టంవల్ల దాన్ని అశ్రద్ధచేశాను. అది క్రమేణ ముదిరిపోయినది. మందు పుచ్చుకుంటూ, పత్యంచేసినా తగ్గలేదు. అప్పుడు మీ ప్రకటనలను చూచి ఒక కృష్ణన్ సీసాను తెప్పించుకున్నాను. మీరు వ్రాసిన ప్రకారం దాన్ని కొద్ది రోజులు సేవించేసరికి, బాధ క్రమేణ తగ్గిపోయింది. అయినప్పటికీ కృష్ణన్ యింకా పుచ్చుకుంటూనే వున్నాను. నాకు, కొన్ని వారాలనుంచి కీళ్లవాతపు సూచనలుకూడ లేవు" ఎల్. డబ్లియు. పతి.

కీళ్లవాతం కృష్ణన్ సాల్ట్సుయొక్క శక్తిని అతిక్రమించలేదు. మీరు కృష్ణన్ సేవించేటప్పుడు ఈ బాధలకు మూలకారణమైన, సూదిమొనలాంటి యూరిక్ ఆమ్లము అణువులు, హానిరహితమైన ద్రవంగామారి, మీ శరీరంలోంచి శుభ్రపర్చబడును. అంతేగాక కృష్ణన్‌సాల్ట్సు లివరు, మూత్రపిండము, పేగులకు చురుకు గలిగించును.

అన్ని స్టోరులలోను, కెమిస్టులవద్ద, బజారులలోను లభించును. Kruschen.

No. 4

ఎల్లప్పుడు
ఆర్. సి. మిస్కీ యింగువ
వాడుడు. అది యింగువలలో శ్రేష్ఠమైనది.
తీర్థజోశమును చక్కపరచి రక్తమును వృద్ధిచేయును.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram: "Santha" Trichinopoly

ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు రిజిస్టర్డు

నెం. 61228 నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పాను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.
బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాపు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

వేలము నోటీసు

ఫారెస్టు డిపార్టుమెంటు-బస్తర్ స్టేటు

బస్తర్ స్టేటు దక్షిణ భాగములోని కూపులు, చెట్లు, డిపార్టుమెంటు ద్వారా పనిచేయించబడిన కలపయున్ను 20-11-44 తేదీని బస్తర్ స్టేటులోని కుంటగ్రామములో పగలు ఒంటిఘంటకు వేలం వేయబడును. ఈ విషయమై వివరములు కావలసియున్నచో క్రింది అడ్రసువారికి వ్రాసిన తెలియగలవు.

చీఫ్ ఫారెస్టు ఆఫీసరు,
బస్తర్ స్టేటు (పోస్టు జగ్దల్‌పూర్)

కావలెను

అనకాపల్లి, మునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులోని విద్యార్థులకు వేనుపని (Rattan Work Instructor) నేర్పుటకు 20-1/2-24-2/2-30 స్కేలులో G. O. నెం 1714 రు తే 27—7—39 ది ననుసరించి కావలెను.

యోగ్యతలు, వయస్సు, కులము, వారి దరఖాస్తులలో వ్రాసి యీ ఆఫీసుకు తే 10-11-44 దీ లోగా పంపవలెను.

మున్సిపల్ ఆఫీసు, అనకాపల్లి, ది 20-10-44. | జే. మోహన్ రావు, కమీషనరు.

మిల్లు అమ్మకము

బెజవాడ తాలూకా కొండపల్లి గ్రామములో శ్రీ రాధాకృష్ణ రైస్ అండ్ గ్రౌండ్‌నట్ ఆయిల్ మిల్సు 11-11-44 తేదిన మిల్లు ఆవరణయందు ఉదయం 11 గంటలనుండి వేలం వేయబడును. మిల్లు ఆవరణ 3000 చతురపు గజముల స్థలము, దీనిలోని డోరియా రేకు షెడ్లు, 12 హార్సు పవరు డబుల్ సిలెండర్ పోర్టబుల్ స్టీమ్ ఇంజెన్, (మార్షల్ కంపెనీ) 14 హార్సు పవర్ లోకో టైపు బాయిలర్ (మార్షల్ కంపెనీ, 19-10-44 తేదిన ఇన్స్పెక్షన్ అయినది), 32/30 హార్సు పవర్ క్రాస్లీ కోల్డు స్టార్టింగ్ ఆయిల్ ఇంజను (అన్నీ మంచి ఆర్డరులో యున్నవి.) 2 డిశార్టికేటర్లు, 11 గానుగలు, 5 నూనె టాంకులు, 1 ఫిల్టర్ ప్రెస్, 1 డైనమో, ఆర్డరులో లేనటువంటి రైసు మిల్లు, యితర మెషినరీ, ఫర్నిచర్ సామానులు వేలం వేయబడును. ఇతర వివరములకు శ్రీ శానం నారాయణమూర్తి, ఏలూరునకు గాని, దేశపిరభద్రయ్య, బెజవాడకు గాని వ్రాసి తెలిసికొనవచ్చును.

నోటీసులు

నా పెద్దకుమారుడు గారపాటి శ్రీ రామశాస్త్రి అను కుఱ్ఱవాడు కొంతకాలమునుంచి దుస్సాంగత్యము చేస్తూ రిజాలుగా తిరుగుతూ యున్నాడు. అతని వాటా ఆస్తి సంతానమునకు చెందజేస్తూ సెటిల్‌మెంటు చేసినాడు. జాయంటు కుటుంబ నిర్వహణలో అతనికి ఎన్నడూ ఏలాటి పెత్తనమున్నూ లేదు. అతనికి ఏ విధముగాను ఋణములు యివ్వకూడదు. ఇచ్చినను, ఇచ్చి యుండినను, అట్టి అవ్యక్తమైన ఋణములు కుటుంబాస్తుల పైన బైండుచేయ నేరవు అని యిందుమూలముగా అందరికీ తెలియచేయడమయినది.

గారపాటి వెంకయ్య,
పెదపాడు శివారు నాయుడుగూడెం,
ఏలూరుతాలూకా.

తెనాలి డి॥ ము॥ కోర్టులో
O. S. 159/1941, యి. పి. 194/1944.

వాది:—కిడాంబి వెంకటవరదాచార్యులు,
ప్రతివాదులు:—1. చల్లా చిన్నపరెడ్డిసమారుడు కోటిరెడ్డి, పాతరెడ్డిపాలెం. 2. నరిశెట్టి జయన్నగారి యిన్నయ్యకుమారుడు గోరయ్య, పాతరెడ్డిపాలెం. ప్రస్తుతం నైజాంయిలాకా తిరాయునిపాడు.

ఈ నెంబరు డిక్రీ పెండ్యాలు జాబులా తాకట్టు ఆస్తిని అమ్ము తీసుకొనినిరాగా 1, 2 ప్రతివాదులు వేలంనోటీసులు నిమిత్తం 10-11-44 తేదీకి వాయిదా వేసినారు. గనుక సదరు తేదీన వుదయం 10 గంటలకు సదరు కోర్టువారియెదుట హాజరై సదరు 1, 2 ప్రతివాదులకుగల ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనిచో వానిపరోక్షమందు తీర్మానించబడును.

తెనాలి, 24-10-44. } కిళాంబి కృష్ణావతారం, డిక్రీహోల్డరు వకీలు.

పశువైద్యము

శ్రీ అభినవ ధన్వంతరి డాక్టర్ యేజెళ్ల శ్రీరాములు చౌదరిగారు నవంబరు మొదటి వారములో న్యూ ఢిల్లీలో జరుగు ఇంపీరియల్ ఎగ్రికల్చరల్ రిసర్చిలైవ్ స్టాకు కమిటీ మీటింగుకు వెళ్లుచురుగాన ఇదివరకు పశువైద్యాచార్యులకు పంపిన సర్క్యులర్ ప్రకారం తీర్మానాలు కొన్ని వచ్చినవి, ఇంకను పంప దలచువారు ఈ నెలాఖరు లోగా పంప వలెను.

విద్యాపీఠ కార్యదర్శి.

గంటల పంచాంగం

తారణ నం॥ కార్తిక శు॥ త్రయో॥
1944 నం॥ అక్టోబరు 29 ఆదివారం
అ॥ త్ర రా 12 51 ఉ॥ భా॥ రా 9-19
వర్జ్యం ఉ 7-57 మొ 2-26 కు.
శు॥ చతుర్దశి అక్టోబరు 30 సోమవారం
సో॥ చతు రా 10-29 రే రా 7-41 వర్జ్యం ఉ 8-30 ము 10-0 కు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు, దానొరులకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

1944-వసం॥ అక్టోబరు నెల 29-వ తేది ఆదివారము

చర్చిల్ ఉపన్యాసము

మాస్కో సంభాషణలగురించి ప్రధాని చర్చిలు పార్లమెంటుకు చెప్పిన కథనము, 21 వ తేదీన మాస్కోలో వెలువడిన అధికారప్రకటన కన్న ఎక్కువ విశేషములు తెలియచేయ లేదు. పోలిషు నమస్య పరిష్కారము కాక యథారీతిగనేయు నన్నది. క్విబెక్ సమావేశానంతరము పార్లమెంటులో చేసిన ప్రసంగమునందు రషియను సేనలు పోలిషు విముక్తికి కారకులవుటవలన రషియా కోరిన పోలిషుప్రదేశములను ఇచ్చుటకు బ్రిటను అంగీకరించుటకు సిద్ధముగా యుండెనని తెలిపెను. లండనులోని పోలిషు ప్రభుత్వమునకు, రషియాకు ఏకీభావము కుదుర్చుటకు ప్రధాని చర్చిలు, మాస్కోలో చేసిన ప్రయత్నములు ఎక్కువ ఫలించినట్లులేదు. అంతేకాక పోలిషు సరిహద్దు విషయములో స్టాలిను మరతులకు బ్రిటిషుప్రధాని లొంగిపోయినట్లున్నది. లేనియెడల మాస్కోసంభాషణలు పూర్తి అయిన వెనువెంటనే రషియా, ఆ సరాతో వ్యవహరించుచున్న లుబ్లిన్‌లోని పోలిషు జాతి విముక్తి సంఘముయొక్క రాయబారి లండనులో నియమింపబడడు. కాబట్టి లండనులోని పోలిషు ప్రభుత్వము తన కార్యసాఫల్యమునకు బ్రిటను మొదలైన మిత్ర రాజ్యములవైపు దృష్టినిగుడ్పక, ఏదో విధముగా రష్యాతో నే వ్యవహారము కుదుర్చుకొనవలసిన అవసర మేర్పడినది. లేకపోయిన చర్చిలుగారు పోలెండునుగురించి తమ ప్రసంగమున ఈ క్రిందివిధముగా చెప్పియుండరు. "నేను మార్షల్ స్టాలినుతో అనేక సార్లు ముచ్చటించాను. దీన్నిగురించి మరితర విషయాలను గురించి విదేశాంగమంత్రి ఈడెను గారు మాలటావుగారితో ప్రతిరోజూ చర్చించుతూ ఉండేవారు. రెండు మూడుసార్లు మేము నలుగురము మరెవరు లేకుండా కలిసి మాట్లాడితిమి. ఈసమస్య పరిష్కరింపగలిగితి మని నేను చెప్పగలిగియుంటే బాగుండేది. ఇది ప్రయత్నలోపంవల్ల ఏమీ కాదు. అయినప్పటికీ కూడా చాలావరకు దగ్గరకు చేరుకున్నామనే నా అభిప్రాయము. మికోలెజెక్ గారు త్వరలో తిరిగి మాస్కోకు వెళుతారని ఆశిస్తున్నాను. పోలెండు గడ్డ మీద పోలిషు ప్రభుత్వస్థాపనకు వీలయినట్లుగా ఆయన అక్కడ ఏర్పాటు చేసికొని రాలేకపోయినట్లయితే పోలెండు శ్రేయస్సును కోరేవారందరికి తీరనిఆశాభంగం కలుగుతుంది." ప్రధాని చర్చిలు సాధించలేనిది మికోలెజెక్ సాధించగలడనుకోటం హాస్యాస్పదం. కాబట్టి పోలెండు విషయంలో స్టాలిన్ కోరినది అతనికి లభించినది. యుద్ధారంభంనుంచి పోలెండు బ్రిటను సహచరులు, మిత్రులు. మొదట రష్యా జర్మనీతో కొంత పోలిషు ప్రదేశాన్ని పంచుకొన్నది. అపుడు రష్యా ఆక్రమించుకున్న భాగమును తిరిగి ఇప్పించవలెనని బ్రిటను అనుకోలేదా? ఏమి అనుకొన్నా, ఇపుడు రష్యా ప్రధాన మిత్రరాజ్యములలో ఒకటి కాబట్టి పోలెండు విషయమై బాధ్యతను రష్యాకి వదలిపెట్టివేసినదన్నమాట.

వెనుక ప్రధాని చర్చిల్ చెప్పినట్లు రష్యా విముక్తి చేసినది కనుక పోలెండు విషయమున రష్యా మాట నెగ్గవలెనని నట్లయిన, రేపు ఏదో విధముగా జపాను మీదకూడా రష్యా యుద్ధము ప్రకటించి మంచూరియా మొదలైన ప్రదేశములను జపాను ఆక్రమణనుండి విముక్తిచేసిన ఆ ప్రాంతములుకూడ రష్యాకు అప్పచెప్పవలసినదే కదా? ఈవాదము కొంత అతిశయోక్తిగాను, విపరీతముగాను కనుపడవచ్చును. కాని బాల్కను రాజ్యముల విషయములో బ్రిటను, రష్యాలకు కుదిరిన అంగీకారము పోలిషు సమస్య విషయమున ఎందుకు కుదురలేదని అడుగుట సహజము. అసలు న్యాయమునకు మెడిటరేనియను సముద్రమును అంటియున్న బాల్కను దేశములలో బ్రిటనుకు అనేకవిధములుగా ప్రయోజనమున్నది. మాస్కో సంభాషణలు జరుగుచున్నపుడు గ్రీసులో మిత్ర సేనలు ప్రవేశించుట ప్రాముఖ్యమైన విషయముగా ఎంచబడెను. రషియాకుకూడ బాల్కనుప్రాంతములలో ప్రయోజనమున్నది. దీని ననుసరించే కాబోలు బల్గేరియాలోని 20 మంది అమెరికను, బ్రిటిషుసైనిక ప్రముఖులను సోవియటు సైనిక అధికారులు బయటకంపివేసిరి. రష్యా ఇంత అఘాయిత్యమైన పని చేసినప్పటికీ మిత్రరాజ్యములు కిక్కురు మనలేదు. ఇంతవరకు బల్గేరియాతో యుద్ధవిరామ సంధిచేసికొన లేదని మొన్న రిచర్డులాగారు పార్లమెంటులో చెప్పిరి. ఇంత క్లిష్టపరిస్థితులు వచ్చినప్పటికీకూడ బాల్కనుల విషయమై రష్యాకు, బ్రిటనుకు అంగీకారము వచ్చినా, పోలెండు విషయమున అంగీకారము కుదురక పోవుట విచిత్రముగ కనుపడకపోదు. పోలెండు విషయమున లొంగినగాని, బాల్కనుల విషయమున అంగీకారము కుదురని పరిస్థితు లేర్పడినవేమో? బ్రిటనుకు, రషియాకు అంగీకారము కుదిరినది కాబట్టి అమెరికా కూడ వాటితో ఏకీభవింపవచ్చును. మాస్కో సంభాషణలు క్వెబెక్ సంభాషణల ఫలితమని, అందువల్ల ఇక్కడ కుదిరిన అంగీకారముయొక్క అంత్యనిర్ణయములు, అమెరికా, బ్రిటను రష్యా అధిపతులు సమావేశమయ్యేవరకు జరుగవని చర్చిల్‌గారు చెప్పిరి. అమెరికను అధ్యక్షుని ఎన్నిక అయ్యేవరకు ఈ సమావేశము జరుగకపోవచ్చును. అన్ని విషయములలోనూ తమకు మాత్రము అంగీకారము కుదిరినదని ప్రధాన మిత్రరాజ్యములు మూడుప్రకటించుటవల్ల లాభము లేదు. అక్షరాజ్యముల ఆక్రమణనుండి ఆయాదేశముల తొలగించి ఏ మిత్రరాజ్యసేనలైనా అక్కడ స్థిరపడిన తరువాత వారవలంబించపోవువిధాన మేమిటో, అక్కడి పరిపాలన విషయమున తాత్కాలికముగానూ, యుద్ధానంతరము వారు అవలంబించదలచిన పద్ధతి ఏమిటో తెలియజేయుచు, ఈ మూడు రాజ్యములు సమష్టిగా ప్రకటన చేయుటవసరము. "వివిధ పరిస్థితులు గల, అమెరికా, బ్రిటను, రషియాలకు వివిధమైన అభిప్రాయము లుండవని అనుకోకూడదు" అని చర్చిలుగారె పైవిషయమును గూర్చి చెప్పిరి. అందువల్లనే ఈ ప్రకటన మరీ అవసరము. తమ సామ్రాజ్యము చెక్కుచెదరకుండా ఉన్నంత వరకు సిద్ధాంతములతో పని లేకుండా, ఎవరు కోరినది వారికి ఇచ్చుటకు చర్చిలుగారికి అభ్యంతరము లేనట్లున్నది.

'ఆంధ్రహం'

ఈ కొసనుంచి ఆ కొసవరకు ఆంధ్రదేశం యావత్తు రెండుకోట్ల ముక్తకంఠాలతో 'రాష్ట్రం కావాలి, రాష్ట్రం కావాలి' అని ఎలుగెత్తిచాటింది. 'ఆంధ్రోహం' అన్న గర్జన దశదిశల మారుమోగింది. సాగరులు, రాయలసీమ వారు ఒకరినిమించి వొకరు ఆంధ్ర రాష్ట్రధీక్షాదినోత్సవాలలో అహమహమికతో పాల్గొన్నారు. తెలుగుగడ్డపై బుట్టి, తెలుగు మాతృభాషగా గల వారిలో రాష్ట్రమక్కరలేదనే నామకుడొక్కడైనాలేడని సంశయాత్మకులందరకు స్పష్టమైంది. చెడునుంచి మంచి జనించడం అసంభవం కాదు. ఆంధ్రరాష్ట్రం విషయమై పాలకులు ప్రదర్శించిన విపరీత వైఖరి ఈ విధంగా ఆంధ్రులకు ఔపకారికమైంది.

దీక్షాదినోత్సవాలలో ఆంధ్రులు చూపిన ఉత్సాహాన్నీ, ఐకమత్యాన్నీ సడలనీక, నిర్మాణాత్మకమైన కార్యరూపంలో ప్రకటింపజేయడం చాలా అవసరం. రాష్ట్రం ఏర్పడేలోపుగా ఆంధ్రులు నిర్వర్తించవలసిన విధులు అనేకం వున్నవి. వాటిని ఏమరక, కర్తవ్యపాలనలో అప్రమత్తులై చరించవలెనని కోరుతున్నాము.

రాష్ట్రవాంఛతోబాటు, ఆంధ్రభూమిలో లభించిన శిల్పాలను, ఆంధ్రదేశంనుంచి కదల్చరాదని వివిధ సభల ద్వారా ఆంధ్రులు ప్రకటించిన మనోనిశ్చయం అధికారుల దృష్టికి అందిందని నమ్ముతున్నాము. ఇంతటనైనా, నాగార్జునకొండ శిల్పాలను అన్య రాష్ట్రాలకుమార్చేప్రయత్నాన్ని ప్రభుత్వంవారు విరమించుకుంటారని మా విశ్వాసం. ఆంధ్రదేశాని కొక కేంద్రవస్తు ప్రదర్శనశాల అవసర మని మేమిదివరలో అనేకమారులు సూచించివున్నాము. ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయరాగారికి ఆచార్యరంగాగారుచేసిన సూచన సమయోచితమైనది. ఆంధ్రమహాసభాధ్యక్షులు ఈ నదుద్యమానికి పూనుకుంటా రనీ, వదాన్యులగు ఆంధ్రులందరూ ఇందుకు సాయపడతా రనీ ఆశిస్తున్నాము.

విశాఖపట్నం వరంగలు రైలుమార్గము

న్యూఢిల్లీ, అక్టోబరు 27: విశాఖపట్నమునుండి వరంగలుకు రైలుమార్గమును నిర్మింపవైజాంప్రభుత్వమువారు ఆలోచనలు సలుపుచున్నారని తెలియుచున్నది. ఈ రైలుమార్గమునేర్పడిన బొంబాయినుండివిశాఖపట్నమునకు సరాసరి రాకపోకల సౌకర్యం ఏర్పడును. నైజాంరాష్ట్రపు యెగుమతులు దిగుమతులకు రేవు సౌకర్యం కలుగజేసికొనుటకు నైజాం ప్రభుత్వమువారి విషయమై పట్టుదల చూపుచున్నారు.

గాంధిజీ ప్రకటన

1 వ పేజీ తరువాయి

లలో పనిచేస్తున్నవాళ్లు. ఇక్కడ చాలా జాగ్రత్తగా, బుద్ధి వుపయోగించి, పని చెయ్యాలి. ఇది ఇక్కడ అవకాశం బట్టి మిత్రమైందికూడా. రాజకీయ పేత్తలు వారిష్టము వచ్చినట్లు వీరిని వినియోగించుకుంటూ వుంటారు.

కార్మికాభ్యుదయం

ప్రజాసేవకులు పట్లు వాసాల్లు మరగటం వల్ల వారిబుద్ధి ఎంతసేపూ కార్మికులపైపుకే మొగ్గుకుందిగాని కర్షకులపైపు మళ్లదు. కార్మికుల జీవిత ప్రమాణం అల్పమైన స్థితికి తేలటం మన కార్యక్రమంలో ఒకభాగం. అందువల్ల కార్మికుని మానసికంగానూ, నైతికంగానూ అభ్యున్నత పథానికి తేలటం కార్మికశ్రేయోభిలాషులపని గావాలి. నా కాయుష్యం, నాకారోగ్యం అనే భావంతో గాక సర్వజన శ్రేయాన్నికోరెట్టు చెయ్యాలి. ధనస్వామికి ధనముకు కార్మికుడు దాసుడు గారాదు. ఇప్పటిపరిస్థితి అట్టి ఆధ్యాత్మస్థితిలోవుంది. అల్లాగాక ధనస్వాములే కార్మికుల సేవకులు గావాలి గాని యజమానులుగారాదు. కార్మికులు తమ విధులు నుత్రెగి, వర్తిస్తే వారి హక్కులేవో వాటంతట అవే ఏర్పడుతాయి.

(అ) కార్మికసంఘాల సెలకొల్పాలి. (ఆ) రాత్రి పాఠశాలలుపెట్టి స్త్రీలకు, పురుషులకు విద్యచెప్పాలి. (ఇ) ప్రాతిపదికవిద్యను వారి బాలబాలురకు గరపాలి(ఈ) ఒక ఆదుపత్రి, మాతాశిశురక్షణ గృహం వుండాలి (ఉ) సమ్మెలకాలంలో కార్మికులు తమకాళ్లపై నిల్వగల్గివుండాలి. (ఊ) అహింసాపద్ధతిన సమ్మెలు నడిపే పద్ధతి కార్మికులకు బోధించాలి. ఇదంతా కార్మిక సంఘాల సెలకొల్పటంవల్లనే జరగాలి. అహమదాబాద్ యూనియన్ బాగా పనిచేస్తోంది. ఇది సాధించదలచిందంతా సాధించినను అందుకు ప్రయత్నిస్తోంది. అన్ని సంఘాలు ఈవిధంగా పనిచేస్తే కార్మికులస్థితి ముందు ఇప్పటికన్న బాగా చక్కబడుతుంది. మానసికంగానూ నైతికంగానూ తర్ఫీదు నిచ్చినట్లయితే కట్టుబాటుపైనున్న కార్మికులే ఏనాటికైనా ధనస్వాములకన్న మేలుగా వుండగలరు.

విద్యార్థుల అభ్యుదయం

తరువాత 12 ఏండ్ల పైబడిన విద్యార్థుల సంగతి ముఖ్యమైనది. తగినంతమంది వర్కర్లు వుంటే పిల్లవాడు చదువనేర్చిన నాటినుండి వాణ్ణి కోసం పని చెయ్యాలంటాను. బడికి వెళ్లే నాటినుంచి వాళ్లను సరిగా సాకాలి. రాజకీయంగా ఉపయోగించుకోవాలనికాదు నేనటం. ప్రస్తుతం బట్లు అన్నీ గవర్నమెంటు కంట్రోలులో వున్నాయి. వాళ్ళు చెప్పినట్లే నడుపుతున్నారు. అందువల్లనే ఇంత ముఖ్యమైన బిడ్డల చదువు చాలాతోటుగా వుంటోంది. దేశంలో పరిస్థితి ఎల్లావున్నా అవి ఎంతమాత్రం చలించటంలేదు. పత్రికలలో వ్రాసేది, ఉపన్యాసకులు చెప్పేది. తప్పితే వాళ్లకు ఏమీ తెలియటంలేదు. ఇప్పటి వాళ్ల చదువుతోడు కాంగ్రెసు వర్కర్లు బోధగరపాలి. ఇదే విధముగా చెయ్యాలన్నది తీవ్రసమస్యే. కాని దీన్ని పరిష్కరించితీరాలి. మెట్రికుయ్యేలేను దాకా తల్లిదండ్రుల సహకారం గూడా అవసరమే. రాజకీయగందరగోళాలతో విద్యార్థులకు సామాన్యంగా సంబంధం వుండరాదు. కాని సమష్టి శాసనోల్లంఘనం వస్తే ఈ పరిస్థితులు భిన్నంగా వుంటయి. ఇప్పుడు ఆ ప్రసక్తి లేదనుకోండి. అయితే వారిలో జాతీయభావం నూరిపొయ్యాలి. దేశభక్తి వేరులలో రసల్కొల్పటం ప్రతి స్వతంత్రరాజ్యం ధర్మం. ఇప్పుడు ఒక పరాయిప్రభుత్వం మన పిల్లలకు విద్యగరపుతోంది. అది మన జాతీయభావాలకు శుద్ధ వ్యతిరేకంగా నడుపుతోంది. అందువల్ల ఈ విద్యార్థులకు సత్యమగు విద్యనిచ్చేమంచి వర్కర్లసంఘం మనకొకటి వుండాలి. ఇది మహద్భారం. ఇది మనకు చాలా ముఖ్యమైంది గూడా. ఇది కొత్తరంగం. బళ్లల్లోంచి కళాశాలల్లోంచి వాళ్లను బయటకు లాక్కొరానక్కర్లేదు. అనుదినమూ వీటిల్లో ఎక్కువమంది చేరుతున్నారు. అందువల్ల వారి చదువులకు తోడు మనం ప్రత్యేకవిద్యక్రమంగా చెప్పటం అవసరం. పరాయి విద్యావిధానంకన్న చెయ్యిరెట్లు దిగ్విజయంగా నడపగలమని ఋజువుచెయ్యాలి. స్వజాతీయుల కృషివల్లనే ఈవిధంగామనకు విమోచన వున్నదని తెలుసుకోవాలి.

స్పెయిను లో అంతర్యుద్ధాలు

లండను, అక్టోబరు 27: జర్మన్ ఓవర్సీస్ వార్తా సంఘం యీ క్రింది ప్రకటన గావిస్తూన్నది. స్పెయినులో పరిస్థితి విషమంగా నున్నట్లు జర్మన్ అధికారుల అభిప్రాయమైయున్నది. స్పెయిను భూభాగంలో యుద్ధాలు సాగుచున్నాయని జర్మన్ విదేశాంగ కార్యాలయోద్యోగి తెలిపెను. ఈలాగే పోరాటాలు జరుగుచుంటే స్పెయిను ప్రభుత్వం ప్రతిరోజు ఆ యుద్ధ వార్తల ప్రకటనలు జారీ చేయవలసివచ్చును.

చర్చిల్ ఉపన్యాసం

(1-వ పేజీ తరువాయి)

చున్నాము. అయితే యిపుడు మనం సర్వశక్తులతో పోరాడకుండా తాత్సారం చేస్తే మాత్రం యుద్ధసమాప్తి కాలం పొడిగించిన వారగుదుము.

శత్రువుకు రెండు ఆశలున్నవి. యుద్ధమును దీర్ఘముగా పొడిగించి మన సంకల్పం కొంతవరకు సడలింపవచ్చునను తలంపు మొదటిది. ఏ మూడు పెద్ద రాజ్యాల కలయికవల్ల తనకు ముప్పు ఏర్పడుచున్నదో ఆ రాజ్యాలమధ్య భేదాభిప్రాయాలు కలిగి చీలిక ఏర్పడుననే ఆశ రెండవది.

బ్రిటను, అమెరికా రష్యాల మైత్రికి యేదో విధంగా భంగం కలిగి ఆయా దేశాలు చెరో ఒక మార్గం పోవునేమోయని శత్రువు ఆశిస్తున్నాడు. బాల్కన్సు, పోలెండు, హంగరీ యీ దేశాల సమస్యల విషయంలో స్పర్థలు ఏర్పడి మిత్రదేశాల ఐక్యత చెడునని శత్రువు ఎంచుచున్నాడు. శత్రువు యొక్క యీ ఆశ నెరవేరకుండునట్లు చూచుటకే మిత్రదేశాలు సర్వశక్తులతో పాటుపడాలి.

అమెరికా ఇంగ్లాండు రష్యా రాజ్యాల తాలూకు సేనలు అనేక యుద్ధరంగాలలో జయంపొంది అనేకదేశాలలో ప్రవేశించాయి. ఈ మిత్రరాజ్యాల సేనలు ఏ రాజ్యాలలో ప్రవేశించియున్నాయో ఆ రాజ్యాల విషయంలో ఏవిధంగా వ్యవహరించవలెనో అమెరికా ఇంగ్లాండు రష్యాలు ఒక్కటేవిధంగా నిర్ణయించక పోవచ్చును. ఈ మూడు మిత్రరాజ్యాలకు ఆ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండక మానవు.

బాల్కనుల సమస్య

అన్ని బాల్కను దేశాలయు హంగరీ యొక్కయు సమస్యలగూర్చి మిత్రరాజ్యాలకు అంగీకార యోగ్యమైన సమాధానం కుదిరినది. నల్లసముద్రములందు మధ్యధరా సముద్రములందు హక్కులుగల పలుదేశాల విషయమున సంపూర్ణసమాధానంచేకూరెను. ఈ చిక్కు సమస్యలు మిత్రదేశాల యుద్ధ నిర్వహణ సమష్టియత్నమును దేనిమాత్రం క్షీణింపజేయనని నేను భయపడుటలేదు. ఈ సమస్యలన్నీ సాంతంగా యుద్ధానంతరం పరిష్కరించవచ్చుననియు, ఇపుడు మాత్రం శత్రువును ఓడించుటకు సర్వశక్తులను కేంద్రీకరించడమే ముఖ్యమనియు, యీ సంభాషణలలో అంగీకరింపబడెను. సర్వారిష్టమగు యుద్ధాన్ని సాధ్యమైనతొందరగా ముగింపజేయుటకు మాస్కోలో ఉత్కృష్టమైన సైనిక నిర్ణయాలు జరిగెను.

పోలెండు సమస్య

అన్నిటికంటే క్లిష్టసమస్య పోలెండు సమస్య అనక తప్పదు. ఈ విషయంలో రెండు ముఖ్య యిష్యూలుకలవు. పోలెండు రష్యా సరిహద్దు అనగా కర్జన్ సరిహద్దు సమస్య. పోలెండుకు పశ్చిమములోను, ఉత్తరమునను గల భూభాగాలను కలిపే విషయము మొదటిది. పోలిషుప్రభుత్వానికి లూబ్లిన్ జాతీయ స్వాతంత్ర్య కమిటీకి సంబంధమును పరిష్కరించడం రెండవది. ఈ రెండు ముఖ్యసమస్యలవిషయమై అనేకమార్లు సంప్రదింపులు పలుఅధికారులతోను సోవియటు అధికారులతోను జరిగెను. నేనీ విషయముల గూర్చి మార్షల్ స్టాలిన్‌తో దీర్ఘసంభాషణలు జరిపితిని. విదేశాంగ మంత్రి ఈడెను సోవియటు విదేశాంగ మంత్రి మోలటోవుగారితో యీ విషయముల గూర్చియు, యితర సమస్యలగూర్చియు ప్రతిరోజు చర్చించెను. రెండు మూడు మార్లు మేము నలుగురు కలిసి మాట్లాడాము.

ఈ విషయంలో సమాధానం కుదిరిందని నేనీ సభలో చెప్ప వీలైయుంటే నాకెంతో సంతోషంగా నుండెడిది. అయితే మాయత్నంలో మాత్రం లోపం లేదు. పై సమస్యల పరిష్కార ఘట్టమును కొంతవరకు సమీపించామనే నా విశ్వాసం. యం. మికొజెక్ గారు తిరిగి త్వరలో పోలెండు భూభాగములో ఒక స్వతంత్రప్రభుత్వం నెలకొల్పే అవకాశం అబ్బునని యే మా అందరి ఆశ పోలెండు సర్వాధికారం గల స్వతంత్రదేశముగా నుండాలనియే బ్రిటను, రష్యా, అమెరికాదేశాల వాంఛ. పోలిషుప్రభుత్వము మొదటే బ్రిటిషుప్రభుత్వపు సలహా పాటించియే యుంటే యిపుడు లూబ్లిను ప్రభుత్వంతో యీ చిక్కు యేర్పడియుండేదికాదు. ఫ్రెంచి స్వతంత్ర కమిటీ నాలుగేండ్లుగా మిత్రదేశాల ప్రక్కనజేరి యుద్ధయత్నాలకు సహాయ మొసగినందున మిత్రదేశాల వాగ్దానం మేరకు డీగాల్ ప్రభుత్వము, తాత్కాలికంగా అంగీకరింపబడెను. ఇతరసమస్యలన్నిటికంటె జాతీయ ఐక్యతయే ప్రధానంగా నెంచమని చర్చిలు ప్రధానిగ్రీసు ప్రజలనుకోరెను. చర్చిల్ ప్రధాని ప్రశ్నలకు ప్రత్యుత్తరము దెలుపుతూ, పోలెండు సర్వస్వాతంత్ర్యంగల దేశంగా నుండుటకు యీ మూడు రాజ్యాలు పూచీపడునని తప్పక ఆశించవలసిన విషయమే. ఆవిధంగా పూచీ యివ్వడం సోవియటు ప్రభుత్వపు అభిమతమని నాకు తెలుస్తున్నది. బ్రిటిషుప్రభుత్వం కూడా ఆరీతిగానే నడుచుకొనును. మిత్రదేశాల తరపున వాగ్దానంచేయుట నా పనికాదు. (రాయిటరు)

ఉత్తరవిశాఖలో రేషనువ్యత్యాసం

మదరాసు, అక్టోబరు 28:

"విశాఖపట్నం జిల్లాలో యితర మూడు లోటు జిల్లాలలోవలెనే "ఇంఫార్మలు రేషనింగు" అమలు జరుగుచున్నది. ఇచ్చిన రేషను కార్డులలో ప్రభుత్వోద్యోగులకు యిచ్చే బియ్యం రేషను కొలతకన్న, ప్రయివేటు కుటుంబాలకు యిచ్చేకార్డులో కొలత తక్కువగా నుండుట నిజమే. కాని అందుకు కారణమేమంటే ప్రభుత్వోద్యోగులు కేవలం ప్రభుత్వం యితరచోట్లనుండి ఆ జిల్లాకు దిగుమతి చేయు సరకుపైనే ఆధారపడి యుంటారు. ఇతరులు యితరచోట్ల సంపాదించగల్గుదురు. కొందరు కూలిజనం ధాన్యమేకూలిగ పుచ్చుకుంటారు. కనుక యీ వ్యత్యాసం చూపబడినది." అని స్కాటు బ్రదుగారు, సివిలు సప్లయిసు కమిషనరు నేడు పత్రికా ప్రతినిధులతో సంప్రదించుచు మాప్రతినిధి ప్రశ్నకు బదులుగా చెప్పిరి.

రాష్ట్రంలో ధాన్యం కొరతగూర్చి తెల్పుచు యిటీవల వర్షాలు కృష్ణగోదావరి జిల్లాలందు రాకపోకలకు అడ్డువచ్చి పొలాలలో నీళ్లున్నందున కాలవలుకట్టేస్తే పడవ రవాణా కూడా లేక, ఉప్పుడు బియ్యం ఎండక, ఎగుమతులు తగ్గినవనియు, అందుచే లోటు జిల్లాలకు సప్లయి సక్రమంగా లేదనియు చెప్పిరి. మదరాసులో బియ్యం రకం బాసుండుటకు కూడ యిదే కారణమనిరి.

డా. టి. యస్, మూర్తిగారి విడుదల

మదరాసు, అక్టోబరు 28: పిఠాపురం వాస్తవ్యులైన డా॥ టి. యస్. మూర్తిగారు ఎట్టి మరతు లేకుండా తంజావూరు జైలునుండి నిన్న విడుదల చేయబడిరి.

గోబెల్స్ ప్రసంగం

1 వ పేజీ తరువాయి

ప్రజల మనోనిబ్బరం ఏవిధంగా వున్నదో చూడాలన్నదే ఈ పర్యటనంలోనిఉద్దేశం మనకు కావలసింది రెండే విషయాలు." "అధిక సైనిక సంఖ్యాబలం, అధిక ఆయుధోత్పత్తి" సంపూర్ణ సైనిక సమీకరణ ఫలితంగా అధిక సైనికబలాన్ని ఏర్పాటు చేయగలిగాము. మన ఆయుధ కర్మాగారాలు తగినన్ని ఆయుధాలను వెంటనే సరఫరా చేయలేపోతున్నవి.

అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించడంలో జపాన్ వజ్రసంకల్పాన్ని ప్రదర్శిస్తున్నది. ఇంత ధైర్యంగల దేశం మనకుమిత్రరాజ్యమైనందుకుగర్విస్తున్నాం.

ఇటీవల కార్యాలయానికివెళ్లి హిట్లరుతో చాలారోజులు గడిపిరచ్చాను. మనని యంత హిట్లర్ మహాసముద్రంలో బ్రహ్మాండమైన అలలువచ్చి పైనబడుతున్నప్పటికీ ఏమాత్రం చలించని పర్వతగాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. అంతిమ విజయంపట్ల మన నియంతకు ఈనాడు వున్నంత విశ్వాసం ఇదివరకెన్నడూ లేదనే చెప్పాలి.

శాంతిని వీరు యెంతగా కాంక్షిస్తారో నేనూ అంతే కాంక్షిస్తాను. శాంతి అంటే నాకు ఇష్టమే పోతే, నాకు కావలసింది శాశ్వతమైన, గౌరవప్రదమైన శాంతి. జర్మనీ అంతటా ఏ కార్మికుడుగాని, ఏ కర్షకుడుగాని, ఏ సైనికుడుగాని, మేధావిగాని, ఏ రాజకీయవేత్తగాని, ఏ స్త్రీగాని, మనోవాక్కాయ కర్మలా శత్రువుకు లొంగిపోదామని తలపోయడం అసంభవం. కడపటి మూడు వాక్యాలు రెండవ ఫ్రెంచిక్ లేఖలోనివట. గోబెల్స్ ఉపన్యాసానంతరం సైనిక వాద్యం వినబడింది.

పిలిఫిన్స్ యుద్ధం

1 వ పేజీ తరువాయి

ఫార్మోసా, ల

WANTED

APPLICATIONS ARE INVITED from holders of Drug Control License to distribute RAYMANN PRODUCTS throughout Madras. Apply: Gen-ral Manager, Raymann Laboratories, Post Box 12710, Calcutta.

GARDENING

పూలవిత్తనాలు 12 ప్యాకెట్లు రు 1/8; ఇంగ్లీషు కూరవిత్తనాలు 12 ప్యాకెట్లు రు 3/-; ఇండియన్ కూరవిత్తనాలు 16 ప్యాకెట్లు రు 2/-; 12 రకాల గులాబిచెట్లు రు 6/-; 12 వంట్లచెట్లు రు 6/-; 12 రకాల క్రోటనులు రు 6/-. ఎం. దేవప్ప అండ్ సన్, ప్లాంట్సు, బెంగుళూరుసిటీ.

New Globe న్యూ గ్లోబు

పోన్ నం 86266.

శని, ఆదివారములు 3 ఆటలు

మ॥ 3-30, సా॥ 6-30, 9-30 గంటలకు.

Rita Hayworth Gene Kelly
Cover Girl

మీరు వేచియున్న మహత్తర టెక్నికలర్ సంగీతచిత్ర మిదే!

నృత్యం! గీతం! 'జల్సా'
రంగు! అనందం! సౌందర్యం!
5 అద్భుతమైన పాటలు

బుక్కింగు చురుకుగా సాగుచున్నది. చెల్లింపని రిజర్వేషనులు ఆట ఆరంభమునకు 35 నిలు ముందుగా అమ్మివేయబడును. ఫ్రీ లిస్టులు పూర్తిగా ఆపబడినవి.

Roxy రాక్సీ

శని, ఆదివారములు 3 ఆటలు

3-30, 6-30, 9-30 గంటలకు.

యూనివర్సల్‌వారి అద్భుత ప్రేమచిత్రం!

"HERS TO HOLD"

నటీనటులు: డియన్న డర్బిన్, జోసెఫ్ కాటన్, చార్లెస్ విన్నింజర్, ఎవెలిన్ ఆంకర్స్.

4 మరువరాని పాటలు

సిద్ధ మకరధ్వజ మాత్రలు:—బలహీనత, కీళ్ల నొప్పి, వాతికి 40 మా॥ రు. 15-0-0

వసంతకుసుమాకరం మాత్రలు:— మధుమేహము, అలిసిపోవుట మొ॥ వాతికి 60 మా॥ రు. 15-0-0

ఆనందసుధ:—సమస్తవ్యాధులకు 8 బా॥ రు. 3/-

పూర్ణచంద్రోదయం మాత్రలు:— బలహీనతకు, వీర్యవృద్ధికి 40 మా॥ రు. 10-0-0

స్త్రీసుధ:—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 4

ఆరోగ్యసుధ:—సమస్త పేహవ్యాధులకు 60 మా॥ రు. 4

మూర్ఖ యింగను 250 రకముల మందులును మా గ్రంథములును ఎల్లప్పుడును సిద్ధముగా వుండును.

Dr. శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు రాజమండ్రి, (ఎం. ఎస్. ఎం. రైల్వే.

లెప్పర్ క్యూర్ (రిజిష్టర్డు)

సబాపేహము, కుష్ఠు, బొల్లి, సుఖరోగాలకు గ్యారంటీ చికిత్స

లక్ష్మీఫిలండ్ కో., (రిజిష్టర్డు)
H. O. వాల్తేరు, ఆర్. యస్.

బ్రాంచీలు:—గాంధీవరం, బెజవాడ, పో. బా. 137, మద్రాసు.

రు 4 లకు గడియారం ఇతరవస్తువులు

పుష్పరాజ్ హెయిర్ ఆయిల్ 4 బుడ్లు రు 4/- కు కొనేవారికి వుచితంగా ఒక పెద్దగొలుసు, 5 సం॥ గ్యారంటీ జేబుదియారం లేక చిన్నసైజు సొగసైన టిన్‌టాయ్ రిస్టువాచి, 1 బార్బిరైజు, 1 సేఫ్టిరేజర్ బ్లేడు, 1 బ్రష్, 4 షర్టుగుండీలు, 1 డబ్బుసంచి, 1 చేరిడుపూసలు, 1 సబ్బు, 1 సేఫ్టిపిన్, 1 కలము, 1 పెన్సిల్, 1 అత్తరుబుడ్డి యివ్వబడును. ప్యాకింగు పోస్టేజి 12 అణాలు. జాబులు ఇంగ్లీషులో వ్రాయాలి.

UNIVERSAL WATCH CO.,
103, Hari Ghosh Street, Calcutta.

పక్షవాతమునను ఆమోఘమయిన **తైలబిందు** ఆయుర్వేదము

వాడిచూడుడు. తృప్తి చెందుడు.

ఆయుర్వేదాచార్య ఎస్. మాధవమేనన్, ఎ. ఎం. ఎ. పి. కళానర్సింగు ఫిజిషియన్.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్వే, మదరాసు

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లదాపిక

ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA

ARSENO-TYPHOID

Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
6, CHOWRINGHEE ROAD, CALCUTTA.

పసిఫిక్ రంగంలోకి రష్యా దిగుతుందా?

మా అంతర్జాతీయ విలేఖరి వ్రాయు

"చైనాలో జపాను వారి నిరోధమునేని పురోగమనమునకు కారణ మేమి?" అనే ప్రశ్నకు రెండు విధములైన సమాధానములు చెప్పుచున్నారు 'సరళరాచేయుటలో మిత్రులు ఉదాసీనత' అని చైనావారు చెప్పుచున్నారు. విశేషముగా సప్లయిలు చేయుచున్నామని కొందరు మిత్రనాయకులు చెప్పుచున్నారు. తమకు పరికరములు వలయునన్ని చేరుటలేదని ఘోషించుచున్నారు చైనీయులు. చైనాలో ఐక్యత లేదనియు, మార్షలు చియాంగ్‌కైషేక్ ఆదేశములో ఏకనాయకుడు కాదనియు, వివిధవర్గములకును కలయిక జరిగితేకాని జపానును ఓడించుటకు కాదుకదా, దాని దాడులను తట్టుకొనుటకైనా, చైనాకు అంతశక్తి చాలదనే విమర్శ రెండవ సమాధానము. రెండు సమాధానములలోను కొంచెం కొంచెం సత్యం ఉన్నదని తోచును. తిన్నగా ఆయుధ సహాయము చేసి, ఆధునిక సంగ్రామ వ్యాపారములలో తగినశిక్షణ చేయించి, చియాంగ్‌కైషేక్ చేతులలోనున్న సైన్యమును ఉత్సాహపూరితముగా మిత్రమండలివారు ఛేసియుంటె జపానుతోటి యుద్ధ విషయంలో చైనా, చైనీయ వర్గములలో ఐక్యత కుదరియుండేది. దాని సహాయమునకై చియాంగ్ ఎదురుచూస్తూ వుండగా, నానాటికి క్షీణిస్తూవున్న, అతని బలములలో మనోధైర్యముకాని యుద్ధ స్థైర్యముకాని ఎన్ని సంవత్సరముల వఱకు వుండగలవు? మిత్రమండలిలో ఏదేశమున్నూ చైనావున్నన్ని సంవత్సరములు యుద్ధములో చిక్కుకొని యుండలేదు. ఆధునికాయుధ ప్రవృత్తిలోనూ, నవీన యుద్ధపద్ధతులలోను తొరవడి, వెనుబడి యుండినను స్వాతంత్ర్య రక్షణా దీక్షలో ఏ దేశీయులకును చైనీయులు తీసిపోలేదు పాశ్చాత్య విజ్ఞాన ఫలితములను యంత్రతంత్ర విద్యలలో ఆరితేరిన జపానీయులతో ఇన్నేండ్లున్నూ లొంగిపోకుండా యుద్ధము చేసి, కావలసిన సాహాయ్యమును పొందకపోవుటచే ప్రస్తుతము మరింత చిక్కులు పడుచున్న చైనావారి దురవస్థ విచారకరము.

చైనాకు సహాయం

చైనాలో పరిస్థితులు జపానుకు అనుకూలముగ నున్నను, మొత్తముమీద యుద్ధగతి దానికి వ్యతిరేకముగనే వున్నది. మొన్న సోమవారంనాడు ఫిలిప్పీన్సు దీవులలో ప్రారంభమైన దండయాత్ర ఇప్పటి వరకు పూర్తిగా ముగించబడినట్లు తెలియరాని భీకర నౌకాసంఘర్షణలో జపాను నౌకాబలం విశేషనష్టం పొందినట్లు తెలిసినది. అమెరికనులు ఫిలిప్పీన్సు దీవులను ఒకటి వెంబడి ఇంకొకటి చొప్పున పురాక్రమణచేయు ప్రయత్నమును, ఇప్పుడే ప్రారంభించారు. కాని ఈ ప్రయత్నంతో సరిసమానంగా, చైనాలో కూడా తమ విమానాశ్రయములు బాగా స్థాపించుకుని బలపరచుకుంటే గాని రాబోవు యుద్ధవ్యాపారములలో చిక్కులు సంభవించవచ్చును. ఇతోధికముగా చైనాకు సాయంచేయడం స్వరక్షణమార్గ మని అమెరికనులు గ్రహించవలెను.

అమెరికా రాజకీయ వాతావరణం

అమెరికను రాజకీయ వాతావరణంలో, వచ్చే ఎన్నికలు కారణంగా, కొంచెం అలజడి పుట్టుతున్నది. రూజువెల్టుకు ప్రత్యర్థియైన డ్యూయీ, రూజువెల్టు పరిపాలనా విధానాన్ని, ప్రపంచ సమస్యలపట్ల వైఖరిని తీవ్రంగావిమర్శిస్తున్నాడు. ప్రపంచకానికి తట్టగింపిన ఈగడ్డురోజులలో ఎన్నోసార్లు ప్రజలదృష్టి అమెరికాపు తిరిగింది. అట్లు తిరిగినప్పుడు ఒక్క రూజువెల్టు ముఖమే ప్రపంచానికి కనుపించింది. కొద్దికాలము స్వర్గీయ వెండల్ విల్కీతప్ప, అమెరికను ప్రజానాయకులలో ప్రపంచమంతా ఎరిగినవ్యక్తి ఒక్క రూజువెల్టు మాత్రమే.

చర్చిలుపై అపేక్ష

రూజువెల్టు పలుకులు ఉద్రేకపూరితములు; భావములు, లక్ష్యములు శ్లాఘనీయములు. అట్లాంటిక్ ప్రణాళికలో నిర్వచింపబడిన భావిప్రపంచ నిర్మాణ విధాన సూత్రములో ఈశసిబే ముఖ్యకర్తృత్వమని తోచుచున్నది. అవసరము వస్తే యుద్ధములోనికి అమెరికా ఏవైపున దిగునో, తనవైఖరివల్ల స్పష్టీకరించియుండియు, జపాను దురాక్రమణ ప్రక్రియను అమలులో పెట్టువరకు తనదేశమును ఈ యుద్ధములోనికి రానిచ్చినాడు కాడు. యుద్ధము, మొదట, తదవసర కార్యక్రమము, తరువాత ప్రారంభించిన ఇంగ్లండువలె కాకముందుగానే ఆయుధములు, శిక్షితసైన్యములు ఆయత్తము చేసుకొన్నాడు. పెరలు హార్బరులో అమెరికా తిన్న దెబ్బలు యుద్ధ పరికరములలో కొరతవల్ల అనుకొనుటతప్పు అభిప్రాయము. కాని రూజువెల్టుకు ఆసియాప్రజల దృష్టిలో, ఒక లోపము కలదు. అతనికి చర్చిలంటే ఒకపిచ్చిపూజ్య భావమున్నట్లున్నది. అట్లాంటిక్ మహాసముద్రమునకు రెండువైపులా ఇంగ్లీషు భావ మాట్లాడే మహారాజ్యాలు కలిస్తేనే గాని ప్రపంచశాంతి కలుగదని నమ్ముట వలనా చర్చిలపై ఈ అపేక్ష?

జోస్యం

"1933 సం॥ లో లండనులోకూడిన అంతర్జాతీయ ఆర్థిక సమావేశాన్ని రూజువెల్టు అదిలోనే అణచివేసి అంతర్జాతీయ సహకార పద్ధతులకు నిరర్థదర్శ తీసుకొన్నాడు," అని న్యూయార్కు ఇతనిపై నేరారోపణ చేసినాడు. ఒకవేళ అది నిజమయినా, మారిన ప్రస్తుతి లోకపరిస్థితులలో, అమెరికాకు ప్రాయికమయిన ఆర్థగోళ దృష్టికాక, పూర్ణగోళదృష్టి ఇతనికి వచ్చియుండవచ్చును. ఏది ఎట్లున్నను తా నధిష్ఠించియున్న ప్రెసిడెంటు గద్దె ఇంతలో ఖాళీచేయుడని జ్యోతిష్యము చెప్పవచ్చును.

ఎలుగుబంటి ముద్దు

గత వారం నేను సూచించినట్లు పోలిషు సమస్యాపరిష్కార విషయములో మాస్కో సమావేశము నిష్ఫలమైనదని చెప్పవచ్చును. పరస్పర సన్మానాలు విందులు, స్నేహభావాలు - వీటికే ప్రచురణాప్రాముఖ్యము నచ్చింది. ఈ సమావేశ ఫలితంగా, కాందిశీక పోలిషు మంత్రికి స్టాలిన్ యొక్క "ఎలుగు బంటి ముద్దు" నచ్చినట్లు కన్పించడంలేదు. స్టాలిను పాశవలక్షణాలు తగ్గించి కొంచెము సౌమ్యస్వభావము చూపెట్టినచో బాగుండెడిది. అట్లాంటిక్ ప్రణాళిక హిందూమహాసముద్రము దాటి రాదని చర్చిలు చెప్పినాడు; బాల్టిక్ సముద్రము, ఉత్తరసముద్రము దాట నివ్వనని స్టాలిను పట్టు పట్టుచున్నట్లు కన్పించుచున్నది నిన్నటి రోజున పార్లమెంటులో చర్చలు తన్నీ ఉపన్యాసంలో, ఈ సంగతి స్పష్టీకరించినాడు. టిల్సిటులో స్థాపించబడిన తాత్కాలికపు సంఘమువారినే పోలండు తరపున ప్రాతినిధ్యము కలవారిగా స్టాలిను అంగీకరించినాడు; తన ఇష్టము వచ్చిన నిర్ణయములకు సమ్మతిస్తేగాని, కాందిశీక పోలిషు ప్రభుత్వమువారి అధికారం అతడు చెల్లనీయడు.

చైనాలోనే కావలసినన్ని కీలకస్థానాలు

మొత్తంమీద, యుద్ధానంతర ఐరోపా రాజ్యాంగ విధానములలో తన పలుకుబడి, తన దేశపు ఆర్థికతత్వము, పెంపొందే మార్గమే స్టాలిను అనుసరించుచున్నట్లు సూచనలు కనిపించుచున్నవి. బాల్కను రాజ్యాలలో రష్యను సిద్ధాంతమలపట్ల పక్షపాతము హెచ్చుచున్నది. రష్యను వారి హస్తాంక్రింద యుగోస్లేవియా, బల్గేరియా, రుమేనియా, హంగేరీ, గ్రీసు, టర్కీ కలసి ఒక ఫెడరేషనుక్రింద ఏర్పాటు కాగలవని కొందరు విషయజ్ఞులు చెప్పుచున్నారు. ఈ యుద్ధమువల్ల పూర్వముకన్న బలహీనములయిన యూరపులోని చిన్నరాజ్యములు, నాజీల నిరంకుశ శాసనమునుండి తప్పించబడి రష్యాయొక్క అధికారం క్రింద పడిపోవునా అనే సంశయం కలుగుచున్నది. పసిఫిక్ యుద్ధరంగములోనికి కూడా రష్యా దిగుతుందని కొన్ని పుకారులు పుడుతున్నవి. జపాను పట్ల రష్యావైఖరి మార్పు చెందినట్లు సూచనలు కనిపిస్తున్నాయని ఇదిగో పులి అంటే, అదుగో తోక అనే కొందరి అభిప్రాయం. ఇది కేవలం వాంఛా జనితమైన అభిప్రాయమని నాకు తోస్తున్నది. ప్రస్తుతసందర్భములో స్టాలిను దృష్టి యూరపుపుచాటి తదితర దేశములవైపు మరల్పబడదు. అదీకాక, అమెరికనులకు బ్రిటిషువారికి యీ రంగములో రష్యా యొక్క సహాయము అవసరంలేదు. సైబీరియాలోనివిమానాశ్రయములు సెలకొల్పుటకు తావులు అవసరములనిన్నీ అవి రష్యాప్రసాదించవలసినదనిన్నీ కొందరి కోరిక. అట్టి ఆశ్రయములు స్థాపించుటకు చైనాలోనే కావలసినన్ని కీలక స్థానములు కలవు. ఆక్రమిత చైనాను దాస్యవిముక్తిచేసి, దానిలో వలయు స్థలములను బ్రిటిషువారు వాడుకొనవచ్చును.

స్పెయిన్

తౌముకోరి, రష్యాను ప్రాచ్య యుద్ధరంగములోనికి, బ్రిటను అమెరికాలు దింపవు. ఎందుచేతననగా, అందువల్ల ప్రాచ్యరాజ్య వ్యవహారములలో, రష్యాకు కూడ పలుకుబడి కలుగగలదు.

స్పెయినులో తిరిగి అంతఃకలహములు జనించుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి. అక్షరాజ్యముల దోహదముచే ఆధిపత్యము వహించిన ఫ్రాంకోవారితోపాటే పడిపోవచ్చును. తక్కిన యూరపులో విధ్వంసమైన నాజీ, ఫాసిస్టు సిద్ధాంతములు స్పెయినులో మాత్రమే నిలువజాలవు. ఆ మధ్య అవసరాన్ని బట్టి ఫ్రాంకోని పొగిడిన చర్చిలనకు ఫ్రాంకో పతనము విశేషంగా విచారము కలుగచేయదని ఊహింపవచ్చును.

నూనె పిట్టు వర్తకము యొక్క దుస్థితి

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 26: రాష్ట్రీయ ప్రభుత్వములు వారిలో ఆరోగ్యకర సహకార భావము లేకపోవుట వల్ల నూనె పిట్టు వర్తకమునకు దుస్థితి వాటిల్లినది. ఈ దుస్థితివల్ల ఎక్కువ ఆహారము కండించు ప్రయత్నమునకు ఆటంకము కలుగుచున్నదని నాకు తెలియుచున్నది. ఒక రాష్ట్రమునుండి మరియొక రాష్ట్రమునకు నూనె పిట్టు పంపరాదని ఉత్తరువులు గావింపబడినవి. నూనె పిట్టు ధరలు ఒకొక్కరాష్ట్రములో ఒకొక్క విధమున కంట్రోలు చేయబడినవి. సం॥ రా॥ ములలో నూనె పిట్టు కంట్రోలు ధర మణునకు 2-12-0, పంజాబులో మణునకు 6-8-0, బెంగాలులో 7-8-0, బీహారు, మద్రాసులలో మూడురూపాయల పైచిలుకుగానున్నది.

ఉత్పత్తియగు నూనెపిట్టును తీసికొనుటకు సం॥ రా॥ ప్రభుత్వమువారు యెట్టి యేర్పాటులు గావించియుండలేదు. ఇందువల్ల పిట్టు మిల్లులలోను; ఇతర ప్రదేశములోను పడియున్నది. బెంగాలుకు పిట్టు అవసరము. కాని వారికడ లభించుటలేదు. తాము ఉత్పత్తి చేసిన పిట్టును సం॥ రా॥ ఉత్పత్తివారులు విడుదలచేయగోరుచున్నారు. కాని అట్లు చేయువారు నిస్సహాయ స్థితిలో నున్నారు. ఈ సమస్య నంతటిని ఇండియా ప్రభుత్వమువారు శ్రద్ధగా విచారించుచున్నారు. రాష్ట్రములలో పర్యటనను గావించి, నూనె పిట్టును నిరాటంకముగా రవాణా చేయు ప్రయత్నమునకు తోడ్పడ వారుతము ఎరువుల సలహాదారగు మాకిన్ టైర్ గారిని నియమించియున్నారు. నూనెపిట్టు ఎరువుగాను, పశుగ్రాసముగాను గూడ ఉపయోగపడును. భారతదేశమందంతటను పిట్టును కంట్రోలుచేయు సూచనయొకటి విచారణలోనున్నది. ఇట్లు చేసినయెడల ఒక్క నూనెపిట్టును మాత్రమేగాక నూనెగింజలును, నూనె గూడ కంట్రోలు చేయవలసియుండును.

ఎగుమతి లైసెన్సులిచ్చు అధికారము

అమెరికా ప్రభుత్వము స్వీకరించెను

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 26: అమెరికా నుండి యెగుమతియగు వస్తువులకు ఎగుమతి లైసెన్సులిచ్చు అధికారము అక్టోబరు 1 తేదీ నుండియు అమెరికా ప్రభుత్వ ఫారిన్ ఎకనమిక్ అడ్మినిస్ట్రేషను శాఖకు సంక్రమించినది. కొంతకాలము నుండియు ఈ అధికారము భారత రాయబార వర్గమువారి చేతులలో నుండెను. సరుకు రవాణా చేయుటలో యిబ్బందులుండుటచేతను, అసలు ఉత్పత్తే కొద్దిగా నుండుటచేతను అమెరికా పంపగలసరుకును ఈ దేశమునందు ఉత్తమ పద్ధతిని పంచగల విచక్షణాజ్ఞానము భారత రాయబారవర్గమునకు వుండునను ఉద్దేశ్యముతో యీ అధికారమును వారి కొసంగియుండి, రవాణా చేయు అవకాశములు యిప్పుడు చాల హెచ్చినని- సివిలియనుల ఉపయోగమునకై గావించు ఉత్పత్తి క్రమక్రమముగా హెచ్చుచున్నది. లైసెన్సుల నిచ్చు అధికారమును మార్చుట కిదియే కారణము. 1945 సం॥ ఏప్రేల్ మాసములో ఈమార్పు జరుగునని తలచియుండిరి. కాని అమెరికావారు త్వరపడి చర్యకై కొనుటకు అధ్యక్షు ఎన్నికయే కారణము. భారత దిగుమతి దారుని వద్ద ఇండియా ప్రభుత్వమునుండి పొందబడిన దిగుమతి లైసెన్సులన్ని తప్ప ఎగుమతి లైసెన్సులనివ్వరాదనియు, ఇట్టి దిగుమతి లైసెన్సులు లేనియెడల సరుకుల నీజేశములో దింపనివ్వరనియు ఇండియా ప్రభుత్వమువారు అమెరికాప్రభుత్వఫారిన్ ఎకనమిక్ అడ్మినిస్ట్రేషనువారికి తెలియజేసియున్నారు.

కర్నూలుజిల్లా కమ్యూనిస్టుపార్టీ

నంద్యాల, అక్టోబరు 28: కర్నూలు జిల్లా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సాధారణ సమావేశం నిన్న, మొన్నటి రోజులందినట్ల శ్రీయుత యల్. వెంకటప్పగారి అధ్యక్షతను జరుగబడెను.

మహాత్మా గాంధి, జిన్నాలు తిరిగి కలుసుకొని కృషిచేసినట్లుగా జిల్లా అంతటా ప్రచారం గావించడానికి జిల్లాలో కాంగ్రెసు సంస్థలను పునర్నిర్మించుటకు పూనుకొనిన కాంగ్రెసు వారికి పూర్తి సహకారాన్ని యిచ్చి, కాంగ్రెసు సంస్థను జిల్లాలో బలవత్తరమైన సంస్థగాచేయుటకు కృషిచేయాలని తీర్మానించిరి.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

అక్టోబరు29 నుంచి 4 నవంబరుదాకా

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

ధరలు

పట్టు, ప్రత్తి (జారిల్లా) నూలు, వస్త్రాలు

ప్రతి 2 వరకు తాత్కాలికంగా ప్రోత్సాహాన్ని పొందినా మరల వెనుకకు తగ్గుతూంటుంది. 3 నుండి స్పెక్యులేషన్ కొంత ప్రోత్సాహకరం. ధరల్లో వ్యత్యాసములు క్రమేణా ఎక్కువ అవుతవి. మార్పి వాయిదా కావడం లాభకరం. నూలూ, వస్త్రాలూ క్రయవిక్రయములు కొంత తగ్గుతవి. ధరల్లో వ్యత్యాసములు ఎక్కువయుండవు.

వెండి – బంగారాలు

30 నుండి చలామణి క్రమేణా 3 వరకు హెచ్చే సూచన లున్నవి.

వాటాలు

చలామణి 3 వరకు ప్రోత్సాహకరము. 4 జాగ్రత్త.

ధాన్యములు – ఆహారవస్తువులు

పొట్టుధాన్యములు నిలిచియుంటవి. పప్పుల ధరలు వివిధప్రదేశములలో వివిధరకములుగా ఉండును. లేని ప్రదేశములకు సప్లయి హెచ్చును. నూనెలూ పప్పులూ కొంతప్రోత్సాహము పొందును. మసాలావస్తువులకు నిలుకడ.

ముహూర్తములు

2 తేదీ కార్తిక బహుళ, ద్వితీయ, గురువారం, రాత్రి 8 గం. 15 నిలకు సింహాలగ్నమునకు, వివాహ నూతనగృహప్రవేశములకు రహితం, శుభం.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో ముఖ్యకార్యక్రమం 2 లోపుగా ముగించుకోవడం మంచిది. 2,3 తేదీల్లో ఆర్థికపరిష్కారాల్లో, వృత్తి, ఉద్యమాల్లో భేదాభిప్రాయాలు కలుగుతవి. భార్యాబిడ్డల ఆరోగ్యం ప్రోత్సాహకరం. ఉమ్మడివ్యాపారాలుల్లో, స్పెక్యులేషన్‌లో జాగ్రత్త అవసరం. 31. 1 తేదీల్లో ప్రయాణం ముగింపుచేయండి. 31. శుభవార్త. 1. తృప్తి, ఆనందం.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 2 పాదాలు)

ఈవారంలో 1 వరకు ముఖ్యకార్యక్రమం నిర్విఘ్నంగా సాగుతుంది. వృత్తి, ఉద్యమ, వ్యాపార, నౌకరీల్లో చెప్పుకోదగిన మార్పులేమీ యుండవు. కొరగాని తలంపులు కలగడం, అయినవారు, మిత్రులు కదా అని తలపోసుకోవడంవల్ల చిక్కులూ కలిగేసూచన లున్నవి. పరిష్కారాలూ, ప్రయాణం త్వరపడి 2. 3, తేదీల్లో ముగించుకోవడం మంచిది. స్పెక్యులేషన్‌లో 29. 30 తేదీల్లో లాభం.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో క్రిందటివారంకన్నా అన్ని పరిస్థితులూ ప్రోత్సాహకరం. వృత్తి ఉద్యమాదుల్లో మార్పు లేమీ యుండవు కాని బిడ్డల ఆరోగ్యం విషయమై కొంత శ్రద్ధ అవసరం. ప్రయాణపరిష్కారాలు 31, 1 ల్లో లాభకరంగా ఉండగలవు. ముఖ్యమైన వ్రాతలూ, నూతనయత్నశుభప్రస్తావనలూ 2,3 తలపెట్టకద్దు.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో సుఖలాభాధిపతి శుక్రుడు మీకు అనుకూలంగా ఉన్నాడు. 30 నుండి ఆర్థిక వ్యవహార పరిష్కారాలూ, రాజీలూ, వ్రాతలూ మంచి ఫలితం ఇవ్వగలవు. వక్రంవల్ల వ్యయంలో శని మీజాలికి రాడు. త్వరపడి తలపెట్టినవి కార్యక్రమంలో ఉంచుకోండి. ప్రయాణం, ముఖ్యకార్యక్రమం 31 వరకు అనుకున్నట్లు సాగదు. 28 శుభవార్త.

సింహం (మఖ. పుబ్బ. ఉత్తర 1 పాదం),

ఈవారంలో లగ్నాధిపతి నీచంలో ఉన్నా వృత్తివ్యాపార ఉద్యోగ నౌకరీల్లో వ్యతిరేకపరిస్థితు లేమీ కలుగవు. సమాజ సాంఘిక కార్యక్రమంలో ఎక్కువకాలం గడపవలసియుంటుంది. ప్రయాణంవల్ల లాభనష్టాలేమీ యుండవు. 30,1 ల్లో మాత్రం కొంత వాగ్వివాదాలకూ, వారాంతంలో ఆరోగ్యభంగానికీ వీలుంది.

కన్య (ఉత్తర. 2, 3, 4 పాదాలు. హస్త. చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో ద్వితీయంలో బుధశుక్రుల ఏకాంతస్థితి అంత ప్రోత్సాహకరం కాదు. ముఖ్యకార్యక్రమం, పరిష్కారాలూ, కోర్టు రాజీప్రయత్నాలూ, వ్రాతలూ 31 సాయంత్రంలోపుగా ముగించుకోండి. ఆర్థికంగా కొంత ఒత్తిడి కలుగుతుంది. కాని సర్దుకోకలుగుతారు. శుభప్రస్తావన లేమీ వద్దు.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో లగ్నంలో ద్వితీయభాగ్యలాభాధిపతుల సంబంధం ప్రోత్సాహకరం. చేసేప్రయత్నాల్లో కొంతశ్రమా, పట్టుదలా అవసరమైనా, చివరకు తగినఫలితం పొందకలుగుతారు. అవకాశాన్ని వినియోగించుకోవడం మీదశాశుక్రులపైన ఆధారపడియుంటుంది. ప్రయాణం, పరిష్కారాలూ, శుభప్రస్తావనలూ, వ్రాతలూ 31, 1 ల్లో మంచి ఫలితం ఇవ్వగలవు.

వృశ్చికం (విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలోకూడా స్వల్పమార్పులతో పరిస్థితులు క్రిందటివారంలాగే యుండే సూచనలున్నవి. ప్రయాణం, పరిష్కారాలూ వ్రాతలూ 31, 1 ల్లో మంచిఫలితం ఇవ్వగలవు. వారాంతంలో వ్యర్థఆలోచనలు కలగడం, స్వప్నంవల్లా, నిద్రాభంగం కలగవచ్చు. ఋణదాతలవల్లా విపరీతఖర్చులవల్లా మనస్తిమితం తప్పుతుంది. 1 శుభవార్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలోపట్టుదలతో లేని ఉత్సాహం తెచ్చుకొనియైనా చాలాకాలంగా పేరుకొనియున్న వ్యవహారాలు పరిష్కరించుకోవడం, కార్యక్రమ పరిసమాప్తి అవసరం. శుక్రుడు వ్యయంలోఉన్నా భోజనశయన సౌఖ్యం కలిగిస్తాడు. ప్రయాణం మానండి. వాతపైత్యప్రకోపం ఎక్కువగా ఉంటుంది.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2, పాదాలు.)

ఈవారంలో గతవారంకన్నా పరిస్థితులు ప్రోత్సాహకరంగా కాన్పించగలవు. 30, 4 తేదీలమధ్య అవసరపడ్డ వ్యవహారాల్లో ప్రవేశంవల్ల ముఖ్యకార్యక్రమానికి ఆటంకాలు కలుగుతవి. శుభప్రస్తావనలూ, పరిష్కారాలూ 29, 30, 4 తేదీల్లో మంచి ఫలితం ఇవ్వగలవు. మీఆరోగ్యం, భార్యాబిడ్డల ఆరోగ్యం 2, 3 తేదీల్లోగా తిన్నగా ఉండదు.

కుంభం (ధనిష్ఠ. 3, 4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు.)

ఈవారంలో మీముఖ్య కార్యక్రమం అనుకున్నట్లు నడిచేసూచనలు లేవు. వ్యాపార, ఉద్యోగ ఉద్యమాల్లో, సమాజంలో చెప్పుకోతగిన మార్పులేమీ యుండవు. త్వరపడి పరిష్కారా లేమీ చేయవద్దు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. 31, 1 ల్లో శుభవార్త వస్తుంది. ప్రయాణం లాభకరం.

మీనం (పూర్వభాద్ర, 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈవారంలో శని వీక్షణభారం తగ్గడంవల్ల నూతనోత్సాహంతో ఉద్యమాదులు సాధించుకలుగుతారు. అష్టమ భాగ్యాధిపతుల పరివర్తనం ఉత్తరోత్తరా మీపరిస్థితుల్లో కొంత ఎగుడుదిగుడును సూచించి మీఓర్పును పరీక్షిస్తుంది. పరిస్థితులను గమనించి పరిష్కారాదులు జరుపుకోవడం మంచిది. ఉద్రేకానికి అవకాశం ఇవ్వవద్దు.

పెన్నార్ వంతెన

తాళిపత్రి, అక్టోబరు 28: ఈ రోజున మద్రాసు గవర్నరు అడ్వైజరు టి. ఆస్టిను గారు పెన్నారు వంతెనను తెరచిరి. తాడిపత్రి మునిసిపల్ కౌన్సిల్ అనంతపూరు జిల్లాబోర్డు వారు గవర్నరుకి స్వాగత పత్రమును చదివిరి. సాయంకాలము వారి గౌరవార్థము విందుచేయబడెను. అనేక ప్రముఖులు వచ్చిరి. (స్వ వి.)

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 28:

వేరుసెనగ: (531 పా॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దంగుణ) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలాఆఫీసువెల 62-0-0. 62-8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి దెక్కురకం ప్లాంకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 150-0-0 పెంకాయ నూనె 38 పౌను గల డబ్బా 1 కి 18-2-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వ రకం 170-0-0

దక్కెర: కామ్పుడు 51-0-9 51-8-9 బంగారు, పెండి: సవరను 1 కి (చిల్లరధర) 45-8-0 పెట్లాలంగారు తులం 65-8-0. పీసుపెండి తులము 100 కి (రెడి) 119-8-0 తులం పెండి 1 కి 1-4-0.

సేల్స్‌టాక్సు, ప్రత్యేకం

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 27.

న్యూయార్కు ప్రత్తి: డిసెంబరు 21.65, 21.68 జనవరి 21.59 / 21.59 మార్చి 21.79 / 21.80 మే 21.80½ / 21.80 జూలై 21.56 / 21.56 అక్టోబరు 20.79 / 20.79 డిసెంబరు 20.59 / 20.64 జనవరి 20.47 / 20.47 మార్చి 20.39 / 20.44.

మిడ్లింగ్ హోజరు	22.18
డిసెంబరు (గరిష్టధర)	21.70
(కనిష్టధర)	21.64

డిసెంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21.64
నిన్న ..	21.73
నేటి ముగింపు వె

Allenburys

FAMOUS PRODUCTS

ఆలెన్ అండ్ హాన్‌బరీస్‌వారి పెక్కు సరకులు యిదివరకు నలెనే తృప్తికరముగా ఇండియాలో మిత్రులకింకా లభించుచున్నవి. యుద్ధకాలంలో రవాణాలు మితపరుపబడి కొన్నచోట్ల అసలే వీలులేకపోయినా, పరిస్థితులు చక్కబడటంతోటే సప్లైలు మామూలుగా సాగింపబడుటకు అన్ని ప్రయత్నాలు చేయబడును.

Allenburys

FOODS • FEEDERS • RUSKS
MALIBORANGE • BYNIN AMARA
PASTILLES • LIXEN • CASTOR OIL

Allen & Hanburys, Ltd.
(Incorporated in England)
CLIVE BUILDINGS, CALCUTTA

మదనకామేశ్వర లేహ్యం

మేహము, నిత్కాక, నిస్సత్తువ, పుక్లపష్టము, అతిమూత్రము హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డర్జీలు చాలును. 20 బలమాల డబ్బీ రు. 2/- వి. పి. 10/- అ. న్యాయలాగు ఉచితము.
పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)
మదరాసు ప్రాంతం—7, కేవలమొదలిపిరి, జార్జిటౌన్.
పెల్లు టాకీస్ ఎదురుగ.

Emergency call

The I.A.M.C. urgently needs Licentiates

The army offers scope for specialization in all branches of surgery and medicine with improved facilities for professional and technical training.

Qualifications: Applicants must be fit for active military duty, below 45 years of age and possess the L.C.P.S., L.S.M.F., L.M.F., L.M.P. or an equivalent medical qualification, entitling them to be registered medical practitioners.

Licentiates receive their commissions direct into the Indian Land Forces and are posted to the I.A.M.C.

"A" CLASS SERVICE: Provides for general service and an opportunity for service overseas. Pay Rs. 400 p.m. for 2nd Lieuts. to Rs. 1,350 p.m. for Lieut.-Colonels.

"B" CLASS SERVICE: For service within Indian limits. Maximum promotion to rank of Captain. Pay from Rs. 250 p.m. for 2nd Lieuts. to Rs. 550 p.m. for Captains.

SPECIAL PAY AND ALLOWANCES to officers of either "A" or "B" class service:-

Antedate of Commission up to 2½ years reckoning for pay and promotion at the rate of 3 months for every year of professional experience. *Specialist Pay* amounting to Rs. 100 p.m. *Charge or Command Pay* from Rs. 30 to Rs. 240 p.m. *Outfit Allowance* Rs. 733. *Gratuities* one month's average pay for each completed year of service. *Pensions* Disability, Family and Widows' Pensions, as laid down by Regulations for I.A.M.C.

Full particulars and application forms obtainable from:-The head of the Provincial Medical Department (Surgeon-General or Inspector General of Civil Hospitals) or the Director-General Indian Medical Service, New Delhi, or from Officers Commanding, Indian Military Hospitals or the Director of Medical Services, G.H.Q. New Delhi.

Indian Army Medical Corps

Full particulars and application forms obtainable from the head of the Provincial Medical Department (Surgeon-General or Inspector-General of Civil Hospitals) or the Director-General, Indian Medical Service, New Delhi, or from Officers Commanding Indian Military Hospitals or the Director of Medical Services, G.H.Q., New Delhi.

AAA 1029

[కథ]

నిజం చెబితే—

శ్రీ క్రొవ్విడి లక్ష్మన్న

ప్రొఫెసరు ప్రకాశరావంటే తెలియనివాడు లేడు, అంత మహాపట్నంలో కూడానా. స్కూలు ఫైనలు చదువుతూ ఎప్పుడు కాలేజీపెట్లు ఎక్కుతానా అని ఉవ్విళ్లూరే కుర్రవాడి మొదలు ఎం. ఏ పరీక్షకి కూర్చోబోయే ఘనాఘనవిద్యార్థివరకూ అందరూ ఆయన్ని ఆతిథ్యగౌరవాలతో చూస్తారు. ప్రొఫెసరుకి అంతపేరు రావడానికి కారణాలుగూడా ఉన్నాయి. అవన్నీ తెలియనివిషయం లేదు. తనకాలేజీలోనే కొన్నిక్లాసులకి యింగ్లీషు, మరికొన్ని క్లాసులకి దేశచరిత్రా, ఇంకొన్నిటికి ఆర్థికశాస్త్రం, వేరేకొన్నింటికి తర్కవేదాంతాలూ చెప్పడమేకాకుండా, ప్రక్కనున్న "లా" కాలేజీలో న్యాయశాస్త్రోపన్యాసాలుగూడా యిస్తూండేవాడు వారానికి కొన్నిగంటలు. ఈయన ఉపన్యాసం ఒకమారు విన్నవాడు "ఫలానా విషయం ప్రకాశరావుగారే చెప్పాలి, చదువుకి సార్థకత ఇప్పుడే సిద్ధిస్తుంది" అంటాడు. ఇన్ని సంగతులు యింత సూక్ష్మంగా ఎలాగ సంగ్రహించేడా అని విస్తుబోవనివాళ్లులేరు. పైగా ప్రకాశరావు అమెరికా, ఇంగ్లండు, జర్మనీ మొదలయిన దేశాల్లో అత్యున్నతే మయిన డిగ్రీలనీ పట్టాలనీ పొందేడు, అన్ని తౌలబూలు గోను. విదేశీయపత్రికలు ఎన్నో ఈయనవ్యాసాల్ని నేటికీ యాచిస్తూఉంటాయి. ప్రజానీకానికి ఈయనంటే వ్యామోహంకలగడానికి యింకోకారణంగూడా ఉంది. ఉపాధ్యాయుడు - శిష్యుడు అనే భేదమే లేదు ఆయనకి. ఆయనక్లాసు "కాఫీహౌసు"లాగ ఉండేది; మేజాలమీద పుస్తకాలకి బదులుగా కాఫీకప్పులూ బిస్కత్తులూనూ. రిఫరెన్సుపుస్తకాలకేర్లు మాత్రమే యిచ్చి వాటిల్లో యేముందో చెప్పేవాడు కాదు. లైబ్రరీలలోకారికే విషయం వర్తివి చవ్వణంగా క్లాసుల్లో చెప్పడం వృథాకాలయాపనం అనేవాడాయన. ఫలానాపుస్తకాల్లో ఫలానాప్రకరణాలు చదువుకోమని చెప్పి, తాను విదేశాల్లో చదువుతూన్నప్పుడు తన ప్రొఫెసరు ఆయా రచయితల్ని ఎలాగ విమర్శించేడో, తాను స్వంతంగా చేసిన పరిశోధనలో యిదంతా చెప్పేవాడు. తన అభిప్రాయాలు చాలా అద్భుతజనకంగా ఉండడంచేతా, అటువంటిఅమూల్యవాక్యాలు మరితేలికాలేజీలోనూ చెప్పకపోవడంచేతా, చాలామట్టుకు ఫస్టుక్లాసులన్నీ ఈయనశిష్యులకే వస్తూఉండేవి. అంతేకాదు ఆయన్ని "జీనియస్" అనేవారు.

ప్రపంచంలో యించుమించుగా ప్రతీ మేధావికీ యేదో ఒకవికారం ఉంటుంది. కాబోలు! న్యూటను తన ప్రాణాల నయినా యిచ్చేవాట్టగాని తన పెంపుడుపిల్లులకి ఈ ఈతబుద్ధిత్రేమయినా యిబ్బంది కలగనిచ్చేవాడు కాట్ట. ప్రకాశరావుగారి వికారం మరోవిధంగా పరిణమించేది. ఒకసారి ఓ పెద్దతర్కపండితుడు ఏదో సందేహనివారణ చెయ్యమనేదానికి, అతను కోరు విప్పీవిప్పకుండానే, "అయ్యా, తమరు చెప్పబోయే విషయం చిరకాలంనుంచీ వింటున్నాను. అందులో విషయమే లేదు కనక సందేహానికి అసలు తావు లేదు. ఇహ మీరు మీ క్లాసు భావం పహించండి." అని కర్రవిరిచినట్టుగా అనేశాడు. వెంటనే ఫలానా పుస్తకాల్లో ఫలానా ప్రకరణాల్లో ఈరాద్ధాంత సిద్ధాంతాలన్నీ జరిగి ఫలానాలాగ తీర్పుకి వచ్చేయని చెప్పేసనుకోండి. కాని, అంతత్వరగా చెప్పి చెప్పకుండానే చెప్పబోయేవిషయం గ్రహించే సూక్ష్మబుద్ధి యితని కుందని అవతలవాడి కెలాగ తెలియడం? సంగమాయించిపోతోడు. మరోమాటు ఓ విద్యార్థి రెండు ఆంగ్లపదాలకి ప్రయోగభేదం అడిగేసరికి "మీనాన్నగారు అనడానికి బదులుగా నీ అమ్మనుగడు అంటే ఎలాగ వుంటుం"దని నోటికి తాళం వేశాడు.

అయినా తనవిద్యార్థులంటే ఈయనకి అవ్యాజప్రేమ. పరీక్షరోజుల్లో ఒక బీద విద్యార్థికి అస్వస్థతగా నున్నాడని తెలిసి తగినచికిత్స తాను చేయించడమే కాకుండా, పరీక్షలన్నాళ్లూ తన మోటరుకారు ప్రత్యేకించి వాడికోసమని వదిలేశాడు. మొత్తంమీద ఈయనపేరు చెప్పినా, యీయన క్లాసన్నా మహారసవంతంగానూ, సుకోరంజకంగానూ ఉండేది.

ఇలాగ ఉంటూ ఉండగా, ఆకాలేజీ ప్రిన్సిపాలు ఇంగ్లండు వెళ్లేడు ఎందుకోను. ఇంతట్లోకే క్రొత్త సంవత్సరం రావడం, చాంతోపాటు బిరుదులపట్టీ వెలువడడం కూడా జరిగేయి. అందులో ప్రిన్సిపాలుగారికి రావుబహద్దరుబిరుదు వచ్చింది. ఇహనేం? ఆనాడు కాలేజికి సెలవు. ప్రిన్సిపాలుగారికి ఈ గౌరవం లభించినందుకు వారి సభినందిస్తూ ఒక కేబిల్ యివ్వడానికని ప్రొఫెసర్సు సమావేశం ఏర్పరచేరు సాయంత్రం. సభకి అందరూ వచ్చేరు. పెద్ద పెద్ద ఉపన్యాసాలిచ్చి తేమ తేమ ఆమోదాన్ని తెలుపుకుచేశారు. మామూలుగా జరిగే తంతూ అంతేను. తన అలవాటు ప్రకారం ప్రకాశరావుగారు ఓమూల మూర్చోవడంవల్ల ఆయన టర్ను చివరకిగాని రాలేదు. "ఏవండీ, ప్రకాశరావుగారూ! ఈ విషయం మీకుగూడా అంగీకారమేగా?" అన్నా దన్యతుడు.

అంతేతో పనిస్తాడూ ప్రొఫెసరు? కుర్చీలోనుంచి లేచి వెళ్లి ప్లాటుఫారం ఎక్కి చిన్న దగ్గ దగ్గి గొంతుక సవరించుకుని కెమ్మదిగా ప్రారంభించేడు. "అయ్యా! నాకు సహాయపడ్డవాణిని నేనూ బహుగౌరవించడం సహజం. అలాగ్గానే సర్కారు నాఖుశీలో వుండి వారికి సాయపడ్డవారికి ఈ బిరుదులు తప్పకుండా చెల్లుతాయి. మన కాలేజీకి గవర్నమెంటుకీ దగ్గర సంబంధం లేనేలేదు. అంచేత యీ బిరుదు మన ప్రిన్సిపాలుగారికి ఏ సందర్భంలో యిచ్చేరో నాకు బోధపడ్డంలేదు. ఇటువంటి బిరుదులవల్ల సంఘంలో వారి హోదా హెచ్చుతుంది. అంటే వారికళ్లనేత్రాలు వస్తా యన్నమాట. మన వృత్తి కేవలం జ్ఞానప్రబోధం. అనగా, ప్రజల విజ్ఞానాన్ని వృద్ధి గొంతించి, వారికి జ్ఞాన వినయాలు చేకూరేటట్టూ, అరిషడ్వర్గాలు నశించి నిరాడంబరజీవితమార్గం వారికి లభించేటట్టూ చూడవలసినవాళ్లం మనం. అటువంటిమనం యీ గౌరవ బిరుదకామాంధత్వంలో పడిపోగూడదు. మనకే యిటువంటిపని కూడదంటే, మనకి కులగురువులాంటివా రయిన మన ప్రిన్సిపాలుగారికి యిది ఎంతగా వర్తిస్తుందో వేరే విస్తరించి చెప్పనక్కర్లేదు. కాబట్టి, యీ "గౌరవం" వారికి కలిగినందుకు మనం ఎలా సంతోషించగలమో నాకు దురవగాహంగా ఉంది. ఈ సంఘట్టన దైవికం; మిక్కిలి శోచనీయమైనదీని. కనక, మనం అందరం కలిసి ప్రిన్సిపాలుగారికి మన సానుభూతి తెలుపుచేస్తూ కేబిల్ యిస్తే బాగుంటుం"దన్నాడు.

బస్. అంతే. ఆరూడోవారం తిరక్కుండా ప్రొఫెసరుకి దేవిడీమన్నా!!

వారసులు

[7 వ పేజీ తరువాయి]

లలో, కొమార్తెలకు వాటా ఈయవచ్చును. సర్వాస్తిలో వాటా ఈయవచ్చును. కొమార్తెలకు వివాహము చేయుట హిందువుల విధి అయియున్నది. ఆమె యింకొక యింటికోడలు అవుతుంది. గ్రామము పేరవుతుంది. ఆమెకు స్వయముగా వ్యవసాయము చేయు వసరు లుండవు. ఫట్టంటివారి ఔదార్యము మీద ఆధారపడియుండవలెను. వారిమీద నమ్మిక లేనియెడల, ఆస్తి క్రయముచేసి పైకం రాబట్టుకొనవలెను. కుటుంబ ఆస్తి, యితరులకు సంక్రమించు అవకాశములు ఎక్కువ ఏర్పడును. అర్థిక నిపుణులు, హిందూదేశపు, వ్యవసాయము, సనుకంజ వేయుటకు కారణములు, హిందూసమష్టి కుటుంబము, చిన్నచిన్న చీలికలుగా భూములు విభజించుకొనుట, భూములకు తగు పోషణ, ఎరువు, మంచి విత్తనములు వేయు ఆర్థికపరిస్థితి లేకపోవుట మొదలయినవి కారణములుగ చెప్పుచున్నారు. ఇది నిజమే. ఒక్కొక్క ఆసామికి, 10, 20, 30, 60 సెంట్ల భూమియున్న యెడల, ఏమి బాగు చేయగలడు? వీటినే ఆర్థికముగా పనికిరాని భూము లంటారు.

ఉదరపోషణార్థము, ఏయుద్యోగమో సంపాదించి, యితరగ్రామములకు వెళ్లి, ఈ భూములను, కవుళ్లకు, పాలికి యిచ్చుచుందురు. వీరినే గ్రామములో లేనిభూస్వాము లంటారు. ఈతెగకు, కొమార్తెలుకూడా చెందుదును. యిట్టి పరిస్థితి, తెచ్చిపెట్టుట, దేశీయ ఆర్థిక ఔన్నత్యమునకు మంచిదా? అను విషయము గమనించవలెను. అర్థికనిపుణులు తేల్చవలయును. కొమార్తె ఆస్తినీతీసుకొని వెళ్లి సయెడల, కోడలు ఆస్తి దీసికొనవచ్చును, అనువాదన కలదు. కాని ఆస్తి వేర్వేరు గ్రామములలో ఉండును. రప్పా పద్ధతిని, కలెక్టివ్ సాగుబడి అవలంబించి, వాటాల ప్రకారము, అయిదేజు పంచిన యెడల బాగుంటుంది. అటుల పంచుటకు వ్యవసాయమునకు సహాయము, కృషి పనిచేయవలెను. కొమార్తెలు గ్రామాంతరములో ఉండువారు ఏవిధమయిన సహాయముచేసెదరో ఆలోచించవలెను. ఏకష్టము లున్నను స్త్రీకి ఆర్థికస్వాతంత్ర్యమిచ్చుటకు అభ్యంతర ముండకూడదు.

(2) దౌహిత్రుడు (కొమార్తెకొడుకు) (3) తల్లి (4) తండ్రి (5) సహోదరుడు (తండ్రికి కొడుకు) (6) సహోదరుని కొమారుడు (తండ్రికి కొడుకు కొడుకు) వీరందరు మొదటితరగతిలో 'అ' మొదలు 'ఉ'వరకు చెప్పబడిన వారసులు తరువాత వారసులయ్యెదరు.

రెండవతరగతి

(1) కొడుకుయొక్క కొమార్తె, (2) కొమార్తెయొక్క కొమార్తె, (3) కొడుకుయొక్క కొమార్తెయొక్క కొడుకు, (4) కొడుకుయొక్క కొడుకుయొక్క కుమార్తె, (5) కొడుకుయొక్క కొమార్తెయొక్క కొమార్తె, (6) కొమార్తెయొక్క కొడుకుయొక్క కొడుకు, (7) కొమార్తెయొక్క కొడుకుయొక్క కొమార్తె, (8) కొమార్తెయొక్క కొమార్తెయొక్క కొమారుడు, (9) కొమార్తెయొక్క కొమార్తెయొక్క కొమార్తె.

మూడవతరగతి

(తండ్రిసంతతి) (1) సహోదరుని కొమారుని కొమారుడు, (2) చెల్లెలు, (3) చెల్లెలి కొమారుడు, (4) సహోదరుని కుమార్తె, (5) చెల్లెలి కొమార్తె.

నాల్గవతరగతి

(నాయనమ్మ, తాతసంతతి)

(1) తండ్రియొక్కతల్లి, (2) తండ్రియొక్కతండ్రి, (తాత) (3) తండ్రియొక్క సహోదరుడు, (4) తండ్రియొక్క సహోదరుని కుమారుడు, (5) తండ్రియొక్క సహోదరుని కొమారునియొక్క కుమారుడు, (6) మేనత్త, (7) మేనత్త కుమారుడు.

అయిదవ తరగతి

(తాతయొక్క తల్లి; తాతయొక్క తాత సంతతి.)

(1) తాతతల్లి. (2) తాతయొక్క తాత. (3) తాతసహోదరుడు. (4) తాతసహోదరుని కొమారుడు. (5) తాతసహోదరుని కొమారునియొక్క కుమారుడు. (6) తాతయొక్క చెల్లెలు. (7) తాతయొక్క చెల్లెలి కుమారుడు.

ఆరవతరగతి

[తల్లి తల్లి, తల్లి తండ్రి; సంతతి] (1) అమ్మ అమ్మ (2) తల్లియొక్క తండ్రి (3) మేనమామ, (4) మేనమామ కుమారుడు, (5) మేనమామకుమారుని కొమారుడు, (6) అమ్మ చెల్లెలు, (7) అమ్మ చెల్లెలికొమారుడు.

వీరిలో వీరికి పోటీవచ్చినప్పుడు కొన్ని సూత్రములనుబట్టి వారసత్వము నిర్ణయిస్తారు.

మొదటితరగతి ఒకటవ భాగములో కొంతమంది వారసులు "సైమల్టేనియస్" వారసు లని చెప్పి యుంటిమి. వీరికి ఏవాటాలప్రకారము ఆస్తి వస్తుందో వివరింపబడినది.

(1) వితంతువు, లేక వితంతువులందరికి కలిపి ఒకవాటా (2) యిదివరలో, విడిపోయినను, సమష్టిగాఉన్నను, ప్రతికుమారునికి ఒక వాటా-కొమారుడుచనిపోయి, మనుమడు, మునిమనుమడువున్నా వీరికి ఒకవాటా మాత్రమే వచ్చును. అనగా కొమారుడు చనిపోయినయెడల వారిస్థానే వారిసంతతికి ఒకవాటావస్తుంది.

(3) వివాహిత, అవివాహిత, గొప్ప, బీద, సంతతి, నిస్సంతతి అను విచక్షణలేక, ప్రతికొమార్తెకును సమమువాటా వస్తుంది.

అసలుపద్ధతికి అభ్యంతరము లేనియెడల, వాటాలకు అభ్యంతరము ఉండకూడదు.

వెయ్యిమంది వివాహితలు

భర్తల రాకకై తలవాకిలే ఇల్లు చేసుకున్నారు

లండన్, అక్టోబరు 25: వివాహంచేసుకొని, భర్తలను కదనరంగానికి పంపిన వెయ్యిమంది వయస్సులోవున్న పడతులు తమకు బిడ్డలనుత్తుకునే ముగిసె ఇక తీరే ఎత్తు కనిపించటంలేదనీ, తమ భర్తలు యుద్ధంలోకివెళ్లి చాలాకాలమైనా సెలవు ఇవ్వకుండా వుండటం అన్యాయమనీ తమ భర్తలచూచే భాగ్యం తమకు ప్రాప్తించవలయునని దనిగూడా వారికి విన్నవించారని డెయిలీమెయిల్ వ్రాస్తోంది.

బెజవాడ చేకాకితపు పరిశ్రమ

పామినుకమినుసభ్యుల తనిఖి

బెజవాడ, అక్టోబరు 27: ఫామినుకమినను అగ్రగణ్యుడు సర్ జాన్‌వుడ్ హీడ్‌గారు ఇతరసభ్యులు నేటిదినం బెజవాడలో ప్రభుత్వంవారు స్థాపించిన చేకాకితపు పరిశ్రమ స్థానమునకువెళ్లి, పరిశ్రమ నిపుణులు టి. వెంకాబిగారు వీరికి స్వాగతమొసగి పరిశ్రమయాత్రాలను చూపి ఉత్పత్తికి సంబంధించిన అన్ని వివరాలు తెలిపిరి. ఈ పరిశ్రమ జయప్రదంగ కొనసాగవలెనని సభ్యులు ఆశీర్వదించిరి. (స్వ. వి.)

నెరసిన వెండ్రుకలు

రంగులు వాడవద్దు. మా వాసనమాకు వాడి నెరసిన మీ వెంద్రుకలను 60 ఏళ్ల వరకు నల్లపడుటట్లుచేసికొనుడు. మీకంటి చూపుగూడ బాగుపడును. తలనొప్పి నయమగును. తల కొంచెంగా నెరిస్తే రు 2-8, యింకా కొంచెం యెక్కువగా నెరిస్తే రు 3-8, తలంతా నెరిస్తే రు 5 లు బుడ్డి కొనుడు. మా మాకు పనిచేయకపోతే ఖరీదు రెండింతలు డబ్బు వాపసుచేస్తాం.

Vaidyaraj AKHIL KISHORE RAM,
No. 34, P. O. Katrisarai (Gaya).

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం. టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.
లోకల్ స్టాకిస్టులు:
రవి అండ్ కో, బందర్ వీధి, మద్రాసు.

బహిష్టు నిలిచిపోయిన డా॥ ఖాదిగారి "త్రిఫాల్" బిల్లలో తప్పక బహిష్టు సక్రమముగా జరుగును. రజపాయకరమైనది. వీసా ఖరీదు రు 5-8-0 ఇద్దవసలకోసు వ్రాయండు

B. C. SERVICE 42 (A. P.) Church gate Street, Fort, Bombay (T. No, 21343)

Charming

National's BORATED TALCUM POWDER

IT WORKS LIKE A MAGIC WAND ON THE SKIN IF USED REGULARLY AFTER BATH AND BEFORE GOING OUT FOR A WALK. MAKES THE SKIN SOFT AND DELICATE, & IS SWEETLY FRAGRANT IT IS VERY POPULAR AMONGST MODERN LADIES & THEIR CHILDREN. TRY ONCE AND BE CONVINCED OF IT'S MAGIC EFFECTS.

AVAILABLE AT EVERY BIG STORE OR CHEMIST.

Mfd by:
THE NATIONAL TRADING CO.
MANGALDAS Rd BOMBAY, 2. TELE 33868
ఆంధ్రదక్షిణదేశాలకు ఏజంట్లు:
కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

జాతకఫలములు

జననలేఖ జననకాల మదియలుగాని, ప్రస్తుత యించుమించు వయస్సుతో 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు, కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 వంపులు వ్రాసి రు 2/4/- లుకు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకముకు సంబంధించినవి)గాని ఒక సంవత్సర మాసఫలములకుగాని రు 1/4/- లు అగును. (తాయెత్తులు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,
గోపాలపురం & పోస్టు (వయా) తణుకు, (ఎం. ఎస్. ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

నవయౌవనము

ఇంటుపుట్టికి, శాంతుకత్తికి రమణవిలాసిని యుక్తమైనదనుటందు ఏర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు. 1/4- మదనమంజరిఫార్మసీ, 184, బైనాబజారు, మద్రాసు.
ఏలూరు.—గాల్స్ సుడికల్ స్టోర్సు,
రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కం., సెయింట్‌రోడ్డు.
పాలకొల్లు:—లాండే డ్రేడింగు కంపెని.
పోనూరు:—కే॥ సుడికల్ ఎంపోరియము.
బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రోలరు.
తిరుపతి:—త్రిలింగ సుడికల్ స్టోర్సు, గాంధీరోడ్.
ఉరవకొండ.—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

స్వదేశీ మూలికా ఔషధాలవారి

వీరవర్ధని

శక్తిపాలనుసృష్టియును అభివృద్ధియును అభిలషించువారికిని అయుర్వేదనిలయము, బెజవాడ

కథలుగాథలు

2 వ పేజీ తరువాయి

1509 మొదలు 1529 వరకూ విద్యానగరం రాజధానిగా కటకం మొదలు కన్యాకుమారి వరకూ గల దక్షిణదేశాన్నంతా ఏకచ్ఛత్రంగా పరిపాలించిన శ్రీ కృష్ణదేవరాయల వారికాలంలో విజయనగరం చక్రవర్తుల రాజధానగుటలోనే ఒక నాట్యశాల, ఒక వృత్యశాల వుండేవి. అందులో నాటకాలు ప్రదర్శించేవారు. రాయలవారే సంస్కృతంలో జాంబవతీకల్యాణం అనే నాటకాన్ని రచించి శ్రీవిరూపాక్షస్వామివారి వసంతోత్సవ సమయములో ప్రదర్శింపజేశారని ఆనాటకంలోనే వుదాహరింపబడింది.

రాయలవారి రాణివాసస్త్రీలు ఇతరులకు కనబడకుండానే అక్కడ ప్రదర్శింపబడే నాటకాలను రాణి ఆనందనిమిత్తానికి తగిన ఏర్పాటులు లుండేవి.

ఆ కాలంలో సంస్కృత నాటకాలను రాజధానులలోనే ప్రదర్శించేవారు. జనసామాన్యాన్ని ఆకర్షించే యక్షగానాలను పట్నాలలోనూ పల్లెలలోనూ ప్రదర్శించేవారు. ఈ యక్షగానాలనేవి దేశభాషలలో నుండేవి.

వీటిలో ఎక్కువగా పాటలుంటివి. నటీ నటులు అనేకవాద్యవిశేషాలమధ్య ఆ పాటలను పాడుతూ నృత్యంచేస్తూ అభినయించేవారు. ఒకపాత్ర ప్రవేశిస్తూ తాను ఎవరో చెప్పుకుంటూ ఒక పాట పాడే పద్ధతి ఇప్పటి పీఠికాటకాలలో కూడా కనపడుతూనే వుంది.

కృష్ణదేవరాయలవారి కాలంలో రచించబడి ప్రదర్శించబడే యక్షగానా లేవీ ఇప్పుడు కనబడడం లేదుగాని "తాయికొండనాటకమ"నే ఒక నాటకమున్నూ, "కంగాపతరణయ"నే ఒక నాటకమున్నూ ఆ కాలంలో వున్నట్లు చరిత్రాధారాలు కనబడుతున్నవి.

తరువాత ఒక నంద సంవత్సరాలకు తంజావూరును పరిపాలించిన తెలుగు నాయకుల ఆదరణాండ రచించబడిన యక్షగానాలు మాత్రం ఇప్పటికీ నిలిచిఉన్నవి. అలాంటివి ఒక నందదాకా సరస్వతీమహాలుగ్రంథాలయంలో కనబడుతున్నవి.

ఆ కాలంలో నాటకాలను ఆడేవారిలో స్త్రీలు పురుషులు కూడా వుండేవారు. సర్వసాధారణంగా ఈ నటీ నటులు కళోపాసకులుగా వుండేవారు. ఇలాంటి నాటకాలాడే వారి "మేళా"లున్నట్లుకూడా అప్పటి గ్రంథాలవల్ల కనపడుతూ వున్నది.

రంగస్థలంమీద ఇప్పటిలాగనే ఒక తెర వుండేది. తెరలోనుంచి పాత్రధారులు వెలువడి వచ్చేవారు. వారు వకరకాల వేషాలను వేసేవారు. రంగస్థలమువిూద గంగానది, కైలాసపర్వతము, ఉద్యానవనములు, అడవులు, వన్యమృగములు, పశుపక్ష్యాదులు కన్నులకు కట్టినట్లు ప్రదర్శించేవారట.

పాత్రధారులు తమతమ వేషాల కుచితములైన దుస్తులు, ఆభరణాలు ధరించేవారు. నవరత్నఖచితములైన బంగారు సరులలాగ కనబడేటట్లు లక్కతోను, రంగుతోను, పరకు తేరుతోను ముచ్చిపని చేసిన దుస్తులను తయారుచేసి వాటిని ధరించేవారు. వీణమొదలయిన వాద్యములతో కొందరుస్త్రీలు గానం చేయడంతో నాటకం ప్రారంభమయ్యేది. తరువాత సూత్రధారుడు రంగస్థలంమీదికి వచ్చి నాందీపద్యములను నడివి, నాటకం పేరు, నాటకాన్ని రచించిన కవిపేరు చెప్పి, తెరవెనుకకు వెళ్లగా పాత్రధారులు ప్రవేశించేవారు. నాటకప్రదర్శనం ముగిసిన తరువాత సభాసదులు నాటక మాడినవారిని సమ్మానించేవారు.

ఈవివరా లన్నీ పింగళి సూరనార్యుని ప్రభావతీప్రద్యుమ్నంలో ఉదాహరించబడినవి. పింగళి సూరన కృష్ణదేవరాయల తరువాత కొంతకాలంవరకూ జీవించి యున్నట్లు శాసన దృష్టాంతరా లున్నవి:

ప్రభావతీప్రద్యుమ్నంలో "సేనాగాక ఇంకా ఆకాలంనాటి అనేక ప్రబంధాలలోకూడా నాటకప్రదర్శనాలనుగురించి వివరాలున్నవి. కందుకూరి రుద్రకవి రచించిన నిరంకుశోపాఖ్యానంలో "తరుణయౌవనలక్ష్మి" నర్తనము సూపె, నధికతరమైన తెరతీసి నంతలోనె, బిత్తరముజూపు పాతిరకత్తెవోలె" అనే పద్యభాగంలో రంగస్థలంమీది తెర వర్ణించబడింది. మనుచరిత్రలోను, వసుచరిత్రలోనూకూడా నాటకశాలలు పేర్కొనబడియున్నవి.

1514 వ సంవత్సరంనాటి ఒక శాసనములో "తాయికొండనాటకము"ను బహురమ్యంగా ప్రదర్శించే చేగయ్య కుమారుడైన "నట్టువ నాగయ్య"పేరు పేర్కొనబడియున్నది. పోతవరగ్రామకాపురస్తుడు నట్టువ తిమ్మయ్య కొమార్తెయైన ఒక నర్తకిపేరు కూడా వుదాహరించబడియున్న దని డాక్టరు సేలటూరి వెంకటరమణయ్యగారు విజయనగర రాజ్యము యొక్క మూడవరాజవంశనరిత్రలో వ్రాసియున్నారు. (చూడు Studies in the history of the third Dynasty of vijayanagara pp 412)

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి
సుందరి ఎలిగ్జిర్
SUNDARI ELIXIR
ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.
కేటలాగు అందరివద్ద దొరుకును
K. S. Mehta & Co, Madras
హైదరాబాదు ఏజంట్లు
సెంట్రల్ సుడికల్ స్టోర్సు, సికిందరాబాదు.

చౌకధనము! గిరాకీ వస్తువులు!!
యుద్ధకాలపు వైపరీత్యము.
మితవ్యయము నవలంబించి అదనపు ధనమును కూడబెట్టినచో యుద్ధానంతరం యెక్కువ విలువ రాగలదు.
మిత వ్యయముతో నడిపించబడుచున్న
హిందూస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
మచిలీపట్టణము.
లో భీమా చేసి మీ అదనపు ధనమును సద్వినియోగపరచుకొనుడు.
అన్ని జిల్లాల లోను ఏజంట్లు కావలెను.
వివరములకు ప్రధాన కార్యాలయమునకు వ్రాయుడు.
బందరు, 12-10-1944.
తాడేపల్లి శ్రీరాములు,
మేనేజింగు డైరెక్టరు.

ఆంధ్రరహట్ 60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



బలిష్ఠమైన పనిముట్లు! హెచ్చు మన్నిక!

చక్కని పనితనము! నిర్దుష్టమైన నడక!! సరసమైన ధర!!!

ఆరీబు వ్యవసాయదారులకు నారింజరోడులకును, పసుపుతోటలకును, కొబ్బరితోటలకు యెంతలోతు బావులలోనుంచి యైనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా అనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెద్దులగాని, దున్నపోతులుగాని పని చేయుటవల్ల మూడు మోటల నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను నడుపుటకు ప్రత్యేకము కిరసనాయిలు ఆంధ్రికేరోసిను ఆయిల్ మొదలగు ఇతరపదార్థములు ఏమున్నిరావు. సాదాసులు యావత్తు అరిష్టమైన స్టీలు యాంగిల్సుతోను, షాఫ్టింగులతోను తయారుచేయబడినవి. బాబ్బిరిసేమపర్చుటకు అనవసరము. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 గాలముల నీరు తోడుటకు దాని లోతునుబట్టి యియ్యబడును. నాలుగుబలము యెన్నులలో తోడు నాలుగు మోటల నీళ్లు రెండు యెద్దులతోనే వచ్చును.
మాన్యుఫాక్చరర్సు:
డైమండు మెషీనరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.
ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.

ఎంప్రెస్ ఆఫ్ ఇండియా
లైఫ్ ఆస్యూరెన్సు కంపెనీ,
లిమిటెడ్.
మద్రాసు సిటీలోను, ప్రాంతీయములేని ఇతర తావులందును కంపెనీతరపున పనిచేయుటకు, పలుకుబడిగలవారినుండి దరఖాస్తులు కావలెను. సరసమైన ప్రీమియములేర్పడుట మితవ్యయముతోగూడిన నిర్వహణమునకు, క్లెయిములత్వరితపరిష్కారమునకు ఈ కంపెనీ పేరొంది నదిగాన కంపెనీతరపున వ్యాపారముచేయుట చాల సులభము.
మంచి అనుభవము వ్యాపారదక్షత కలవారికి, తీవ్రము. అలవెన్సుమీద డిస్ట్రిక్టు ఆర్గనైజరు ఉద్యోగములు యివ్వబడును.
జీతభత్యాదివరములకు, షరతులకు వ్రాయండి. కమీషనుమీద కూడ.
ఎంప్రెస్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమి.
187, మౌంట్‌రోడ్, మద్రాసు.

కుష్ఠు
ఒక మంత్రి ప్రశంస
ఆనరబుల్ పండిట్ గోదావరిస్ మిశ్రా
M.A.B.T. బిహ్సానుంత్రి.
కటకం, 29-11-43.
మూర్ఖుగోదావరిజిల్లాలోని గోపాలపురములో శ్రీ రెడ్డి కంపెనీవారు కుష్ఠువ్యాధిని తనుచికిత్స చేయుచున్నారని నేను యిందు మూలముగా చెప్పుచున్నాను. లోగడ నాకు తెలిసిన స్త్రీలోగియొకతె కుష్ఠువ్యాధి వారి చికిత్సపొంది రెండుమాసములకాలము లోనే విశేషగుణమును పొందెను. ఆమె యింకను వారి చికిత్సపొందుచున్నది. ఆమె పొందుచున్న అభివృద్ధినిబట్టిచూడగా ఆనతి కాలములో సంపూర్ణారోగ్యమును జనయగలదని నేను నమ్ముచున్నాను. మానవకోటికి భయంకర శత్రువైన కుష్ఠువ్యాధిని నిర్మూలించుచున్న శ్రీ రెడ్డి & కో వారు ప్రజల అభినందనములకు పాత్రులు. వారి చికిత్సా విధానము డాక్టర్లవల్ల హర్షింపబడియున్నది.
(సం.) గో. మిశ్ర,
మినిష్టర్,
ఫైనాన్సు, ఎడ్యుకేషన్, రెవెలప్‌మెంటు & పబ్లిసిటీ.
బొల్లి, సెగ, సవాయిలకు
కూడాగ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితము.
REDDY & CO., (Regd.)
GOPALAPURAM,
East Godavary, TANUKU,

ROVER FOUNTAIN PEN FREE
A SUN RISE (SURYA KIRN) a wonderful Tonic second to none in the world. If you are weak and rundown, try to-day. It will make you a man of true spirit, healthy strong and full of driving force. SUN RI-E is the very best treatment. Price Rs. 4/- per bottle postage free. Simply to popularise the medicine a "Rover" fountain pen with 14-ct. gold nib (England made) will be given free to the first few purchasers of every town through distribution which we send with medicine. Note:-See the remark of "First purchaser" on the V. P. Parcel so that you may be entitled to get the pen free as above. Send order to-day for the medicine as to-morrow may be too late. Such chance comes rare in life. Write in English to:—
THE EUROPEN SCIENCE INSTITUTE & LABORATORIES,
Mchini Bhavan, Ferozepur City (N. I.)
5 (2-69)

లకోటా ప్రశ్నలు

ఈ ప్రశ్నలు వ్రాసి కవరులో యాంటీక్లాక్ పంపిన దేవిమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్లకవరుసహా పంపుటకు రు1/12/- నవగ్రహ వశీకరణయంత్రము రు. 3-8-0 లు. పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

అన్నిదగ్గులు
ఉబ్బసమునకు
ఆయాసమునకు
కాశ్మీర్
దివ్యమైనది
గిరిజా కంపెనీ,
రాజమండ్రి.

భూదూరాధ్యశాస్త్రం సరణి

వారసులు

శ్రీ కామరాజు కృష్ణమూర్తి

ఆస్తి ఏవిధముగా చెందవలయునో ఏర్పాటుచేయక ఒక హిందూవ్యక్తి చనిపోయినయెడల, ఆ ఆస్తి ఏవిధముగా ఎవరికి, ఎప్పుడు, ఎవరితరువాత ఎవరికి, ఏ మాత్రములనొందవలెనో ఆ విధానము ఆ వ్యక్తి సవరణకోరుటలో రెండవభాగములో వివరించబడివుంది.

'కొమారుడు' అను పదము నిర్వచించుచేయబడినది. కొమారుడు అను పదనిర్వచనములోనికి దత్తతకొనబడుట, ద్వయంమూపాయణకొనబడుట, కృత్రిమకొనబడుట వల్లకలిగు అర్థములు వస్తాయి. జానీపుత్రుడు మాత్రము ఈపదనిర్వచనములోనికి రాదు. ఆకవభాగములో - దత్తత గురించి వివరింపబడెను. వీటినూనవలలో 'ద్వయంమూపాయణ', 'కృత్రిమ' విధములయిన దత్తతలు తీసివేయబడినవి. ఈకోడు అమలులోనికి రాకపూర్వం జరిగిన 'ద్వయంమూపాయణ', 'కృత్రిమ' దత్తతలకుమాత్రమే ఈ నిర్వచనం చెల్లుతుంది.

ద్వయంమూపాయణము

'ద్వయంమూపాయణ' కొమారుడు అనగా యిద్దరు తండ్రులకొమారుడు. జనకకుటుంబమునకు, దత్తతకుటుంబమునకు చెందినవాడు. రెండువైపులా ఆస్తికి హక్కుదారుడు. జనకకుటుంబముతో సంబంధము ఉండును. ఇద్దరుతండ్రులకు పిండప్రదానము చేయును. మలబారులో, నంబూద్రికుటుంబములలో యిటువంటి దత్తతలు ఆచరణలో ఉన్నవి. సాధారణముగా ఎగ్రిమెంటుమీద ఇదిఆధారపడియుంటుంది.

'కృత్రిమ'

దత్తత అనగా వివాహమయినను, ఉపనయనమయినను ఒకకులమునకు చెందిన వారిని దత్తతచేసికొనుట. దీనికి ఏయితర అభ్యంతరము లేదు. జనకకుటుంబములో అన్నిహక్కులు ఉండును. ఇంటిపేరు కూడా మార్చుకొన నవసరములేదు. ఆస్తి మాత్రము సంక్రమించును. దత్తతతండ్రి ఆస్తిమాత్రమే సంక్రమించును. ఆయనతండ్రి ఆస్తికి వారసుడు కాడు.

ఉల్లుటము

అనగా కొమార్తెను యిచ్చివివాహము చేసి ఆస్తిలో కొంతభాగము కొమారులతోపాటు ఇచ్చుట. ఈఆచారము రెడ్డి కమ్మవారిలో కలదు. ఈఆచారమునకు కోడులో, అంగీకార మివ్వబడినది.

దాసీపుత్రుడు

కొమారుని, నిర్వచనములో "దాసీపుత్రుడు" రాడు. దాసీపుత్రుడు అనగా, 'దాసీ'లకు జన్మించినవారు. 'దాసీ' అనగా దాసిన, వారకి, గృహములో పనిచేయు శూద్రుడనిపి, లేక పురుషుడుకత్తె. వీరికి జన్మించినవారు దాసీపుత్రులనుదురు. ఆమె వివాహిత, అవివాహిత కావచ్చును. కాని సతీమతమాత్రము, హిందూమత మయి యుండవలెను. శూద్రులలోనూ, దాసీపుత్రులకు, ఆస్తి సంక్రమించును. యితర కులములలో, ఆస్తి పంచుకొను హక్కు, దాసీపుత్రులకు లేదు. శూద్రులకును, క్షత్రియులకును ఈవ్యత్యాసము ఉండుట, హిందూధర్మశాస్త్రమునకు కళంకము. ఈ కళంకము, తీసివేసినందులకు, రావు కమిటీవారిని అభినందించవలెను. ఈకళంకము తీసివేయుట చాలా ఉచితము. ఏకులమునకు, ఏవర్ణమునకు చెందినను దాసీపుత్రులు జన్మించినయెడల, వారికి మరో వర్తి ఏర్పాటులు చేయవచ్చును. హిందూధర్మశాస్త్రములో, అనాదిగా పదునాల్గు రకములు పుత్రులుజాబితాలో నుండిరి. ఈ కోడులో పేర్కొన్నవే, ఆచారములో ఉన్నవి.

వారసులు

వారసులు ఆరు తరగతులుగా విభజించబడిరి. ఒక తరగతితరువాత, యింకొక తరగతివారు దగ్గరవారసులగుదురు. ఒక తరగతివారి వారికి పోయి, వచ్చినయెడల, కొన్ని పేర్కొన్న సూత్రములమీద, వారి సత్వము నిర్ణయించబడుతుంది.

మొదటి తరగతి ఒకటవ భాగమునకు చెందినవారి కందరికి, ఒకేసారి, వారుల ప్రకారము ఆస్తి చెందుతుంది. ఈ తరగతికి చెందినవారిని "పైమున్లైనియసువారసులు" అని పిలువబడుదురు. ఈ తరగతికి చెందినవారు చనిపోయిన హిందువుయొక్క

(అ) పితరుడు.
(ఆ) కొమారుడు.
(ఇ) కొమార్తె
(ఈ) చనిపోయిన కుమారుని కొమారుడు (మనుమడు).
(ఉ) చనిపోయిన కుమారుని, చనిపోయిన కుమారుని, కుమారుడు, (ముని మనుమడు,)

'అ' మొదలు 'ఉ' లో ఉదాహరించిన వారిని "పైమున్లైనియసు"వారసు లందురు. వీరందరు ఒకసారి భాగస్థులవుతారు.

వితంతువు

యింద్రుళ్లో గమనించవలసిన విషయములు గలవు. ప్రస్తుతము అమలులోఉన్న ధర్మశాస్త్రమునకు, ఈకోడులో సూచించినవాటికిని చాలా వ్యత్యాసములు. యితనికి వితంతువుకు, భర్తఆస్తిలో మరణపర్యంతం హక్కుమాత్రమే వుంది! క్రమేణా, 1937వ చట్టముప్రకారము పంబిణీకోరే హక్కువచ్చినది. భర్త, సుష్టికుటుంబంలోనుండి విడిపోయి చనిపోయినయెడల, ఆస్తి వితంతువుకు సంక్రమించినయెడల, ఆమెకు, ఆస్తిలో శాశ్వతపు హక్కు మాత్రమే కలదు. ఈపదనిర్వచనప్రకారము ఆమెను వారసురాలు అంగీకరించారు. ఆవితంతువునకు ఆమెకు యివ్వబడిన వాటాలో, సంపూర్ణమైనహక్కులు వుంటాయి. 'వారసు' అనుపదములోనే ఆమెకు సర్వ హక్కులు ఉంటవి.

కొమార్తెలు

కొత్తగా కొమార్తెలకు తండ్రిఆస్తిలో వాటాఈయబడినది. పుత్రులతోబాటు కొమార్తెలకు హక్కు ఈయబడినది. స్త్రీల యొక్క ఆర్థికపరిస్థితులు బాగుపరచు ఉద్దేశ్యముతో, స్త్రీసంఘముల ప్రోద్బలముతో, సంఘసంస్కర్తల ఆశీస్సులతో, ఈపదవరణచేయబడింది. ఆశయములుమంచివి. స్త్రీ ఆర్థిక అభివృద్ధి, ఆర్థికస్వతంత్రతకోరు వారలలో నేను ఏమాత్రము చెందుదును. కాని కొన్నియిబ్బందులు ఉన్నవి. మనవిచేస్తాను. ఈచట్టము వ్యవసాయపుధరములకు, యిప్పుడు వర్తించకపోయినను, దక్షిణలో, రాష్ట్రీయప్రభుత్వమువారు అమతి యిచ్చెదరని ఆశయము. ఇదివరకే కమిటీవారి నివేదికలలో చెప్పియుంటిని. తప్పక వ్యవసాయపుధరములకు వర్తింపచేసెదరు. మనలో, ఆస్తిగలవా రందరు, ఆస్తిఅంతా స్థిరాస్తి రూపకముగా అర్జించెదరు. బ్యాంకులలోవుంది, వడ్డీమీద ఆధారపడువారుఅరుదు. లక్షాధికారులు, ధనికులు, కంపెనీలలో, షేర్సు, రైల్వే కంపెనీలలోను, మొదలయినవాటిలో వాటాలు కొనెదరు. యిటువంటి పెట్టుబడు

[6 వ పేజీ చూడుడు]

లంబాడీలు

జాతి సాంకర్యం హెచ్చు

శ్రీ ఏ. ఎం. సోమసుందరం

ఇప్పటికీకూడా లంబాడీలలో ప్రయోగాలంటే భాలానమ్మకం. మ్యాజిక్ వల్ల ఏప్రయోజనాలు జబ్బులనయం చెయ్యవచ్చని వాళ్లకు దృఢవిశ్వాసం. పీటిమూలంగానూ వాళ్లలో తెప్పించాలు జరుగుతుంటవి.

పీళ్లల్లో 'భగత్' అనేపూర్వాచారమును ఒకడు ఉంటాడు. పీకి ప్రశ్నాంతేత నయ్యాలు వాళ్లదగ్గిరికి రావని పీళ్లనమ్మకం. భర్తమంచాలక ఎవరికైనా, రోగంవచ్చినా, సంతానపుట్టినా అని ప్రయోగంవల్లనే వచ్చిందంటం సామాన్యంగా జరుగుతుంది. అప్పుడప్పుడు జబ్బుపడ్డవాడిబంధువులు భగత్ దగ్గరకు వెళ్లి "అయ్యా! మాకు ప్రయోగం చేసిం దెవరో తెలియ్యండి! ప్రయోగం తిప్పండి"అని వేడుకొంటారు! సామాన్యంగా పూర్వకాలంలో స్త్రీని "డాకిను" - అంటే మాంత్రికురాలు - అని అనుమానించేవారు. మాంత్రికురాలు తిక్కిన వాళ్లల్లో వ్యాధులు కల్పించినందుకు శిక్ష ఏమిటో తెలుసునా? స్త్రీహత్య!

అసలు ఎవరికైనా జబ్బుచేస్తే ఒక 10,15 మందికలసి భగత్ (పిల్లే 'జంతో'అంటారు) దగ్గరకు వెళ్లి అడుగుతారు. భగత్‌కి ఈ వచ్చినవాళ్లల్లోఉన్న ఒక మనిషికి, రహస్యంగా ఒక ఒడంబడిక ఉంటుంది. సంపాదించిన దాంట్లో కొంతభాగం పీకికిచ్చేటట్లుగూ, రోగంవచ్చినవాడి ఇంటిరహస్యాలు యావత్తూ చెప్పేటట్లుగూ ఆ ఒడంబడిక.

పీళ్లు రాగానే రేపుప్రొద్దున రమ్మంటాడు భగత్. ఈలోగా, తనరహస్యపు మనుష్యుని ద్వారా అంతా కనుక్కుంటాడు. భగత్ మాహాత్మ్యం పరీక్షించటానికి గాను, దారిలో ఒక ఎముక ఏరోడ్డు పక్కనో పాతిపెడ్తారు. భగత్ వాళ్లు పాతిపెట్టినస్థలం చెప్పాలి. వాళికి చెప్పటం ఒకకష్టంకాదు. రహస్యం చెప్పేమనిషి వుండనే వున్నాడు గదా.

అసలు జబ్బుసంగతి, ఎన్నిగోడలుదాటి బాధపడుతున్నదీ, దీనికి ఎవరు కారణులయిరదీ గబగబ చెప్తాడు. వెంటనే భగత్‌తో ఎందుకు ఎముక పాతినారు? అని ప్రశ్నిస్తారు.

దీంతో అందరికీ హడల్! చెంపలువేసుకొని క్షమాపణకోరుతారు. వెంటనే కొన్ని కొబ్బరికాయలు నిమ్మకాయలు - కొంతడబ్బు, ఒకగోవతి చెయలయినప్పుడు పట్టవు.

దురదృష్టవశాత్తు ఈ ప్రయోగంచేసిన వేరెవరుంటారా ఏపిల్లలు గల తల్లి నెత్తిమీదో పడుతుంది. ఇందులో ఒకరుమృత్యువుకు మేలుంటే, భగత్‌కి ఎవరిమీద నైనా కోపం ఉన్నా, ఈర్ష్యకలిగి, విరోధంకలిగివున్నా, ఆమనిషిగాదా ఈదారుణకృత్యాన్ని చేస్తాడు.

వెంటనే ఆస్త్రీని తీసికొనిరావడం. ఆమె నర్తకాని ఆమెమనుమరులు కాని ఆమెను చంపవచ్చు. లేదా అపరాధం వెల్లింపవచ్చు. లేకపోతే, భార్యపోయిన దుఃఖానికి తోడుగా పీల్లి తింగాలోనుంచి వెళ్లగొడతాడు.

కంబల్లికి, అనే పోలీసు సూపరింటెండెంటు ఈవిషయమై ముచ్చటిస్తూ, ఇటీవల, ఒక మనుషులితల్లిని, ఆమె ముగ్ధరుపసూళ్లు, భగత్ క్రేరేపణవల్లనుం చేశారని వ్రాశాడు. కాని ఈ పాపకార్యం చూస్తేగ అక్కడి వాళ్లంతా రిపోర్టు చేశారుకట్టుకట్టి. భగత్‌కి 7 సంవత్సరాల శిక్షతో, ఈపద్ధతి ఇప్పుడు లేదు. కాని, మరణానికి బదులు, విపరీతమైన జరిమానాలు కులంలో వసూలు చేస్తారు.

అసలు ఈదుర్మార్గులు కందుకి మూర్ఖదగ్గర పాశాలు వేస్తే ప్రజుగ్గులు కొందరున్నారట. ఈవిధంగా వాళ్లతిండాల్లోనే కిరాతకాలు జరుగుతూ ఉంటవి!!

ప్రస్తుతం లంబాడీలుచేసే నేరాలన్నీగూడ అంత అపాయకరమైనవి గావు. ఎక్కడో దేవరకొండతాలూకాలో మాత్రం కొద్దిగా దోపిళ్లుచెయ్యటం ఉన్నవేగాని, అవైనా ఇప్పుడు తగ్గినవి.

కాని పీళ్లు చేసే నేరాలు సామాన్యంగా, పశువులను ఎత్తుకోపోవటం, తప మందులో కల్పుకోవటం, ధాన్యం దొంగిలించటం మొదలైనవి అయిఉన్నవి.

పీళ్లు పశువులను పుల్లరికి మేపుతారు. మాగాణీప్రదేశాలనుండి పశువులను తీసికొని వచ్చి, వాటియజమానులకు ఒప్పచెప్పేటప్పుడు, 2, లేక 3 దొంగిలించి, ఏపెద్దపులో, చిరుతపులో వేశిందని చెప్తారు.

కొంతమంది ఒకపుల్లో ఎద్దుల్ని దొంగిస్తారు. ఇంకోపుల్లో బండిని కొంగిలిస్తారు. ఈరెంటిని కలిపి, ఎక్కడో అమ్మేస్తారు. ముఖ్యంగా జగ్గయ్యపేట, సూర్యాపేటల దగ్గర నివసించేవాళ్లు ఈపని చేస్తారని వినికిడి.

మరికొంతమంది ఏఆవునో దొంగిలించి, తమ పెద్దమందల్లో కలిపేస్తారు. దానిని పట్టుకోటానికి గాని, నష్టంచేటానికి గాని వీలులేకుండా కొమ్ములుకొయ్యటం, చెవులు గాని తోకగాని కొయ్యటం చేస్తారు.

పందినిగాని, మేకనుగాని దొంగిలిస్తే అసలు ప్రాణి కన్పడకుండా చంపివేసి తింటారు. సామాన్యంగా కులపంచాయితీలో ఇట్లాంటి నేరాలే ఎక్కువగా విచారిస్తూ, ఉంటారు.

లంబాడీలలో దొంగతనాలు చేసేవాళ్లే అంటే కన్నంకొంగతనాలుచేసేవాళ్లుగూడా ఉన్నారు. ఇంకేగాక ధాన్యపుబస్తా పోతుంటే, దొరకనంతా వచ్చి బంకివాకి తెలియకుండానే ఒకటో రెండోబస్తాలు దొంగిలించేవాళ్లుగూడ ఉన్నారు.

పూర్వకాలం ఎవరికైనా ఆడవాళ్లని ఎత్తుకోవటమే, వాళ్లని ఇంకోళ్లు గుర్తుపట్టకుండా, వాళ్ల రెండుపలుగాటి ఒకటి మైరసం పోసి కాల్చేవాళ్లు. లేదా అంటే నాలుగు తెగకొట్టేవాళ్లు. ఇంకేగాకుండా మాయచేసి, కెత్తుకుందువ కష్టిస్తే వనికి నేనే భారం వారం కిళ్లల్లో అమితంగా ఉండేది.

ఇల్లా పీళ్లు నేరాలుచెయ్యటానికి గల ముఖ్యకారణం పీళ్ల ఆర్థిక దురవస్థ. దీనికి తోడు పరసంబంధమైన మూఢవిశ్వాసాలు. బ్రిటీషు ప్రభుత్వం మనదేశంలో స్థాపింపబడి, పైళ్లు వేసేటంతవర్యంతం, పీళ్లే దేశంలో ముఖ్య సరఫరాదారులు, పైళ్లు వచ్చినతర్వాత పీళ్ల వ్యాపారం పడిపోయి, ఆర్థికంగా దెబ్బతిన్నారు. దాంతోపాటే జీవనోపాధిలేక, నేరాలుచేసి కొంతకాలం బ్రతికారు.

లంబాడీలలో, డుబోయిస్ అన్నట్లు మహారాష్ట్రుల సంపర్కం, రాజపుత్రుల సంబంధం ఉన్నది. అసలు పీళ్లది రాజపుత్రస్థానం. పీళ్లు ఒక తిరుగుబోతుజాతి. పీళ్లలో జాతిసాంకర్యం హెచ్చు. మాటతేనం, క్రౌర్యం పీళ్లల్లో ఎక్కువగా కన్పిస్తున్నది. సామాన్యంగా రాజపుత్రస్థానంనుండి వచ్చిన ప్రతివిషయంలోనూ జాతీయంగా నేరాలు చేసే జాతిగా చూపబడుతున్నది. మరతేనాకి అప్పగించేటప్పుడు వచ్చే కష్టాలవాళ్లకి, లంబాడీలకు కొన్నిపోలికలు ఉన్నవి. కాని ఇవి బహుకారణంగా ప్రత్యేకంగా తీసికోవాలసిన విషయాలు. శాస్త్రీయమైన దానికి వాటిని ప్రతిబంధకాలున్నవి.

వాళ్లసాంఘిక విధానాన్ని మార్చి, నేరాలుచెయ్యటం మానిపించాలి. కొన్ని కొన్నిచోట్ల నేరాలుచేసేవాళ్లే లంబాడీ జాతికి కెంపుకాగారు. కిళ్ల మతము అనాగరికమైన పనులుచేత, బాల్యవివాహాలు మున్నా, ఎల్లాంటిఘోరాలకి లోబడుట మన్నా, మతే నమ్మకాలని అడ్డంపేసికోవచ్చు.

పీళ్లు బహుత్రాగుబోతులు. సి. పి మొదలయిన రాష్ట్రాల్లో కొంగతనంగా సారాయి తయారుచేస్తారని గ్రిన్సన్ వ్రాస్తున్నాడు. త్రాగుడు జాతిని పీలిచింగా అధోగతికి తీసుకుపోతుంది. అందరకూ విదితమే!

చేపనుకు లేనివారికేరు

జెప్పినందుకు శిక్ష

తాడిపత్రి, అక్టోబరు 23: పేరూరు గ్రామంలో ఉంటూన్న ఆన కటుంబీకులు తనఇంట్లోనే ఉంటున్నారని చెప్పి రేపను నప్పయి యొక్కువ తీసికొనిన పేరమునకు కుమ్మట్ల పెదశోటయ్య అనే వయసుకు మేజస్ట్రేటుగారు 800/- జరిమానా విధించి, జరిమానా కట్టనిచో నూరు దినాలు విడిశిక్షలు. (వ్య. వి)

Making "West End" Watches for you



మెయిన్ స్ప్రింగు,
గడియారమును నడిపించే శక్తిగంటి మెయిన్ స్ప్రింగు. అది సన్నని పొడుగాటి పందని పెంపకు పుక్కురేరు. బారెల్‌లో గట్టిగా చుట్టబడి యుండును. అది వదులైన కొద్దీ, దాని శక్తి యితర చక్రాలద్వారా యెస్కేపు చక్రానికి ఆపాదిల్లును. నిపుణులు తయారుచేసుగరిగే శ్రేష్ఠమైన పనిముట్లుగా "వెస్టు ఎండ్" మెయిన్ స్ప్రింగులు ప్రతి పరీక్షలో నెగుగును.
పదార్థాలు సరిగా లేనందున ప్రకటించిన రకాలన్నీ దొరకక పోవచ్చును. బొంబాయిలో వున్నవరకు ఆర్డరు నిర్వహింపబడును. ఇతర సీపర్ కంట్రోల్ ఆర్డరు క్రింద. కేటాయింపలేనందుకు చింతిల్లుచున్నాము.
దోపు
16" సైజు
నికెల్ సిల్వర్ కేసు .... రు. 26/-
వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి & కలకత్తా.
WEST END WATCH CO.
BOMBAY CALCUTTA

అఖండ హిందూస్థానం

శ్రీ వోగేటి సాంబమూర్తి

ఉత్తరమునహిందూకుష్పర్వతములనుండి, దక్షిణమున కన్యాకుమారివరకు వ్యాపించి హిందూబౌద్ధసమతులకు పుట్టినిల్లై, పుణ్యక్షేత్రములు తీర్థములు కలిగియున్న విశాలదేశమే అఖండహిందూస్థానము.

శ్లో. గంగాచ యమునా చైవ
గోదావరి సరస్వతి,
నర్మదా సింధు కావేరి
జలేఽస్మిన్ సన్నిధిం కురు.
అయోధ్యా మథురా మాయా
కాశీ కాంచీ అవంతికా,
పురీ ద్వారావతీచైవ
సప్తైతా మోక్షదాయికాః.

అను విషయము అందరికీ విదితమే. భరతఖండప్రవర్తి యేకచ్ఛత్రాధిపత్యము వహించినందునే దీనికి భరతవర్షమనుపేరు వచ్చినది. భరతవంశజులను ధర్మరాజు యేకచ్ఛత్రాధిపత్యము వహించి దీని యఖండత్వమును స్థిరపరచెను. చెంగిస్‌ఖాన్ మొదలునవారు దేశముపై దండెత్తుకుంటూ "ముస్లింప్రభువులు ప్రతిఘటించి జాతీయతను నిల్లకించిరి. చరిత్రవిశారదుడను బిన్‌కెంటుస్మిత్ దీని యఖండత్వమును స్థిరపరచిరి. నేడు బ్రిటిషు పాలకులు యింకేగాకు చక్రవర్తులై యున్నారు. ప్రస్తుతము ముస్లింలీగునాయకులైన జనాబ్ జిన్నాసాహెబుగారు మెదటు కాంగ్రెసువాదులే. కాశ్మీర పండితకవీశ్వరుడు శ్రీజనాబ్ మహమ్మద్ ఇక్బాలు సాహెబుగారు "హిందీహైహిందు, పతిన్‌హైహిందుస్థాన్ హమారా" అను జాతీయగీతమును గానముచేసిరి. తరువాత తెర మారినది. పాకిస్థాన్‌వాదము బయలుదేరినది. పాక్ అనగా పవిత్రమైన స్థాన్ అనగా దేశము. పాకిస్థానము అనగా పవిత్రదేశము. మహమ్మదీయు లెక్కువగా నుండు ప్రాంతములే పవిత్రములట. అయితే యిస్లాంమతప్రవర్తకుడు మహమ్మద్‌పైగంబరుగారు జన్మించుటకుపూర్వ మనేక వేలసంవత్సరములనుండి నేటికాలమునకు సంగా సింధు ప్రాంతములు హిందువులకు పవిత్రమైనవని జనాబ్ జిన్నాసాహెబుగారికి తెలియును. యేసుక్రీస్తుశిష్యుడను పెంటుకాసు క్రీస్తుశకము 27 వ సంవత్సరమున మొదట నడుము పెట్టినది పెషావరుప్రాంతమునకే. కనుక హిందూముస్లింలైక్యతవు లందరికి నిద పాకిస్థానమే. బ్రిటిషువారు భారతదేశమును హిందువుల వద్దనుండి సంపాదించి కాని ముస్లిముల వద్దనుండి గడించలేదని బ్రిటిషుచరిత్రకారులే వ్రాసియున్నారు. పవిత్రపాంతాలమును పంజాబును సిక్కులవద్దనుండితో బ్రిటిషువారు జయించిరిగదా! కనుక యీప్రాంతములందు నుసిము లొక్కరికి పాకములు లేకపోగా హిందువులకు పాకములు కలవు. ఇవి ఇతరులకు లేవు. ఇవి ఇతరులకు లేవు. ఇవి ఇతరులకు లే

TONSO-CURE (Regd.)

(ఆపరేషన్ అవసరములేదు.)

గళగ్రంథులు అనువ్యాధి యీకాలములో తరుచుగా పుట్టుచున్నది. దీనికి అనావసరముగా ఆపరేషన్ చేయించి దేహారోగ్యమును చెడగొట్టుచున్నారు. టాన్సిల్సు అనునవి మనశరీరములోనందు రక్తమునందుగల అపరిశుద్ధ పదార్థమును శుభ్రపరచుటకున్నూ, బయటనుండి చెడుపదార్థములు లోనికి చొరకుండ చేయుటకును ఏర్పడిన అత్యావశ్యకమైన గ్రంథులు. ఆగ్రంథులు మనశరీరములోనందు అనారోగ్యమువలన వృద్ధిచెందును. వానిని కోసివేయక ఎట్టికారణములచే నవి వృద్ధిచెందినవో అట్టివ్యాధికి ఔషధము వాడిన వృద్ధిచెందిన టాన్సిల్సుతగ్గి, వాని వలన కలిగిన యితరవ్యాధులనుకూడ నిస్సంశయముగా మాన్పి పుష్టినిచ్చును. వేనకు వేలుకుదిర్చి యోగ్యతాపత్రికలు పొందియున్నాము. అనేకమంది డాక్టర్లచే వాడబడుచున్నది.

వివరములకు నేడే వ్రాయుడు. వాడువిధానము సీసాపై నుండును.

శ్రీ చెన్నకేశవ ఆయుర్వేదఫార్మసీ, రాబర్టుసన్ పేట, మచిలీపట్నం.

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు దొరుకుచోట.

ఎమెరీ గుడ్డ	రీము 1-కి రు. 75
ఎమెరీ పేపరు	రీము 1-కి రు. 38
మెరుగుకాగితము	రీము 1-కి రు. 28

వివరములకు :—

బాక్సు నెం. 4/45

c/o ఆంధ్రపత్రిక.

డబ్బు కొనగలిగిన శ్రేష్ఠమైన సిగరెట్లు



లభ్యమైన వర్జినియా పొగాకుయొక్క పుత్తడిరకముండి తయారుచేయబడినది. విల్సు నేవికట్ సిగరెట్లు కేవలము వర్జినియాపొగాకుతోనే చేయబడినవి. చట్టముప్రకారం అనుమతింపబడిన గరిష్ఠప్రమాణములో, అమెరికన్ పొగాకుగూడ కలుపబడినది.



10 సిగరెట్లు 4 అ.

స్థానికమైనట్టిగాని రాష్ట్రీయమైనట్టిగాని పన్నుగల బోళ్లి అధికము.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.

సేవామందిరం

కల్లూరి సుబ్బారావుగారికృషి

(నరసింహదేవర సత్యనారాయణ)

రాయలసీమ ప్రచార సందర్భమున హిందూపురమునకు 2 మైళ్ల సమీపమున నున్న పినాకినీనదీతీరభూములపై కల్లూరి సుబ్బారావుగారిచే స్థాపింపబడిన సేవామందిరమును చూచు భాగ్యము కలిగినది. వీరు గత 25 సంవత్సరములనుంచి కాంగ్రెస్సునందు స్వచ్ఛందసేవకులు, నిరాడంబరజీవి. దేశసేవయే పరమావధిగ పెట్టుకొని అహర్నిశలు ప్రజాసేవ చేయుచున్నారు. మహాత్ముని ఆదర్శ ప్రకారము పల్లెటూళ్లను సౌభాగ్యవంతము చేయుటకు ఆదర్శగ్రామ పునర్నిర్మాణమునకై యీ సేవామందిరమును మూడు సంవత్సరముల క్రిందట ప్రతిష్ఠించిరి. 15 ఎకరముల యీకరముల ప్రశస్తభూమి హిందూపురమునకు సమీపమున గలదు. నలువైపులను నదులు ప్రవహించుచున్నవి. పినాకిని, కుముద్వతి, జయమంగళి, యీ ప్రశస్తభూమికి చుట్టును మొలనూలుగా పారుచున్నవి. మైసూరు ప్రాంతమందలి నందికొండలు అతిదూరమున దృష్టి నాకర్షించును. లేపాక్షి దేవాలయము అనతిదూరమున ఆకసమున కెగురునట్లు కనబడును. ఏవైపు తిరిగినను పర్వతపంక్తులు దృగ్గోచరమై నూర్యకాంతులచే విరాజిల్లుచు నైసర్గిక సౌందర్యమునగూర్చుచుండును నర్వశ్యామలములైన కేదారములు ప్రకృతి శోభను వెలయించుచుండును. ఇట్టి రమ్య ప్రదేశమున దేశారాధనకు సేవామందిర స్థాపన మొనర్చుకొనుచున్నది

హిందూపురమునుండి కళ్యాణదుర్గము పోయెడి రస్తా యీప్రశస్తభూమినుంచి పోవుచున్నది. యెనమవైపున 25 యకరముల భూమిలో సేవామందిరపంక్తి కలదు. ఒకవైపున ఉద్యోగమందిరపంక్తి యున్నది యిందు కుటీర పరిశ్రమలు పెంపొందించబడుచున్నది. వడ్రము, నేత ముఖ్యపరిశ్రమలు విద్యార్థులకు నేర్పబడుచున్నది. కాగితము తయారుచేయబడుచున్నది. ఇంకొకవైపు కళాభవనము నిర్మింపబడుచున్నది. ఇందు సంగీతము, చిత్రకళ నేర్పబడును. పల్లెటూరు జనమునకు నాటకములు ప్రదర్శింపబడును. మరియొకవైపున విజ్ఞానమందిరపంక్తి కలదు. ఇందు విద్యార్థులధ్యయనము చేయుదురు చుట్టుపట్ల 8 మైళ్లదూరములో 30 గ్రామాదులనుండి ప్రాథమిక, మాధ్యమిక, విద్యనేర్పుటకు 500 విద్యార్థులకు పాఠశాలయేర్పాటు చేయబడినది. ఈ పాఠ్యాయులదరికి యిచటనే నివాసగృహములు యేర్పాటుచేయబడినది. నూర్గురు విద్యార్థులకు వసతిగృహమున బసలు భోజనాదులు యేర్పాటు చేయబడినవి.

ఈ సేవాభవన నిర్మాణమునకు స్థానికులుగా కరణీవర్తకులగు శ్రీ లింగన్నగారు 10,000 రూపాయలు మంజూరిగిరి. ఇంకను చుట్టుపట గ్రామములలో దాతలు కలరు. భోజనాదులకు ధనముతో పాటు గ్రామాదులవారు ధాన్యముకూడ యిచ్చి తోడ్పడుచున్నారు పుణ్యపినాకినీ నదీతీరమున ప్రకృతి రమణీయమగు యీ ప్రశస్తభూమిని సేవామందిరమును స్థాపించి కృషి చేయుచున్న శ్రీ సుబ్బారావుగారి తియు ధన్యజీవులు. ఇట్టి ఆశ్రమవాటికలు దేశములో వివిధ ప్రాంతముల వెలయజేసి పోషించు బాధ్యత ప్రజాది

పాముకాటుకు చిట్కా చికిత్స

సందేహాలకు జవాబు

వెలగల వీరరెడ్డిగారు 9 వ తేదీన పత్రికలో వెలిబుచ్చిన సందేహములకు పేరిచర్ల సుబ్బరాజుగారిలా వ్రాయుచున్నారు:

విషము విరిగిపోయి స్వస్థతచెందిన తర్వాత దాహము విస్తారముగుట నా అనుభవములో తటస్థించియుండలేదు. అట్లుకాదనే నానమ్మకం. శ్రీ వీరరెడ్డిగారు వాడిన మోతాదు హెచ్చుఅవుటవల్ల ఆస్థితి రావచ్చును. దానిమోతాదు ప్రకటించుటలో పొరపడితిరేమో యని తలచుచూ మోతాదు అరసోలెడు చొప్పున యిచ్చిన దాహము కలుగదని నమ్ముచున్నాను. వయస్సునుబట్టి పిల్లలకు ఇంతకన్న తక్కువ మోతాదు లివ్వవచ్చును. దాహము కలిగినవారలకు నీరు త్రాగించిన దోషమేచేయును. అధికము నాల్గుగంటలయినను ఏమీ యివ్వకూడదనే నా అనుభవము మున బట్టి చెప్పుచున్నాను. ఈ చికిత్స నేను పాముకాటుకేగాని ఇతర విధముగా వుపయోగించినందున నాకు అనుభవములేదు. నేను పశువులకు వుపయోగించి చూచుటకు అటువంటి కేసులు నాకు తటస్థించలేదు పశువులకు పాముకాటు గుర్తించుట కష్టము. పామేయని నిర్ధారణ అయిన కేసులు సందర్భపడిన తర్వాతను మాత్రము యిచ్చిన కుదురుననే నమ్ముచున్నాను. పాము కరచిన మనిషికి దీపము చూచిన వెగటుగా నుండు పని చేయును గాని అటు చేయకుండు చికిత్స జరిగిన పిమ్మట దీపము చూచినను ఘర్షలేదు. యీ రీతి స్వస్థత చెందిన పిమ్మట పన్నెండు గంటలు లోపల ఆహారము తీసుకొనుట గాని నిద్రపోవుట గాని కూడదు. యీచికిత్సకన్న అందుబాటు అయినది లేదనే నమ్మకతో పాముకాటువల్ల మరణములను పత్రికలలో చదువుచూ యిది అమూల్యముగా పని చేయుననియు, యిది ప్రతిగ్రామములోను వెలడి అగుటకుగాను పత్రికలు ప్రభుత్వము కూడా తోడ్పడవలయుననియు కోరుచున్నాను.

తిరుచ్చుళి సుందర మందిరము

మహాపురుషు లవతరించిన స్థలములను పవిత్రమగు యాత్రాస్థలములుగా భావించి సేవించుట అనాదిగానందు ఆచారము. అరుణాచలనివాసియై తిరుచున్న భగవాన్ శ్రీ రమణమహర్షు లవతరించిన పుణ్యస్థల మగుటచే రామనాథపురంజిల్లాలోని తిరుచ్చుళియు అతెగలోనిదై పొగడదగి యున్నది.

గతి సెప్టెంబరు నెల 13న తిరుచ్చుళిలో భగవాన్ శ్రీ రమణమహర్షి యొక్కయు, శ్రీ వారి తలిదండ్రులగు శ్రీ అళగమ్మాళ్ సుందరమయ్యరుల యొక్కయు చాయాచిత్రములను బహువిధ పూజావైభవములతో భక్తబృందము శ్రీ రమణమహర్షు లవతరించిన గృహమందు స్థాపించి నిత్యపూజాదికముల నడుపుచుండిరి

ఆ గృహము శ్రీ భూమినాథదేవాలయమునకు సమీపమందున్నది అది ఇప్పుడు "శ్రీ సుందర మందిరము" అనుపేర విలసిల్లుచున్నది.

షుమారు 50 సంవత్సరములకు పూర్వము శ్రీ సుందరమయ్యర్ సుప్రసిద్ధ వ్యవహార నిష్ణాతులై ఈ గృహమందే నివసించి న్యాయవాదవృత్తియందు ప్రతిభాశాలులై గడుపుచూ వచ్చిరి. వారిపేరు ప్రతిష్ఠలు బహుదూరము వ్యాపించెను. వారి యిల్లు యెడతెగని అన్నపత్రముగా విలసిల్లుటేగాక వారి హృదయ మెల్లప్పుడును బీదసాదల క్షేమమందే లగ్నమై యుండుటచే పేదలు ధరికులు ఉద్యోగస్థులు తదితరులు వీరు వారనక సేల సర్వజనులును ఆకాలమున వారి ప్రేమామృతమును చవిచూడనివారు లేరనియే చెప్పవచ్చును.

సుందరమయ్యర్ తమ వృత్తియందు దక్షతగా ద్రవ్యమార్జించినప్పటికిని స్వకుటుంబపోషణకై స్వల్పమైనను దాచక సదా సత్కార్యాచరణములకై తమరాబడి నంతయు వినియోగించిరి. 1892 లో వారాకస్మికముగ గతించుటచే అళగమ్మాళ్ తన నలుగురుబిడ్డలతో సుందరమయ్యర్ కనిష్ఠసోదరులగు సుబ్బయ్యర్ నెల్లియప్పయ్యర్ అనువారి సంరక్షణలో కాలము గడుపవలసివచ్చెను. ద్రవ్యాభావ మేర్పడుటచే సుందరమయ్యర్ గృహము ఆకుటుంబమువారిచే 1898 లో విక్రయింపబడెను. క్రమముగా ఆగృహ మనేకుల చేతులు మారి 1934 లో తిరుచ్చుళి జాదారు సంఘము వారిచే నడుపబడుచుండు పాఠశాల పరిపాలనకుగాను వారిచే కొనబడినది. వారివద్దనుండి యే గత సెప్టెంబరు మాసమున శ్రీ రమణాశ్రమ సర్వాధికారి శ్రీ నిరంజనానందస్వామి భక్తులసహాయముచే ఆ గృహమును కొని తిరువణ్ణామలై శ్రీ రమణాశ్రమమునకు స్వాధీనపరిచిరి.

భగవాన్ శ్రీ రమణ మహర్షియొక్క జన్మస్థానమగు తిరుచ్చుళి "శ్రీ సుందర మందిరం" యాత్రార్థులగు భక్తులందరకు దర్శింపదగిన పుణ్యస్థల మగుటచే నచటికి జన నభిలషించువారికి తిరువణ్ణామలై శ్రీ రమణాశ్రమము వారు వలయు సౌకర్యముల చేస్తారని యున్నారు. మధుర లేక విరుదునగరములనుంచి అరుప్పుకోట్టై మార్గముగా బస్సులు పోవుచున్నవి.

శ్రీ రమణాశ్రమనివాసి.

ప॥ గో॥ జిల్లాలో కాలేజీ స్థాపన

యీ జిల్లాలో ఒక కాలేజీ అయినను లేకపోవుట యీజిల్లావాసుల దురదృష్టము. యిప్పటికి యీ జిల్లాలోని కొంతమంది ప్రముఖులకు కాలేజీ స్థాపించవలెనని పట్టుదలగలగుట యీ జిల్లావాసుల అదృష్టమని సంతసపడుచుండు నంతలోనే 28 వ తేదీ ఆంధ్రపత్రికలోని వాంశములను చూచగా ఏలూరు, భీమవరము వాసులకు భేదాభిప్రాయాలు కలిగినట్లు పొడకట్టుచున్నది. వీరు యీ భేదాభిప్రాయములతో అధికస్య అధికఫలమనునట్లు రెండు ప్రదేశములందు రెండు కాలేజీలను స్థాపింతురా లేక 'ఆంధ్రుల ఆదేశమను' సామెతను సార్థకము చేయుదురా అని సంశయము కలుగుచున్నది.

ఇప్పుడు కాలేజీ స్థాపించవలెనని ప్రయత్నముచేయు ప్రముఖులు మున్ముందు సదరు స్థాపనకు కలయుధనము జిల్లా ప్రజలనుండి సేకరించి పిమ్మట జిల్లాప్రజల అనుమతితో స్థలనిర్దేశమును పూనుకొనుట బాగుండునని నామనవి.

తాడేపల్లిగూడెం పురవాసి.

సంపాదకలేఖలు

అగ్గానం

ఆర్యా, ఈనెల 22 వ తేదీన ఏలూరు పేరాలా పరిహద్దులలో బియ్యం రేషనింగు ప్రారంభించారు. ఛీఫ్ కంట్రోలరు సుడిబియ్యం మనిషికొకరికి 2 యూనిట్లు చొప్పున యిస్తున్నారు. బియ్యంలో మట్టి, పప్పుకూడా ఉన్నవి. బియ్యం దంచుకు తినాలి. ప్రభుత్వాధికారులు గమనించి, మనిషికి కనీసం 3 యూనిట్లు చొప్పున మంచి బియ్యం ఇప్పించగోరుతాము. ఏరోజు కారోజు బియ్యంతీసుకువెళ్లే అవకాశంలేదు వారికి ఇవ్వాలి

తాటికొండ వెంకటేశ్వర్లు.

పేరాల, 24-10-44.

ప్రభుత్వం యిచ్చేరేషన్, పెద్దలకు 20 తులాలు, పిన్నలకు 10 తులాలు. యిదే చాలక ప్రజలు ఇబ్బందిపడుతూండగా ఈ 20 వ తేదీన పబ్లిక్ పెట్టగుగారు, 10, 5 తులాలుగా మార్చినట్లు తెలిసి ప్రజలు నానాఖంగాలైనారు. విశాఖపట్నాలోని మారోదనను ఆంధ్రప్రజలు ఆలకించి మమ్మల్ని కాపాడవేడుచున్నాము.

కడియాల బాపయ్య. నరసన్నపేట,

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్డాఫీసు:

"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు" నాన్తుదీదిరోడ్, మదరాసు,

లోకల్ ఆఫీసులు:

యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, వరశువాకం.

లండనులోను, మద్రాసుమెసెడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాలలో బ్రాంచీలు నడపబడుచు కలవు.

జారీచేసి, చందా చేయబడినమూలధనము	రు.	60,00,000
30-6-44 తేదీకి చెల్లించిన మూలధనము	,,	33,48,561
రిజర్వుపండు	,,	32,00,000
30-6-44 తేదీకి డిపాజిట్లు	,,	9,91,53,000

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము జరుపబడును. వివరములను బ్యాంకు యేజంటుకైన వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్, శెక్రటరి.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరు పోస్టు. తూ॥గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 84 బ్రాంచీలు గలవు



నేను నిన్ను గురించి గర్వపడుతున్నాను. ఒక యిండియన్ ఎయిర్ ఫోర్సు పైలట్ యొక్క "వింగ్సు" నీవు ధరించుకొన్నందులకు గర్వించుతున్నాను. జపానీయుల నుండి భారతదేశమును రక్షించుటలో నీవు సాయపడుతున్నందులకు గర్వపడుతున్నాను. యుద్ధానంతరము, పౌరసంబంధమైన విమానయానములో రాగల అవకాశములకు నీవు తగుదువని యెరింగి ఆనందించుచున్నాను. ఆకాశములో నీవలె ధైర్యముగా యెగురుటకు యితర తలిదండ్రులు గూడ తమ కుమారులకు ప్రోత్సాహ మొసగెదని కోరుచున్నాను. భారతదేశయువక ప్రపంచమునకు ఐ. ఎ. ఎఫ్. లో యెంతటి గొప్ప అవకాశములు కలవో యితర తలిదండ్రులు గూడ తెలిసికొనెదరు గాక.

అర్హతలు:—సాధారణముగా హెచ్చు ప్రమాణముగల విద్యనేర్చి యుండవలెను. గ్రంథస్థమైన యింగ్లీషు, సాధారణంగా మాట్లాడుకొనే యింగ్లీషు యొక్క భాషాజ్ఞానము బాగుగా తెలిసి యుండుట ముఖ్యావసరమై యున్నది. వయస్సు 17½ మొదలు 28 సం॥ల లోపు. యుద్ధసమయమున విమానములో పనిచేయునప్పుడు శ్రమకోర్చి వుండవలెను కావున అభ్యర్థులు మంచి శరీరదార్ఢ్యత కలిగియుండవలెను. దృష్టి వర్ణదృష్టి ప్రమాణముగా వుండవలెను. సులోచనములు పెట్టుకొనగూడదు. గుండె, వూపిరితిత్తులు, మామూలు దేహారోగ్యము, బాగా వుండవలెను కనీసము ఎత్తు 64 అంగుళములు.

జీతము:—సెలెక్టుచేసికొనబడిన అభ్యర్థులు ఆఫీసరు కాడెట్సుగా తీసికొనబడుదురు. రోజుకు రు. 5-4 లున్నూ వివాహితులైనచో నెలకు రు 55/-లున్నూ యివ్వబడును. విమానమును నడపుటలో యెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తిచేసినవారు నెలకు రు 405/-ల జీతము మీద కమీషన్డు ఆక్టింగు పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఈ హోదాలో వారు ఆరు నెలలు ప్రొబేషనరీగా వుండి నెలకు రు 490/-ల జీతము మీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరునెలలు తృప్తికరముగా పైలట్ ఆఫీసరు హోదాలో పనిచేసినతరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగ్ ఆఫీసరుగా నియమింపబడుదురు. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానమునందు పనిచేయుడు

Fly with the I.A.F

మీచోటగల డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు, పోలీసు కమీషనరు, రిక్రూటింగు ఆఫీసునుండి దరఖాస్తు ఫారము (I.A.F.Z. 2290) తెప్పించుకొని మీ సమీపమున గల ప్రొవిన్షియల్ సెలెక్షన్ బోర్డు శెక్రటరీగారికి పంపుడు.

మద్రాసు : శెక్రటరీ, ప్రొవిన్షియల్ బోర్డు, సెనేట్ హౌస్, చేపాక్, ట్రిప్లికేన్, మద్రాసు.

ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్, రిక్రూటింగు టూరింగ్ పార్టీ
C/o టి. టి. ఆర్. ఓ. పుదుపేటలైన్సు, మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.

లేక

ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్ రిక్రూటింగు టూరింగు పార్టీ
C/o టి. ఆర్. ఓ. రుబ్బాకోట్, బెంగుళూరు.

AAA 755

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras